

వ్యవసాయ రంగ ప్రత్యేక అనుబంధం

ఖమ్మం నవతెలంగాణ
ADVT Feature
పేజీలు : 16 | 17 సోమవారం, జులై -2023

సాగు మెరుగు



- రైతును అంటిపెట్టుకుని ఉంటున్నాం...
- విత్తనాలకు ఎలాంటి ఇబ్బంది లేదు
- పప్పు గింజలు సైతం అందుబాటులో..
- వర్షాభావంతో పంటల సేద్యం ఆలస్యం
- ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి జి.విజయనిర్మల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏటేటా సాగు మెరుగవుతోందని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి జి.విజయనిర్మల పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటల సేద్యం కాస్త ఆలస్యమవుతున్నట్లు తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బంది నిరంతరం రైతులను అంటిపెట్టుకుని ఉంటూ వివిధ రకాల సూచనలు చేస్తోందన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు జిల్లాలో ఎలాంటి లోటులేదన్నారు. 'నవతెలంగాణ'కు ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు విజయనిర్మల మాటల్లోనే...

సరిపడా సిబ్బంది...నిరంతరం పర్యవేక్షణ...

జిల్లాలో సుమారు 6 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. దీనిని 3,39,631 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. మొత్తం భూమిని 129 క్లస్టర్లుగా విభజించి, క్లస్టర్‌కో రైతువేదిక చొప్పున నిర్మించి, వ్యవసాయ విస్తర్ణాధికారులను నియమించాం. మండలానికో ఏవో చొప్పున 21 మంది ఉన్నారు. నియోజకవర్గానికో ఏడీఏ చొప్పున ఐదుగురు పనిచేస్తున్నారు. ఆఫీస్ స్టాఫ్ మినహా మిగిలిన వారంతా నిరంతరం రైతులను అంటిపెట్టుకుని పంటల పర్యవేక్షణ చేస్తున్నారు. వీరేకాక 640 మంది లైసెన్స్డ్ ఫర్టిలైజర్స్ డీలర్లు, 700 మంది వరకు విత్తన విక్రేతలు, 940 మంది ఫెస్టిసైడ్ డీలర్లు రైతులకు సేవలందిస్తున్నారు. ప్రాథమిక సహకార సంఘాలు కూడా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ బాధ్యతలను తీసుకుంటుండటంతో లైసెన్స్ డీలర్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది.

పంటల సాగుపై వర్షాభావ ప్రభావం

ఈ ఖరీఫ్ సీజన్‌లో 5.50 లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉంది. ఇప్పటి వరకు 1.22 లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశారు. 5,975 ఎకరాల్లో

మిగతా 3లో...

ఖమ్మం ఓ నమ్మకం



నమ్మకం..నాణ్యమైన విత్తనానికి ఖమ్మం ఓ చిరునామాగా నిలుస్తుందని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ రామడుగు మనోహర్‌రావు పేర్కొన్నారు. అందుకే ఎక్కడెక్కడి రైతులు ఇక్కడికి వచ్చి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులు బాగున్నప్పుడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఆశించిన దిగుబడులు సాధించి..ఆనందంగా ఉంటే అందరికంటే ఎక్కువగా సంతోషించేది డీలర్లేనని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొని మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు. ఖమ్మం మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు మాత్రమే లభిస్తాయని చెప్పారు. అందుకే చుట్టుపక్కల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఇక్కడికి వస్తుంటారన్నారు. మరిన్ని వివరాలు మనోహర్‌రావు మాటల్లోనే...

వివరాలు 7లో...

- నాణ్యమైన విత్తనానికి గుమ్మం
- ప్రఖ్యాత కంపెనీల ఫెస్టిసైడ్స్ లభ్యం
- రైతు బాగే డీలర్ల ధ్యేయం
- విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ రామడుగు మనోహర్‌రావు

కేసీఆర్ పాలనలో సాగుబాగు

- రైతుల కోసం అనేక పథకాలు
- ప్రోత్సాహకాలతో పండుగలా సేద్యం
- గణనీయంగా తగ్గిన ఆత్మహత్యలు
- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగల మారిందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. రైతుల కోసం అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దండుగలా ఉన్న వ్యవసాయం నేడు పండుగలా మారిందన్నారు. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశంలోనే తెలంగాణ ప్రాంతం రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉండేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాల మూలంగా ఆత్మహత్యలు చాలా వరకు తగ్గిపోయాయని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణంతో ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయన్నారు. ఒకప్పుడు వ్యవసాయం అంటే దండుగలా ఉన్న తెలంగాణలో నేడు సాగంటే రైతులు మక్కువ చూపిస్తున్నారని తెలిపారు. దీనికి రైతులకు రూ.10వేల పంట పెట్టుబడి సాయం, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తదితర పథకాలతో గతంలో వ్యవసాయం పట్ల అనాసక్తితో ఉండి వదిలివేసిన రైతులు తిరిగి సాగుపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణంతో పాటు దిగుబడి విపరీతంగా పెరిగిందన్నారు. దేశంలోనే తెలంగాణ ధాన్యం దిగుబడిలో రెండో స్థానంలో ఉందన్నారు. మిర్చి మొదటి, పత్తి ఉత్పత్తిలో రెండో స్థానంలో రాష్ట్రం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా పామాయిల్ సాగుపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పరిమితమైన పామాయిల్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. అన్ని రకాల పంటల సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ తొమ్మిదేళ్లలో ఈ ఏడాది మినహా అన్ని ఏళ్లలో వర్షాలు సమృద్ధిగా కూడా కురిశాయన్నారు. ప్రభుత్వం సహకరించిన విధంగా ప్రకృతి కూడా తోడ్పడితే తెలంగాణ అన్ని పంటల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉందన్నారు. కేసీఆర్ అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాలను దేశవ్యాప్తంగా ప్రవేశ పెట్టాలనే డిమాండ్ ఊపందుకుంటోందన్నారు. తెలంగాణ మోడల్ ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి వస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 'అబ్‌కి బార్...కిసాన్ సర్కార్' అనే నినాదం వచ్చిందంటే అది కేసీఆర్ పుణ్యమేనని తెలిపారు. కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచీలాగా కనపడుతుందన్నారు. అందుకే ఈ పథకాలను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని తాము సైతం కోరుతున్నామన్నారు. 65%కు పైగా ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడిన నేపథ్యంలో ఈ రంగాన్ని గట్టెక్కించిన వారవుతారన్నారు. వ్యవసాయానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రత్యేక సెషన్‌తో పాటు బడ్జెట్ కూడా పెట్టాలని నల్లమల డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తూ అన్ని పంటలకు మద్దతు ధరలకు గ్యారెంటీ ఇస్తూ చట్టం బద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



రైతు సేవలో... శ్రీ సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీ

9 రాష్ట్రాలకు అధునాతన వ్యవసాయ పనిముట్ల ఎగుమతులు

నవతెలంగాణ -కూసుమంచి

రైతులకు సేవ చేయాలని ఆలోచనతో శ్రమ శక్తిని జోడించి రైతుల సేవలో నిమగ్నమైన దండ్యాల లక్ష్మణరావు కూసుమంచి మండల కేంద్రంలో 2004 సంవత్సరంలో శ్రీ సాయికిరణ్ అగ్రీ ఇండస్ట్రీస్ స్థాపించారు. నేడు తెలంగాణ రాష్ట్రంతో పాటు మరో 8 రాష్ట్రాలలో(తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,మహారాష్ట్ర ఒరిస్సా, ఛత్తీస్గఢ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, రాష్ట్రాలకు కూసుమంచి నుండి ఈ తొమ్మిది రాష్ట్రాలకు అధునాతన వ్యవసాయ పరికరాలు (యంత్రాలు) తయారుచేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల రైతులకు వ్యవసాయం సులభతరం అయింది. దీంతో రైతులు శ్రమశక్తిని తగ్గించుకొని అధునాతన యంత్రాలతో వ్యవసాయం సులభతరం అయింది. రైతులకు వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను అందించి వ్యవసాయాన్ని సులభతరం చేసి రైతులకు యనలేని సేవలు చేస్తున్న లక్ష్మణ్ రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులను కూడా అందజేసింది. శ్రీ సాయికిరణ్ అగ్రీ ఇండస్ట్రీస్ నుంచి ఎన్నో ఆధునాతన ట్రాక్టర్ అనుబంధ వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలను తయారుచేసి వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఈ ఇండస్ట్రీస్ తెలంగాణ రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల రైతు నోట్లో నాలుక లాగా అందరికీ చేరువైందంటే అతిశయోక్తి కాదు. అలాగే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఈ ఇండస్ట్రీ నుంచి అతి తక్కువ ధరలలోనే వ్యవసాయ ట్రాక్టర్ అనుబంధ పరికరాలను తయారు చేస్తూ రైతులందరికీ అందిస్తున్నారు. 2004-2023 వ్యవసాయ రంగంలో వచ్చే నూతన పద్ధతులకు(మార్పులు) అనుకూలంగా యంత్రాలలో కూడా మార్పులు తెచ్చి రైతులకు అందుబాటులో వ్యవసాయ పరికరాలను తయారు చేసి మన రాష్ట్రం తోపాటు ఇతర రాష్ట్రాలకు మన కూసుమంచి నుంచి ఎగుమతి చేస్తున్నారు. ఇది మన మండలానికి గర్వకారణమని పలువు రైతులు చర్చించుకుంటున్నారు.











రుణ 'సహకారం'

- తక్షణం గోల్డ్ లోన్‌లు
- శీఘ్రమే గృహ రుణాలు
- విదేశీ విద్యా రుణాలు
- డిపాజిట్లపై అత్యధిక వడ్డీ
- ఇంకా ఎన్నో ఎన్నెన్నో...
- జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ నాగభూషణం, సీఈవో అట్లూరి వీరబాబు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వివిధ రకాల రుణాలతో రైతులు, వివిధ వర్గాలకు తోడ్పాటునందిస్తోందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ నాగభూషణం, సీఈవో అట్లూరి వీరబాబు తెలిపారు. సరళమైన వడ్డీతో దీర్ఘ స్వల్పకాలిక రుణాలు ఇస్తుందని అన్నారు. డిపాజిట్లపైనా అత్యధిక వడ్డీని ఇస్తున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్‌కు 8% వడ్డీ ఇస్తున్నట్లు చెప్పారు. 'నవతెలంగాణ'కు చైర్మన్, సీఈవోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

+ సరళమైన వడ్డీతో రుణాలు...

వివిధ రకాల రుణాల మంజూరులో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముందుంది. సరళమైన వడ్డీతో రుణాలు ఇస్తున్నాం. కర్షక మిత్ర కింద ఎకరానికి రూ.2 లక్షల రుణాలు, ఇరిగేషన్ పరికరాల కోసం రూ.10.50% వడ్డీతో దీర్ఘకాలిక రుణాలు, వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలకు రుణాలు, విద్యార్థుల కోసం విద్యారుణాలు ఇస్తున్నాం.

బంగారు ఆభరణాలపై అతి తక్కువ సమయంలో రుణాలు మంజూరు చేస్తున్నాం. రైతు సోదరులతో పాటు ఇతరుల సొంతింటి కల నిజం చేసేందుకు హౌంలోన్స్ కూడా ఇస్తున్నాం. రైతులు పొలం సాగు, ఇతర వ్యవసాయ పనిముట్లు, వాహనాల లాంటివి కొనుగోలు చేసేందుకు కర్షకమిత్ర పథకం కింద రుణాలిస్తున్నాం.

+ ఎన్నో రాయితీలు...

పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై లాంటి ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను అమలు చేస్తున్నాం. సహకార సంఘాల నుంచి పంట రుణాలు పొందిన రైతులకు ప్రమాదభీమా (18–70 ఏళ్ల వయస్సు) సౌకర్యం రూ.లక్ష, జీవిత భీమా (18–50 సం.) రూ.50వేల భీమా సౌకర్యాన్ని బ్యాంక్ కల్పించింది. పంట రుణాలపై వసూలు చేస్తున్న 7% వడ్డీని సంవవత్సరంలోపు చెల్లిస్తే 3% వడ్డీ రాయితీ ఇస్తున్నాం. సహకార సంఘాలను 'కామన్ సర్వీస్ సెంటర్లు'గా సుమారు 320 ఆన్‌లైన్ సేవలను అందించేందుకు 'మీసేవా' కేంద్రాల కోసం లైసెన్స్ సైతం పొందాం.

+ సహకార మిత్ర డిపాజిట్ పథకం...

సహకార మిత్ర 333 రోజుల డిపాజిట్ పథకాన్ని కూడా ప్రారంభించాం. డిపాజిట్లపై అధిక వడ్డీ ఇవ్వడం ఈ పథకం ఉద్దేశం. ఈ ఏడాది తొలిరోజు నుంచి ప్రారంభమైన ఈ పథకం పరిమిత కాల వ్యవధితో కూడినది. దీనిలో డిపాజిట్లపై 7.50% వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్స్‌కు 8% వడ్డీ ఇస్తాం. ఇవేకాక ఇంకా ఎన్నో సౌకర్యాలను అన్ని వర్గాల ప్రజలకు అందించడంలో డీసీసీబీ కీలకంగా వ్యవహరిస్తోంది.

సరైన పద్ధతిలో ఫెస్టిసైడ్స్ వాడాలి

- తిరుమల ఫెర్టిలైజర్స్ అధినేత ఎన్‌వీ మురళీకృష్ణ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

సరైన పద్ధతిలో ఎరువులు, పురుగుమందులు వాడితేనే పంటల సంరక్షణతో పాటు భూసారాన్ని కూడా రక్షించుకోవచ్చని తిరుమల ఫెర్టిలైజర్స్ అధినేత ఎన్‌వీ మురళీకృష్ణ తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. చీడపీడల వ్యాప్తి నివారణలో ఏ మందు పడితే ఆ మందు వాడటం వల్ల ప్రయోజనం ఉండకపోగా నష్టం జరుగుతుందన్నారు. పంటకు సోకిన తెగుళ్లు ఏంటి? వాటికి ఏ మందు వాడాలో వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తారు...ఆ మందులు వాడటంతోనే ప్రయోజనం ఉంటుందన్నారు. బ్రాండెడ్ కంపెనీల పురుగుమందులు మాత్రమే వాడాలన్నారు. ఎరువుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్త అవసరం అన్నారు. మందు ఏదైనా పంట ఉత్పత్తి పూర్తిగా ముగిసే వరకు బిల్లులు భద్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించి...లాభాలు గడించాలని ఆకాంక్షించారు.

సాగు.. మెరుగు

మొదటి పేజీ తరువాయి

వరి నాట్లు వేయగా 80వేల ఎకరాలకు సరిపడా నార్లు పోశారు. పచ్చిరొట్ట 38వేలు, మొక్కజన్న 327, అధిక సాంద్రత పత్తి 500, పెసర 4,814 ఎకరాల్లో విత్తనాలు నాటారు. ఈ ఏడాది ఏ మండలంలోనూ సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. దీనివల్ల పంటల సాగు విస్తీర్ణం భారీగా తగ్గుతుంది.

రైతుబంధు..రైతుభీమా...

ప్రభుత్వం రైతుల కోసం పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.5వేల చొప్పున ఇస్తోంది. దీనిలో భాగంగా జిల్లాలో 3,39,631 మంది రైతులు రూ.370.63 కోట్ల రైతుబంధు పొందుతున్నారు. ఈ ఏడాది కొత్త పట్టాదారులు 15,982, పోడు రైతులు 6,589 మంది నూతనంగా రైతుబంధుకు అర్హత సాధించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 2.96 లక్షల మంది రైతులకు రూ.244.57 కోట్ల రైతుబంధు నగదు జమయింది. పాస్‌బుక్స్ ఉన్నా దరఖాస్తు చేసుకోని వారు 19,134 మంది ఉన్నారు. జిల్లాలో 36,584 మందికి రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉంది.

విడుదలవుతున్న రబీ మొక్కజొన్న పరిహారం...

గత రబీలో అకాలవర్షాలు, గాలులతో జిల్లాలో మొక్కజన్న దెబ్బతింది. ముఖ్యంగా బోనకల్, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ మండలాల్లో 90%కు పైగా పంట నేలపాలైంది.ముఖ్యమంత్రి కేసీఆర్ బోనకల్ మండలంలో పర్యటించి నష్టపరిహారం ప్రకటించారు. కౌలు రైతులను సైతం దీనిలో భాగం చేశారు. జిల్లాలో 18,922 మంది రైతుల పంటలు దెబ్బతిన్నట్లు తేలింది. వీరికి ఎకరానికి రూ.10వేల చొప్పున 23,632.17 ఎకరాలకు పరిహారం ఇవ్వాల్సి ఉంది. తొలివిడత రూ.23.63 కోట్ల పరిహారం విడుదల చేశారు. రెండో విడత 6,876 మంది రైతులకు 7,224 ఎకరాలకు సంబంధించి రూ.7.22 కోట్ల పరిహారం విడుదల చేయాల్సి ఉంది.

కొనసాగుతున్న సాగుబాగు...

జిల్లాలో సాగుబాగు ప్రోగ్రాం కొనసాగుతోంది. ప్రభుత్వం ఓ కన్సల్టెన్సీ సంస్థ ద్వారా చేయిస్తున్న ఈ ప్రోగ్రాంను వ్యవసాయశాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. దీని ద్వారా రైతులకు విత్తనాలు, భూసార పరీక్ష ఫలితాలు, తెగుళ్ల తదితర అంశాలను వివరిస్తున్నాం. రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. మొత్తమ్మీద ఏటేటా సాగు మెరుగవుతుండటం హర్షించదగిన పరిణామం.

అనుదినం... జనస్వరం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 17 సోమవారం, జూలై 2023

ఆరుతడి పంటలను విత్తుకోవడానికి అనువైన సమయం, రకాల ఎంపిక



నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లాలో సాగు చేసే ఆరుతడి పంటల్లో పత్తి, పెసర, కంది, మినుము, వేరుశెనగ, మొక్క జొన్న ముఖ్యమైనవి. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కురుస్తున్న వర్షాలను ఆసరా చేసుకుని ఆరుతడి పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలమైన సమయం కాబట్టి రైతులు పై పంటలను మరియు మేలు రకం విత్తనం ఎంపిక చేసుకుని సాగు చేసుకుంటే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ జే.హేమంత్ కుమార్, శాస్త్ర వేత్త డాక్టర్ రవి కుమార్‌లు తెలిపారు.

పెసర పంటను జూలై 15 వరకు విత్తుకోవడానికి అనువైన సమయం. ముఖ్యంగా డబ్ల్యుజిజి 42, ఎంజిజి - 295, డబ్ల్యుజిజి - 37, ఎం జి జి 397, టిఎం 96- 2 మరియు ఎంజిజి 385 వంటి రకాలు అనుకూలంగా ఉంటాయని శాస్త్ర వేత్తలు తెలిపారు.

మినుము : మినుము విత్తుకోవడానికి జూలై 15 వరకు అనువైన సమయం. ఎల్‌బిజి - 787, ఎల్ బి జి - 752, పి యు 31, ఎంబిజి - 207, ఎంబిజీ - 1070 వంటి రకాలు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. ..

వేరుశనగ : వేరుశనగ పంటను విత్తుకోవడానికి జూలై రెండవ పక్షం వరకు అనుకూలంగా ఉంటుందని, కె - 6, కదిరి - 9, కదిరి హరితాంధ్ర, ధరణి, జేఎల్ - 24 ఏసిజివి 91114 వంటి రకాలు అనుకూలంగా ఉంటాయని తెలిపారు.

కంది : కంది విత్తుకోవడానికి ఆగస్టు 15 వరకు అనుకూల సమయమని, డబ్ల్యూఆర్‌జి - 65, డబ్ల్యూఆర్‌జి - 93, డబ్ల్యూఆర్‌జి 97 డబ్ల్యూ 255, వంటి రకాలు అనుకూలంగా ఉంటాయని తెలిపారు.

మొక్క జొన్న : మొక్క జొన్న పంట విత్తుకోవటానికి జూలై 15 వరకు అనుకూల సమయ మని, రైతు సోదరులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తమ ప్రాంతానికి అనుకూలమైన సంకర జాతి రకాలను ఎంచుకోవాలని, వర్షాలు ఆలస్యం అయినప్పుడు తక్కువ కాల పరిమితి గల హైబ్రిడ్ రకాలను ఎంచుకుని ఆగస్టు మొదటి వారం వరకు విత్తుకోవచ్చని తెలిపారు.

పత్తి : జిల్లాలో పత్తిని జూలై 20 వరకు విత్తుకోవచ్చు, వర్షాధారంగా సాగు చేసే రైతులు త్వరగా పూతకు, కాతకు వచ్చే రకాలను, నీటి వసతి ఉన్న రైతులు మధ్యస్థ మరియు ఆలస్యంగా పూతకు, కాతకు వచ్చేరకాలను విత్తుకోవాలని తెలిపారు. తేలిక పాటి నెలల్లో అధిక సాంద్రత పద్ధతిలో అనువైన రకాలను విత్తుకుంటే మంచి దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. రైతులు తగినంత వర్షాలు కురిసిన తర్వాత విత్తనాలు విత్తుకుంటే మంచి మొలక శాతం, మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతోనే అభివృద్ధి

- తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేశ్, బొంతు రాంబాబు





నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గ్రానైట్ పరిశ్రమ తప్ప విభజన అనంతరం ఖమ్మం జిల్లాలో చెప్పుకోదగిన ఒక్క పరిశ్రమ కూడా లేదు ఈ నేపథ్యంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పితే జిల్లా అభివద్ధి చెందడంతో పాటు పలువురికి ఉపాధి లభిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు పేర్కొన్నారు. ' నవతెలంగాణ'తో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు వారి మాటల్లోనే...

" జిల్లాలో ఉన్న కాకతీయ, మధుకన్ చక్కర పరిశ్రమ సాగు విస్తీర్ణం తగ్గిపోయి.. గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. చెరకు ధర గత ఐదు సంవత్సరాల నుంచి నామమాత్రం పెంపుదల వలన 70 శాతం సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. స్థానిక యువతకు ఉపాధి, స్థానిక వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధరలు లభించాలంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం నెలకొల్పాలి. తద్వారా ఖమ్మం జిల్లా సమగ్ర అభివద్ధికి బాటలు వేయవచ్చు. ఖమ్మం జిల్లా వాతావరణం, సాగు భూములు వైవిధ్యభరిత పంటలు సాగు చేయటానికి అనుకూలం. ఖమ్మం జిల్లాలో వరి 2,89,983, పత్తి 2,23,617, మిర్చి 1,00,000 ఎకరాలు ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయి. జిల్లా సుబాబుల్, జామాయిల్. పామాయిల్, మామిడి లాంటి ఉద్యాన పంటలకు నిలయం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పితే రైతులు తమ ఉత్పత్తులు తక్కువ ధరలకు విక్రయించకుండా ఎంతో కొంత ఆర్థిక నష్టాన్ని నివారించుకోవచ్చు. ముదిగొండ మండల కేంద్రంలో చైనీయులు మిర్చి పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల పైగా విస్తీర్ణంలో మిర్చి పంట సాగు అవుతుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే ఇరవై నుంచి ముప్పై లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కాబట్టి ప్రభుత్వమే స్వయంగా మిర్చి పరిశ్రమ ఏర్పాటు చేయవచ్చు. తద్వారా అనేక దేశాలకు మన రాష్ట్రం మిర్చి ఉత్పత్తులను ఎగుమతులు చేసే అవకాశం లభిస్తుంది. ధాన్యం ఉత్పత్తిలో కూడా ఖమ్మం జిల్లా ప్రధాన ముందంజలో ఉంది. పత్తి పరిశ్రమ ఉమ్మడి జిల్లా సరిహద్దు ఏన్కూర్, జూలూరుపాడు సమీపంలో ఏర్పాటు చేయడం ద్వారా రెండు జిల్లాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ముమ్మర ప్రచారంతో పామాయిల్ పంట సాగు ఖమ్మం జిల్లాలో గణనీయంగా పెరిగింది. కానీ రెండు నెలల్లో టన్ను పామాయిల్ గెలల ధర రూ.23 వేల నుంచి రూ. 13 వేలలోపు తగ్గింది. ఇటీవల సాగు చేసిన వేలాది ఎకరాల్లో పామాయిల్ దిగుబడులు ప్రారంభమైతే రైతులు ఏ రకమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందో ఒక హెచ్చరిక లాగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల హెచ్చు, తగ్గుల ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతుల పైనా ఉంటుంది. కాబట్టి తెలంగాణ అవసరాలు, దేశీ అవసరాల ప్రాతిపదికన ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉంది. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై నియంత్రణ ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ ఉత్పత్తులకు తలుపులు బార్లా తెరిచాయి. వ్యవసాయంతో నష్టం అనే అభిప్రాయం మెజారిటీ రైతుల్లో ఉంది. రైతుబంధు సాగుదారులకు ఊరటనిచ్చినా 40 శాతం కౌలు రైతులకు మాత్రం దీనితో ఎలాంటి ఉపయోగం లేదు. పెట్టుబడికి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు నుంచి రుణాలు మంజూరు చేయడం లేదు. వ్యవసాయశాఖ పేర్లు నమోదు చేయకపోవడం వల్ల కౌలు రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సహాయం అందించాలి. గత రెండు వరస సీజన్లలో మిర్చి పంట వైరస్ తో వేలాది ఎకరాల్లో నష్టం జరిగింది. పత్తి గులాబీ రంగు పురుగు ప్రభావతో దిగుబడి తగ్గింది. ధర కూడా గత సీజన్లో కంటే సగానికి సగం తగ్గింది. అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, వరి, మామిడి రైతులకు నష్టం వాటిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకం అమలు చేయడం లేదు. గతంలో ఉన్న ఫసల్ బీమా పథకం కంపెనీలు లాభాలకు దోహద పడింది తప్ప రైతులకు మేలు చేయలేదు. తెలంగాణ రాష్ట్రం లో సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశ పెట్టాలి. ఆర్థిక నష్టం ఉన్న రైతులను ఆదుకోవడం ద్వారా గత్యంతరం లేక వ్యవసాయమన్నట్టు కాకుండా రైతులు సేద్యాన్ని అమితానందంతో చేయాలి. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దానితో పాటు గిట్టుబాటు ధర రైతులకు అందాలంటే కూడా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పటం ద్వారా మాత్రమే సాధ్యం."

అనుదినం... జనపక్షం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 17 సోమవారం, జులై 2023

పాలడుగు సుందరయ్య

వనమా చిన్న సత్యనారాయణ



నవతెలంగాణ-వైరాటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, వైరా సొసైటీ డైరెక్టర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్. వనమా చిన్న సత్యనారయణ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం పాలడుగు గ్రామంలో వనమా చిన్న సత్యనారాయణ మధ్య తరగతి రైతు కుటుంబంలో వనమా వెంకట నరసయ్య, తిరుపతమ్మ దంపతులకు 5-4-1941లో జన్మించాడు.

ఉపాధ్యాయునిగా మచ్చలేని సేవలు

1959 నుండి 1999 వరకు 40 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడు, ప్రధాన ఉపాధ్యాయునిగా పలు పాఠశాలలో పనిచేశారు. మచ్చలేని ఉపాధ్యాయ సంఘం నాయకునిగా ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయులు, పేద విద్యార్థుల సమస్యల మీద పలు పోరాటాలు చేశారు. పని చేసిన ప్రతి పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, స్కాలర్‌షిప్ ఇప్పించేందుకు కృషి చేశారు. 1956 నుండి సిపిఐ(ఎం) పార్టీ అభిమానిగా కొనసాగుతూ ఉద్యోగ విరమణ అనంతరం 2001లో సిపిఐ(ఎం) పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

ప్రజా పోరాటాలలో చురుకైన పాత్ర

సిపిఐ(ఎం) పార్టీ సభ్యత్వం తీసుకున్న నాటి నుండి నేటి వరకు నికరమైన కమ్యూనిస్టుగా పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొంటున్నారు. సిపిఐ(ఎం) వైరా మండల కమిటీ సభ్యునిగా, వైరా ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడిగా పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం వైరా సొసైటీ డైరెక్టర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా పని చేస్తున్నారు. వైరా సిపిఐ(ఎం) మార్క్సిస్ట్ కార్యాలయం నిర్మాణానికి వనమా చిన్న సత్యనారాయణ అందించిన సహకారం మరువలేనిదని.



సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

రాజకీయం అంటే అధికారం, పదవులు అని భావిస్తున్న నేటి తరుణంలో ఎర్రజెండా సైనికుడిగా వనమా చిన్న సత్యనారాయణ గ్రామ అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించడానికి సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ నిర్మించి 5 రూపాయలకే 20 లీటర్లు ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ అందిస్తున్నారు. ప్రజలకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో దోపిడీ, అణిచివేత, దౌర్జన్యాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతంపై నమ్మకం, నాయకత్వం పట్ల గౌరవంతో రాజకీయాలలో స్వచ్ఛత మిగిలే ఉందన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంకితభావంతో వనమా చిన్న సత్యనారాయణ చేస్తున్న కృషి పలువురికి ఆదర్శం.

'చేపకు' చేయూత

- మత్స్య ఉత్పత్తిలో జిల్లా మెరుగు
- 199 సంఘాలతో ముందుకు
- ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం చేపల ఉత్పత్తికి చేయూతనిస్తోందని ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి స్పష్టం చేశారు. మత్స్య ఉత్పత్తిలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తుందన్నారు. 199 సంఘాలు, 15,382 మంది సభ్యులతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు...

చేపల పెంపకానికి ప్రోత్సాహం...

జిల్లాలో మత్స్య సంపద వృద్ధి చెందుతుంది. వేలాది మందికి మత్స్యపరిశ్రమ తోడ్పాటుగా ఉంది. 199 సంఘాలు 15,382 మంది సభ్యులు, దీనిలో 30 మహిళా సంఘాలుండగా వీటిలో 2,029 మంది సభ్యురాళ్లుగా ఉన్నారు. 551చెరువుల్లో చేపల పెంపకం కొనసాగుతోంది. వైరాలోని మత్స్యవిత్తనాభివృద్ధి కేంద్రం నుంచి చేపపిల్లలు ఉత్పత్తి చేస్తున్నాం. గతేడాది ఈ సీడ్‌ఫామ్ నుంచి 12.63 లక్షల పిల్లలను ఉత్పత్తి చేశాం. గతేడాది 1.89 కోట్ల చేపపిల్లల కోసం రూ.1.39 కోట్లతో టెండర్లు పిలిచాం. ఈ ఏడాది 3.62 కోట్ల చేపపిల్లల కోసం రూ.4 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించాలని భావిస్తున్నాం.

సబ్సిడీ వివరాలు...

జిల్లాలో చేపల పెంపకంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. 70 మంది రైతులు చేపల చెరువుల కోసం దరఖాస్తు చేసుకోగా అనుమతులిస్తున్నాం. ఇంకా రైతులు పెరిగే అవకాశం ఉంది. హెక్టార్ విస్తీర్ణంలో చేపల పెంపకం చేపట్టేవారు సబ్సిడీకి అర్హులు. హెక్టార్ విస్తీర్ణంలో చేపల పెంపకానికి రూ.11 లక్షల వరకు వ్యయం అవుతుంది. దీనిలో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు 60% సబ్సిడీ, ఇతరులకు 40% రాయితీ ఉంది. అలాగే రూ.10 లక్షల విలువ చేసే చేపల కోసం ప్రత్యేక వ్యాన్‌కు సైతం ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. దీనికీ సైతం ఆయా కేటగిరీల వారీగా 60, 40% రాయితీ ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో జిల్లాలో చేపల ఉత్పత్తి క్రమేణా వృద్ధి చెందుతోంది.

'నానో' ఎరువులు వచ్చాయ్...!

- నానో యూరియా, డీఏపీపై ఎక్కువ ప్రచారం
- సబ్సిడీ తగ్గించుకునే దిశగా కేంద్రం చర్యలు
- సబ్సిడీ తగ్గినా ధరల్లో మాత్రం మార్పులేదు..
- ఎరువులు, విత్తన డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్‌రావు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

నానో ఎరువుల వినియోగం పెంపుదల దిశగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్‌రావు తెలిపారు. గతేడాది నానో యూరియాను వెలుగులోకి తెచ్చిన కేంద్రం ఈ సంవత్సరం నానో డీఏపీని ప్రవేశపెట్టిందన్నారు. ఆయా ఎరువులపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీని తగ్గించుకునేందుకు ఈ రకమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎరువుల వినియోగంపై అనేక సందేహాలను ఆయన నివృత్తి చేశారు. 'నవతెలంగాణ' అగ్రికల్చర్ స్పెషల్ కోసం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ముడిసరుకు రేట్లు తగ్గినా అవే ధరలు...

గ్లోబల్ మార్కెట్లో ఎరువుల ముడిసరుకు రేట్లు తగ్గినా ధరల్లో ఎలాంటి మార్పుల్లేవు. పొటాష్ ముడిసరుకు రేటు తగ్గినా...సబ్సిడీ పెంచలేదు. 45వేల సబ్సిడీ నుంచి 19వేలకు యూరియా సబ్సిడీ తగ్గినా ధరల్లో మాత్రం వ్యత్యాసం లేదు. డీఏపీ రూ.2,650 సబ్సిడీ తగ్గినా బస్తా ధర మాత్రం రూ.1450గానే ఉంది. గతేడాది నానో యూరియాను వెలుగులోకి తెచ్చిన కేంద్రం ఈ సంవత్సరం నానో డీఏపీని ప్రవేశపెట్టి సబ్సిడీ భారం నుంచి ఉపశమనం పొందుతోంది. ఈ నానో డీఏపీ లీటర్ బాటిల్ ధర రూ.600గా నిర్దేశించింది. కేంద్రానికి ఎంతో సబ్సిడీ సొమ్ము మిగులుతుంది. నానో యూరియా, డీఏపీలను పురుగుమందుల తరహాలో ఆకులపై పిచికారీ చేస్తే సరిపోతుంది. 'పీఎం ప్రణామ్' పథకాన్ని ప్రోత్సహించడానికి సబ్సిడీ ఏటికేడు క్రమంగా ఎత్తివేస్తోంది.

వన్ నేషన్...వన్ ఫెర్టిలైజర్...

వన్ నేషన్...వన్ ఫర్టిలైజర్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం 'భారత్ బ్రాండ్' అనే పేరుతో కంపెనీతో నిమిత్తం లేకుండా ఎరువును తీసుకొచ్చింది. మ్యాన్‌ఫ్యాక్చర్ పేరుతో కంపెనీ పేరు కొద్దిపాటి లెటర్స్‌లో ఉంటుంది తప్ప గతంలో లాగా బోల్డ్ లెటర్లు కనిపించవు. ఇవన్నీ ఆచరణలో బాగు అనిపించినా రకరకాల ఆంక్షల పేరుతో ఎరువుల సబ్సిడీ భారం నుంచి తప్పించుకునేందుకు కేంద్రం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది.

లైసెన్స్ లేకుండా వ్యాపారం కుదరదు..

కంపెనీలైనా...డీలర్లైనా...లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయలేం. జిల్లాలో ఎరువుల కొరత లేదు. ఎరువులను నియంత్రణ చట్టానికి లోబడే అమ్ముతాం. ప్రత్యామ్నాయ ఎరువుల వాడకం దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నాం. రైతులు సమపోషకాలందేలా ఎరువులను వినియోగించాలి. ఇప్పుడు ఏ ఎరువుకు కూడా కొరత లేదు. అన్ని ఎరువులూ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

- యూరియా కంటే ఫర్టిలైజర్స్ బెటర్...

ఎంతో మంది రైతులకు వ్యాపారులు పెట్టుబడులు పెడుతుంటారు...బాకీలు ఇస్తుంటారు... పంట దిగుబడులు వచ్చాక వాటిని తీసుకుంటారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇస్తేనే మంచి దిగుబడి సాధిస్తారనే విషయాన్ని గమనంలో ఉంచుకునే వ్యాపారం చేస్తుంటాం. రైతు నష్టపోతే వ్యాపారి సాధించేదేమీ ఏమీ ఉండదు కదా? పైగా వ్యాపారి కూడా నష్టపోతాడు కదా? ఎవరైనా కావాలని నష్టాలు తెచ్చుకుంటారా. రైతుల యోగక్షేమాలను కాంక్షించే వ్యాపారం చేస్తుంటాం. దేశానికి అన్నం పెట్టే రైతులు తాను నమ్ముకున్న వ్యవసాయంలో కష్టాలపాలై కన్నీళ్లు పెట్టుకోవడం ఎవరికీ మంచిది కాదు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో రైతులకు ఎక్కడా అన్యాయం జరగకుండా అసోసియేషన్ ఎంతో పకడ్బందీగా వ్యవహరిస్తుంది. కానీ డీలర్లను తప్పుడు దృష్టితో చూడటం తగదు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల్లో ఏది కొన్నా రైతులు కచ్చితంగా రశీదులు తీసుకోవాలి. రూ.లక్షలకు లక్షలు ఖర్చు చేసి వ్యాపారం చేస్తున్నప్పుడు లైసెన్స్ లేకుండా చేయలేము కదా!. ఇఫ్కో కంపెనీ తయారు చేసిన యూరియా ద్రావణం ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఉంది. విత్తనమైనా, ఎరువులైనా, పురుగుమందులైనా ఆర్అండ్‌డీ ఫార్మ్ టెస్టుల తర్వాతే బయటకు వస్తాయి. యూరియా వాడకం కంటే ఫర్టిలైజర్స్ ఉపయోగిస్తే రైతులకు ఎక్కువ ప్రయోజనాలుంటాయి. ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టమ్ (ఎఫ్ఎంఎస్) ప్రకారం ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండటంతో పక్కాగా బిల్లులు లేకుండా వ్యాపారం చేయడం కుదరదు.

నమ్మకానికి కేరాఫ్ 'నాగార్జున ఆగ్రో'





- ప్రొఫరైటర్స్ నాగరమేష్, శ్రీనివాసరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

నమ్మకానికి కేరాఫ్ అడ్రస్‌గా నాగార్జున ఆగ్రో సర్వీసెస్, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సంస్థ అధినేతలు నాగ రమేష్, శ్రీనివాసరావు స్పష్టం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 'నవతెలంగాణ'తో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. కోర్టివా, హెచ్ఐఎల్, గరుడా, కంగ్రాట్స్, విల్‌వుడ్ తదితర ప్రముఖ కంపెనీల మందులను మాత్రమే తాము విక్రయిస్తామన్నారు. ఇష్టానుసారంగా కాకుండా వ్యవసాయ అధికారులు సూచించిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే వాడాలన్నారు. నియంత్రిత సాగు పద్ధతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన పంటలను మాత్రమే వేస్తే ఉపయోగం ఉంటుందన్నారు. గతేడాది పత్తితో రైతులు ధర విషయంలో ఇబ్బంది పడటం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిసారించాలన్నారు. పంట ఏదైనా నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే వాడాలన్నారు. భూసారం దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. చీడపీడల వ్యాప్తిని అరికట్టేందుకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఖమ్మం ఓ నమ్మకం

- నాణ్యమైన విత్తనానికి గుమ్మం
- ప్రఖ్యాత కంపెనీల ఫెస్టిసైడ్స్ లభ్యం
- రైతు బాగే డీలర్ల ధ్యేయం
- రామడుగు మనోహర్‌రావు, విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:
నమ్మకం..నాణ్యమైన విత్తనానికి ఖమ్మం ఓ చిరునామాగా నిలుస్తుందని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ రామడుగు మనోహర్‌రావు పేర్కొన్నారు. అందుకే ఎక్కడెక్కడి రైతులు ఇక్కడికి వచ్చి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులు బాగున్నప్పుడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఆశించిన దిగుబడులు సాధించి..ఆనందంగా ఉంటే అందరికంటే ఎక్కువగా సంతోషించేది డీలర్లేనని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొని మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు. ఖమ్మం మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు మాత్రమే లభిస్తాయని చెప్పారు. అందుకే చుట్టుపక్కల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఇక్కడికి వస్తుంటారన్నారు. మరిన్ని వివరాలు మనోహర్‌రావు మాటల్లోనే...

నాణ్యతకు ఖమ్మం చిరునామా...
నాణ్యతకు ఖమ్మం చిరునామాగా నిలుస్తోంది. డీలర్లు నిబద్ధతతో కూడిన విత్తనాలను మాత్రమే ఇక్కడ అమ్ముతున్నారు. అక్రమాలకు తావులేకుండా విక్రయాలు సాగిస్తున్నాం. ఖమ్మం మార్కెట్‌కు వెళ్తేనే నాణ్యమైన విత్తనాలు లభిస్తాయనే నమ్మకం ఏర్పడేలా చేశాం. అందుకే చుట్టుపక్కల జిల్లాల నుంచి ఇక్కడికి రైతులు వస్తున్నారు. సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నుంచి కూడా ఇక్కడికి విత్తనాలు కోసం వస్తుంటారంటే అతిశయోక్తి కాదు. ఈ ఏడాది మార్కెట్లో చిన్నపాటి డిస్ట్రబెన్స్ కూడా లేకుండా విత్తన విక్రయాలు సాగించాం...సాగిస్తున్నాం.

నాసిరకానికి తావులేదు...
లైసెన్స్డ్ డీలర్‌కు లైసెన్స్ ఉన్న కంపెనీయే విత్తనాలు సరఫరా చేస్తుంది. కాబట్టి నకిలీ అనే మాటకే తావులేదు. లైసెన్స్డ్ కంపెనీ నుంచి వచ్చాక నాసిరకం అనే మాటే ఉండదు. ఒకవేళ ఏ లాట్‌లోనైనా తేడా వస్తే కంపెనీ పూర్తి బాధ్యత వహిస్తుంది. అందుకే బిల్లులను పంట చేతికి వచ్చేంత వరకూ భద్రపరుచుకోవాలి. హంగు ఆర్భాటాలతో రూ.లక్షలు లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న లైసెన్స్డ్ దుకాణ డీలర్లు ఎవరూ నకిలీ విత్తనాలు అమ్మరు. మేమిచ్చిన విత్తనాలతో రైతులు ఆశాజనక దిగుబడి సాధిస్తే డీలర్ కంటే ఎవరూ సంతోషించరు.

రైతుల ముసుగులో మోసాలు...
కొందరు లైసెన్స్‌లేని నాసిరకం విత్తనాలను తీసుకొచ్చి గ్రామాల్లో ఒకరిద్దరు రైతులను పట్టుకుని వారి ద్వారా విక్రయాలు చేస్తున్నారు. రైతుల ముసుగులో సాగుతున్న ఈ దందాను నియంత్రించాలి. గ్రామాల్లో ఓ రైతు చెబితే పది మంది రైతులు వింటారనుకుంటే ఆ రైతును పట్టుకుని.. కమీషన్ మాట్లాడుకుని ఈ నాసిరకం విత్తనాలను అంటగడుతున్నారు. అటువంటి వాళ్లను గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలను ఎంచుకుని కొందరు నకిలీగాళ్లు ఈ తంతు సాగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

విత్తన చట్టానికి లోబడే...
విత్తన విక్రేతలు, వ్యవసాయ, పోలీసు అధికారులెవరైనా విత్తన చట్టానికి లోబడి వ్యవహరించాలి. విత్తన చట్టానికి విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయన్నప్పుడు చర్యలు తీసుకోవడంలో తప్పులేదు. ఫామ్-సీ అనేది కంపెనీలకు కచ్చితంగా ఉండాలి.

భూమిలో తగిన తేమ ఉన్నప్పుడే విత్తాలి...
వాతావరణ పరిస్థితులు, నేలలో తగిన మోతాదులో తేమ ఉన్నప్పుడే విత్తనాలు నాటాలి. అన్నీ అనుకూలంగా ఉన్నా విత్తనాలు మొలకెత్తకపోవడం అనేది దాదాపు ఉండదు. ఒకవేళ ఒకే లాట్‌లో విత్తనాలు ఇచ్చినప్పుడు అధిక మొత్తంలో మొలకెత్తకపోతే కంపెనీ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పరిశీలించి కారణాలు తెలుసుకుంటారు. కంపెనీ ఫాల్ట్ అనే నిర్ధారణైతే విత్తనాలు తిరిగి ఇవ్వడమో...నష్టపరిహారం చెల్లించడం వంటివి చేస్తారు. పేరున్న కంపెనీల విషయంలో పొరపాట్లు జరిగే ఆస్కారం దాదాపు ఉండదు.

విత్తన కొరత లేదు...
ప్రతియేడాది సీజన్ ప్రారంభానికి ముందు వేసవిలో డీలర్లతో వ్యవసాయశాఖ సమావేశం ఉంటుంది. ఈ ఏడాది కూడా సమావేశం నిర్వహించారు. ఏయే విత్తనాలు ఎంత మేరకు అవసరమో చర్చించారు. తదనుగుణంగా మార్కెట్లో సిద్ధంగా ఉంచాం. నాణ్యమైన విత్తన రకాలను మాత్రమే విక్రయిస్తున్నాం. విత్తన కొరత అనేదే లేదు.

- రైతులు అడిగిన విత్తనాలే ఇస్తున్నాం...
రైతులు ఏ విత్తన రకం అడిగితే అవే విత్తనాలు ఇస్తున్నాం. వారు అడిగిన విత్తన ప్యాకెట్లు ఐదారిచ్చి, మిగతావి వేరే విత్తనాలు ఇస్తున్నారనే ప్రచారం తప్పు. కొందరు రైతులు కూడా విత్తనాల ఎంపికలో లోటుపాట్లకు గురవుతున్నారు. ఉదా: మిర్చి 2222 రకం తామరపురుగును తట్టుకుని కొంతమేర మెరుగైన దిగుబడి ఇచ్చిందనే భ్రమలో ఉన్నారు. వాస్తవానికి దానికి సరిపోలిన విత్తనాలు యశస్విని, బ్లేజ్, రెడ్‌హాట్, తేజస్...తదితర రకాలు అందుబాటులో ఉన్నాయి. పత్తి విత్తనాల్లో ఈ ఏడాది యూఎస్ 7067 మీద వ్యామోహం చూపారు. కానీ ఆ విత్తనాలు తక్కువగా వచ్చాయి. కొందరు పుష్ప 4జీ విత్తనాల మీద పడ్డారు. ఇలా రైతులు సీజన్‌కు ఒకటి, రెండు రకాల మీదనే వ్యామోహం చూపుతున్నారు.

- బయోకెమికల్స్ గురించి...
బయోకెమికల్స్‌ను ప్రభుత్వం నిషేధించింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలు, ముఖ్యంగా గుంటూరు నుంచి బయోకెమికల్స్ జిల్లాకు వస్తున్నాయి. 2022 జనవరి నుంచి బయోప్రొడక్ట్స్ కూడా చట్టం పరిధిలోకి వచ్చాయి. ఏవైతే నిర్దిష్ట ప్రమాణాలకు లోబడి ఉంటాయో అటువంటి కెమికల్స్‌ను మాత్రమే రైతులు ఉపయోగించాలి. ఎవరేది చెబితే ఆ మందులు వాడి రైతులు నష్టపోవద్దు.

- రైతులూ బహుపరాక్...
ఇప్పుడు మార్కెట్లోకి రకరకాల హైబ్రిడ్ వంగడాలు వస్తున్నాయి. ఏవి అసలో, ఏదీ నకిలీయో రైతులే నిర్ధారించుకోవాలి. గ్రామాల్లోకి వచ్చి విత్తనాలమ్మే వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు. కొంత తక్కువకు వస్తున్నాయి కదా! అని కొంటే అసలుకే ఎసరు వస్తుంది. లైసెన్స్డ్ డీలర్ దగ్గర కొంటే నష్టపోయే అవకాశాలు దాదాపు ఉండవు. పత్తి వంటి విత్తనాలు తెలంగాణలోనే అధికంగా తయారవుతున్నాయి. మిర్చి విత్తనాలు కర్ణాటకలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నాయి. హైదరాబాద్‌లో బ్రాంచీలు నిర్వహిస్తున్నారు. కంపెనీ విత్తనాలను కంపెనీ డీలర్ల దగ్గర కొన్నప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. పంట ఉత్పత్తి విక్రయించే వరకు బిల్లు భద్రపరుచుకోవడం మాత్రం కచ్చితం. రైతు బాగుంటేనే దేశం, డీలర్ బాగుంటారు.



నాణ్యమైన విత్తనాలనే 'కృష్ణ తులసి' విక్రయం

- కృష్ణ తులసి ఎంటర్‌ప్రైజెస్ అధినేత సీవీపీ చౌదరి



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:
నాణ్యమైన విత్తనాలే కృష్ణ తులసి ఎంటర్‌ప్రైజెస్‌లో విక్రయిస్తామని సంస్థ అధినేత సీవీపీ చౌదరి తెలిపారు. మేలురకమైన కావేరి బీటీ పత్తి విత్తనాలను మాత్రమే తాము విక్రయిస్తామన్నారు. ఖమ్మంలో అనేక సంవత్సరాలుగా కృష్ణ తులసి ఎంటర్ ప్రైజెస్ నాణ్యమైన విత్తనాలు విక్రయిస్తూ రైతుల నమ్మకాన్ని చూరగొందన్నారు. రైతుల శ్రేయస్సుకు విఘాతం కలిగించేలా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని కోరారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. గతేడాది పత్తి ధర కొంత నిరుత్సాహపరచడానికి తోడు ఈ ఏడాది పత్తి సీజన్ ఆరంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ నేపథ్యంలో కొంతమేర పత్తి విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది పత్తికి మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఎరువులు, సస్యరక్షణ చర్యల విషయంలో రైతులు జాగ్రత్త వహిస్తే పత్తిలో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. గతేడాది ఉత్తమ దిగుబడి సాధించిన ఉమ్మడి జిల్లా రైతులూ ఈ ఏడాది కూడా అంతే పట్టుదలతో సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఆకాంక్షించారు. రైతులకు మేలురకమైన విత్తనాలను ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుని వ్యాపారం నిర్వహిస్తున్నామని తెలిపారు. సస్యరక్షణ చర్యలు బాగుంటే పంటలు బాగుంటాయని, అధిక దిగుబడి వస్తుందన్నారు. రుణాలు, ప్రోత్సాహకాలు అందించడంలోనూ ప్రభుత్వాలు రైతులకు తోడ్పడాలన్నారు. తాము విత్తనాలు ఇచ్చే వరకే కానీ రైతుకు ప్రోత్సాహకాలు ఇచ్చి అధిక దిగుబడులు సాధించేలా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. రైతుల కష్టాన్ని ప్రభుత్వాలు గుర్తించినప్పుడే వారికి మేలు జరుగుతుందన్నారు.

రైతు బీమాకు దరఖాస్తులు స్వీకరణ : ఏవో ఎం.రాధ



ముదిగొండ : మండలంలోని వివిధ గ్రామాల నుండి ధరణి ద్వారా ఈ ఏడాది జూన్ వరకు నూతనంగా పట్టాదారు పాస్‌బుక్కులు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మందుల రాధ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ బుక్, ఆధార్, బ్యాంక్ ఎకౌంటు, నామిని ఆధార్ కార్డు జిరాక్సులను, రైతు బీమా దరఖాస్తుకు జతపరిచి ఆయా గ్రామాల క్లస్టర్ రైతు వేదికలలో వచ్చేనెల 5వ తేదీలోపు ఏఈఓలకు అందజేయాలని ఆమె పేర్కొన్నారు. ఆగస్టు 5వ తేదీ దాటితే రైతు బీమాకు దరఖాస్తులు స్వీకరించబడవని ఆమె చెప్పారు.





c
m
y
k

ఎదురులేని జాన్ డియర్ 5050డీ

- దిగబాట్లలో దీనికిదే సాటి
- మైలేజ్ సేవ్...దుక్కి బాగు
- 4వీల్‌తో టైర్ స్లిప్‌కు నో చాన్స్
- వీవీసీ ట్రాక్టర్స్ అధినేత వి.రాజ

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



జాన్ డియర్ 5050డీపై రైతుల నుంచి సానుకూల స్పందన వస్తోందని వీవీసీ ట్రాక్టర్స్ అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉందని వినియోగదారుల మనోగతంగా తెలిపారు. ఇది ఫోర్ వీల్ ట్రాక్టర్ కావడంతో దిగబాట్లలో టైర్ స్లిప్ అయ్యే అవకాశం లేదని, దుక్కి బాగా రావడంతో పాటు మైలేజ్ కూడా కలిసి వస్తుందని చెప్పారు. దీనిలో ఫిస్టన్‌ను చల్లగా ఉంచడం కోసం ఆయిల్ జెట్ అనే పరికరం కూడా ఉందన్నారు. రేడియేటర్‌తో పాటు ఓవర్ ఫ్లో రిజర్వాయర్ సౌకర్యం, టాప్ షాఫ్ట్‌కి లూబ్రికేషన్, డ్రై టైప్ ఎయిర్ ఫిల్టర్ సౌకర్యాలు ఉన్నట్లు వివరించారు. దీనివల్ల ఇంజిన్ కూలింగ్‌తో పాటు డస్టు పట్టినా శుభ్రం చేయడం సులువని తెలిపారు. ఆయిల్‌బాత్ సౌకర్యంతో ఇంజిన్ మీద లోడ్ తగ్గుతుందన్నారు. ఇంజిన్ స్మూత్‌గా ఉండటంతో పాటు ఎక్కువ కాలం మన్నిక ఉంటుందన్నారు. మెయింటెనెన్స్ కూడా తక్కువని తెలిపారు. పిస్టన్ ఆయిల్ జెట్ కారణంగా ఇంజిన్ ఓవర్ హీట్ రాదన్నారు. వాటర్‌ను చల్లబర్చి, శుభ్రం చేశాక సరఫరా చేసే రేడియేటర్ ఓవర్ ఫ్లో వ్యవస్థ సైతం జాన్‌డియర్ 5050డీలో ఉన్నట్లు తెలిపారు. 4 వీల్ విత్ రొటోవేటర్ సౌకర్యం ఉండటంతో భూసారం పరిరక్షించుకోవచ్చని వ్యవసాయశాస్త్రవేత్తలు సూచించినట్లు చెప్పారు. రొటోవేటర్ వేసినా చక్కగా పనిచేస్తుందన్నారు. 45 హెచ్‌పీ మైలేజ్‌తో 50 హెచ్‌పీ పవర్‌ను జనరేట్ చేస్తుందని పేర్కొన్నారు. 8 ఫీట్ రొటోవేటర్‌తో తక్కువ సమయంలో ఎక్కువ కవరేజ్ చేసే సౌకర్యం ఉందన్నారు. దమ్ముల్లో ఇది బాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రకరకాల టైర్ల కాంబినేషన్ రెండు 8/10, 8.3/24, 9.5/24 ఇలా మూడు రకాల టైర్లు, 14, 16 సైజుల్లో ఉండటంతో దమ్ములతో పాటు డోజర్‌గానూ ఉపయోగించే సౌలభ్యం దీనిలో ఉందని వివరించారు. మల్టీపర్పస్‌గా ఉపయోగపడటం వల్ల కష్టమర్లు దీనిపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పడ్లింగ్‌లో ఎక్కువ కవరేజ్ చేయడం 5050డీ ప్రత్యేకతగా చెప్పారు. మిగతా ట్రాక్టర్లతో పోల్చినప్పుడు 20% అధిక కవరేజ్ ఇస్తుందన్నారు. ఇతర ట్రాక్టర్లు 6 ఫీట్ ఒకేసారి దమ్ము చేస్తే ఈ ట్రాక్టర్ మాత్రం 8 ఫీట్ కవరేజ్ చేస్తుందన్నారు. ఎక్కువ కవరేజ్ అవుతుంది కాబట్టి ఎకరాలు లేదా గంటల చొప్పున పని చేసినా రైతులకు లాభదాయకమేనని తెలిపారు. ఎక్కువ కవరేజ్‌తో డీజిల్, టైర్ సేవ్ అవుతుంది కాబట్టి ట్రాక్టర్ యజమానులకూ బెనిఫిటేనని పేర్కొన్నారు. డీప్ పడ్లింగ్ సైతం సులువుగా చేయవచ్చని తెలిపారు. ఎస్‌యూవీ ద్వారా డోజర్ ఫిటింగ్, ఫండ్ మేకర్ సులభతరం అవుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో హెచ్‌ఎల్డీ టైర్ కూడా బాగా ఉపయోగకరంగా ఉన్నట్లు తెలిపారు. అధిక ఉత్పాదకత, అత్యున్నత మన్నిక, తక్కువ నిర్వహణ, సర్వోత్తమ నాణ్యతకు ఇది మచ్చుతునక అని వివరించారు. ఇంకా దీనికి పవర్ స్టీరింగ్, మొబైల్ చార్జింగ్ పాయింట్ హోల్డర్, సింగిల్ పీస్ హుడ్, ప్లనేటరీ గేర్, స్ట్రేట్ యాక్సిల్‌తో షౌటు సౌకర్యాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే జీవితం యొక్క బెస్ట్ డెసిషన్‌గా విశ్లేషించారు. పడ్లింగ్ స్పెషల్ అయినప్పటికీ రోడ్డు పైనా దీనికిదే సాటని పేర్కొన్నారు. హెవీ లోడ్ వినియోగాలకు అనుకూలంగా జాన్ డియర్ న్యూ 50 హెచ్‌పీ 4డబ్ల్యూడీ మోడల్ 5050డీని కంపెనీ రూపొందించిందని చెప్పుకొచ్చారు. ఖమ్మం, నల్లగొండల్లోని జాన్‌డియర్ షో రూంలలో ఈ మోడల్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

యూట్యూబ్‌లను నమ్మి మోసపోవద్దు..

- ఉషశ్రీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత బోడేపూడి నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



ఇటీవలి కాలంలో సోషల్ మీడియా విప్లవం వ్యవసాయరంగాన్నీ కమ్మేసిందని, ఇది కొంతమేరకు ఉపయుక్తమే అయినా యూట్యూబ్‌లను నమ్మి మోసపోవద్దని రైతులకు ఉషశ్రీ ఎంటర్‌ప్రైజెస్ అధినతే బోడేపూడి నాగేశ్వరరావు సూచించారు. కొన్ని యూట్యూబ్‌లు లేని ఉత్పత్తిని ఉన్నదిగా చూపించి రైతులను మోసం చేస్తున్నాయని తెలిపారు. వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నియంత్రణ లేని ఫలితంగానే ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. యూట్యూబ్‌లో చూశామని కొద్దిమంది రైతులు నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి మోసపోతున్నారన్నారు. 'మెరిసేదంతా బంగారం కానట్లు' యూట్యూబ్‌లలో చూపించే సాగుకు సంబంధించిన అంశాలన్నీ నిజం కాదనే విషయాన్ని గ్రహించాలన్నారు. బ్రాండెడ్ కంపెనీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. తమ ఎంటర్‌ప్రైజెస్‌లో నూజివీడు సీడ్స్, బేయర్, బీఏఎస్‌ఎఫ్, డ్యూపాంట్, సల్ఫర్‌మిల్స్, మోన్‌శాంటో తదితర అన్ని ప్రముఖ కంపెనీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా తమ సర్వీసు అందిస్తున్నామని చెప్పారు.

నాణ్యమైన విత్తనాలతోనే ఆశించిన దిగుబడులు

- శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ అధినేత కొదుమూరి శ్రీనివాసరావు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



'పిండికొద్దీ రొట్టె ఎలాగో...విత్తు కొద్దీ పంట' అలాగే అంటున్నారు శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ అధినేత కొదుమూరు శ్రీనివాసరావు. నాణ్యమైన విత్తనాలతోనే ఆశించిన దిగుబడులు సాధ్యమని తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు తమ వద్దకు వస్తారన్నారు. వారికి నాణ్యమైన విత్తనాలు ఇస్తామన్నారు. పత్తి విత్తనాల విషయంలో వ్యవసాయ అధికారులు తరుచూ చెప్పే మాట రెండు, మూడు రకాల విత్తనాలు పెట్టమని ప్రోత్సహిస్తుంటారని, ఇలా చేయడం వల్ల ఒక రకం విత్తనం దిగుబడి తగ్గినా మరో రకం విత్తనం ఉత్పత్తి మెరుగ్గా ఉంటుందని వివరించారు. కానీ రైతులు ఈ విషయంలో పొరబడుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ఏదో ఒక రకం విత్తనంపైనే వ్యామోహం చూపుతూ...ఆ విత్తనాలే కావాలని ఒత్తిడి తెస్తుంటారని తెలిపారు. కానీ వాటికంటే బెటర్ కంపెనీల విత్తనాలున్నా రైతులు మాత్రం తాము కోరిన విత్తనాలే ఇవ్వాలని అంటారన్నారు. రైతులు ఈ రకమైన వైఖరిలో మార్పు తెచ్చుకొని, వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా విత్తనాలు, పురుగుమందులు వాడితే అధిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తమ వద్దకు వచ్చే రైతులకు ఈ విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కొందరు రైతులు వినే పరిస్థితి ఉండదని, అలాంటి రైతులు విషయంలో వారి అభీష్టానికి అనుగుణంగా విత్తనాలు ఇస్తున్నామన్నారు. నాణ్యమైన విత్తనాలందిస్తూ శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ రైతుల ఆదరాభిమానాలు చూరగొంటుందన్నారు.

విత్తన దుకాణాల తనిఖీలో...

- ఖమ్మం అర్బన్ ఏడీఏ అజ్మీర శ్రీనివాస్, ఏఓ కిశోర్‌బాబు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ప్రతియేటా వ్యవసాయ సీజన్ ఆరంభంలో వ్యవసాయశాఖ అధికారులు విత్తన దుకాణాలను తనిఖీ చేస్తుంటారు. టాస్క్‌ఫోర్స్ అధికా రులతో కలిసి లైసెన్స్‌లేని విత్తనాలను సీజ్ చేస్తారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో సోదాలు చేశారు. కానీ ఈ ఏడాది నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాలేదు. ముఖ్యంగా ఖమ్మం లోని విత్తన దుకాణాలపై నమ్మకంతో చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా వ్యవసాయదారులు వచ్చి కొను గోలు చేస్తుంటారు. అంతర్గత తనిఖీల్లో భాగంగా ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటుందో ఖమ్మం అర్బన్ ఏడీఏ అజ్మీర శ్రీనివాస్, ఏవో కిశోర్‌బాబు 'నవతెలంగాణ'కు ప్రత్యేకంగా వివరించారు.

తనిఖీలో పరిశీలించేవి : 1. అన్నింటికంటే ముఖ్యమైన లైసెన్స్‌ను పరిశీలిస్తారు. 2. ఇన్‌వాయిస్ సరుకు ఎక్కడి నుంచి వచ్చిందో చూస్తారు. 3. ఇన్‌వాయిస్‌ను స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేశారా? లేదా? పరిశీలిస్తారు. 4. స్టాక్ రిజిస్టర్ పెట్టారా? లేదా? చూస్తారు. 5. స్టాక్ రిజిస్టర్ నిబంధనల మేరకు ధ్రువీకరించారా? లేదా? పరిశీలిస్తారు. 6. పేజీ నంబర్ల వారీగా స్టాక్ బుక్ ఉందా? లేదా? చూస్తారు. 7. జీవోటీ (గ్రో అవుట్ టెస్టు రిపోర్టు) ఉందా? లేదా? తనిఖీ చేస్తారు. 8. సరఫరా సర్టిఫికెట్ (సోర్స్) సీడ్స్‌తో పాటు వచ్చిందా?లేదా?? చూస్తారు. 9. దుకాణానికి నేమ్ బోర్డు ఉందా? లేదా? పరిశీలిస్తారు. 10. సేల్‌పాయింట్, గోదాం పాయింట్‌లకు డోర్ నంబర్లు ఉన్నాయా?లేవా? చూస్తారు. 11. విత్తనాలు, ప్యాకెట్‌లను పరిశీలించి అవి నిబంధనల మేరకు ఉన్నాయా? లేదా? నిర్ధారిస్తారు. తదితర అంశాలను పరిశీలించి సరిదిద్దుకునే అవకాశం ఉన్నవాటికి గురించి తగు సూచనలు చేస్తారు. ఒక్కోసారి నోటీసులు జారీ చేస్తారు. 12. విత్తనాలు, కంపెనీలు నకిలీవని తెలితే మాత్రం విత్తన నియంత్రణ చట్టం ప్రకారం చర్యలకు పురమాయిస్తారు.

పత్తి ఉత్పత్తిలో 'రాశి' భేష్

- మొక్కజొన్నకు మోన్‌శాంటో దన్ను
- రైతుల క్షేమమే డీలర్ల లక్ష్యం
- రోహిణి ఆగ్రో కెమికల్స్ అధినేత పునుకొల్లు రామబ్రహ్మం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



పంట ఏదైనా విత్తనం కీలకం...నాణ్యమైన విత్తనాలతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రోహిణి ఆగ్రో కెమికల్స్ అధినేత పునుకొల్లు రామబ్రహ్మం అన్నారు. పత్తి ఉత్పత్తిలో రాశి ఉత్తమమైన కంపెనీ అని తెలిపారు. మొక్కజన్నలో మేటి రకం మోన్‌శాంటో అన్నారు. ఇవి రెండు కంపెనీల విత్తన డీలర్‌గా తన అనుభవాలను 'నవతెలంగాణ'తో పంచుకున్నారు. గతేడాది అధిక సాంద్రత పత్తి సేద్యాన్ని ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగా రాశి 665 సీడ్‌ను గతేడాది జిల్లాలోని పలు ప్రాంతాల్లో 500 ఎకరాల వరకు రైతులు సాగు చేశారని తెలిపారు. సాధారణ రకాలకంటే కొంత మెరుగైన దిగుబడి వచ్చిన నేపథ్యంలో రాశిలోనే ఈ ఏడాది 929 వెరైటీని నూతనంగా ప్రవేశపెట్టామన్నారు. ఇవి కాక రాశిలో మొత్తం 8 రకాల పత్తి విత్తనాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతేడాది అధిక సాంద్రత పత్తి సాగుదారులకు సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం చెప్పినా...ఇప్పటి వరకు రిలీజ్ చేయలేదన్నారు. అయినా దిగుబడి సాధారణ రకాలతో పోల్చితే మెరుగ్గా ఉండటంతో గతేడాది వేసిన రైతులు ఈ సంవత్సరం కూడా కంటిన్యూ చేస్తున్నారని తెలిపారు. సాధారణ రకాలు ఎకరానికి 4 క్వింటాళ్లకు మించి దిగుబడి లేని పరిస్థితుల్లో హైడెన్సిటీ పత్తి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చిందన్నారు. ఇవేకాక పత్తి సాధారణ రకాల్లో రాశి 659, మాగ్నా, మేజిక్, ప్రైమ్, షిఫ్ట్ రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

షిఫ్ట్...బెస్ట్...

రాశి షిఫ్ట్ రకం పత్తి విత్తనాలు రైతులకు ఎంతో ప్రయోజనకారి అని రామబ్రహ్మం చెప్పారు. ఎకరానికి మూడు ప్యాకెట్ల చొప్పున ఈ విత్తనాలు నాటాలని సూచించారు. సెకండ్ క్రాప్‌కు వెళ్లే సాగుదారులకు ఈ వెరైటీతో ఉపయోగం ఒనగూరుతుందన్నారు. ఇది త్వరగా పక్వానికి వచ్చే రకమని, పత్తి తీత కూడా సులభమన్నారు. క్రాపంతా ఒకేసారి పగలటం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ రకం క్రాప్‌ను రెండు నుంచి నాలుగు సార్ల వరకు తీయవచ్చని పేర్కొన్నారు. ఈ ఏడాది కూసుమంచి, ముదిగొండ, బోనకల్, వైరా, జూలూరుపాడు, కొత్తగూడెం మండలాల్లో షిఫ్ట్ రకం పత్తిని సాగు చేస్తున్నట్లు వివరించారు. రాశి ఓ పేరెన్నిక కంపెనీ..సాగుతో రైతుకు మేలు జరుగుతుందన్నారు.

మక్కకు పెద్ద దిక్కు మోన్‌శాంటో...

మొక్కజన్నలో ప్రాచుర్యం పొందిన కంపెనీ మోన్‌శాంటో డీలర్‌షిప్ తమదేనని రామబ్రహ్మం తెలిపారు. ఈ విత్తన వెరైటీతో రైతులు లాభాలు గడిస్తున్నట్లు చెప్పారు. రబీ కోసం మోన్‌శాంటో మేజ్ 8171, 9217 రకాలు అందుబాటులో ఉన్నాయని, ఖరీఫ్‌కు 9133 అనువైనదని చెప్పారు. మధిర ఏరియాలో మాత్రం 9181 రకాన్ని సేద్యం చేస్తున్నారని చెప్పారు.

గాలివర్షాలను తట్టుకున్న మోన్‌శాంటో...

గత రబీలో మోన్‌శాంటో రబీ మేజ్ విత్తన వెరైటీలను సాగు చేసిన రైతులు అకాల వర్షాలు, ఈదురుగాలులతో పెద్దగా నష్టపోలేదని చెప్పారు. గాలివర్షాలను తట్టుకుని నిలబడిన ఈ విత్తనం వెరైటీ ఎకరానికి సాధారణ రకాలు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తే ఇది మాత్రం 45 క్వింటాళ్లకు పైగా దిగుబడినిచ్చిందని తెలిపారు. సాధారణ రకాల ఆకులు కిందికి వేలాడినట్లు ఉంటే దీని ఆకులు మాత్రం పైకి ఉంటాయని తెలిపారు. గాలి సులువుగా వెళ్లడం వల్ల దీనికి ఈదురుగాలులతో నష్టం వాటిల్లలేదన్నారు. మొక్క కూడా సన్నగా ఉండటం వల్ల గాలికి ఒరిగినా వెంటనే మళ్లీ లేచి నిలబడగలిగాయని తెలిపారు. కాబట్టి మోన్‌శాంటో మేజ్ విత్తనాలపై రైతులు అధికంగా ఆసక్తిచూపుతున్నారన్నారు. ఇలా రైతులకు అధిక ప్రయోజనం చేకూర్చే విత్తనాలనే తమ రోహిణి ఆగ్రో కెమికల్స్ సంస్థ సమకూర్చుతుందని పేర్కొన్నారు. రైతు క్షేమమే ధ్యేయంగా డీలర్లందరం పనిచేస్తున్నామన్నారు.

'తెలంగాణ తేజ'తో మిర్చి తేజస్సు

- చైతన్య హైబ్రీడ్ సీడ్స్ అధినేత పోట్ల ఉపేందర్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



మిర్చి పంటలో తమ సంస్థ చైతన్య హైబ్రీడ్ సీడ్స్ తీసుకొచ్చిన 'తెలంగాణ తేజ' మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు చైతన్య హైబ్రీడ్ సీడ్స్ అధినేత పోట్ల ఉపేందర్ తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. అత్యధిక జర్మినేషన్ రేటు ఉన్న తెలంగాణ తేజకు రాష్ట్ర వ్యవసాయ శాఖ గుర్తింపు ఉందన్నారు. మిర్చిలో ప్రముఖ కంపెనీలకు దీటుగా సీడ్‌ను తయారు చేసినట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు వెయ్యి ఎకరాల్లో ఈ రకం మిర్చి విత్తనాలను సాగు చేస్తున్నారన్నారు. వివిధ రాష్ట్రాలకు సైతం ఈ సీడ్స్ విస్తరించినట్లు తెలిపారు. విత్తనాలతో పాటు పురుగుమందులు, ఎరువులు సైతం నాణ్యమైనవి తమ వద్ద లభిస్తున్నట్లు చెప్పారు. రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు.

Advt Spl. Feature
నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 17 సోమవారం, జూలై 2023

వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి

- **రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**

నవతెలంగాణ-కొత్తగూడెం

రైతు లేనిదే రాజ్యం లేదు... రైతులను చిన్నచూపు చూడడం, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. రైతులను ప్రోత్సహించాల్సిన పద్ధతులను విస్మరించి, కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేస్తున్నారు. దీంతో ఆరుగాలం పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారు. చేసిన కష్టానికి కనీస కూలి కూడా దక్కని పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనికి తోడు ప్రకృతి కన్నెర్ర చేసి చేతికొచ్చిన పంటను నాశనం చేస్తుంది. ఇలాంటి తరుణంలో గుండె నిబ్బరం చేసుకొని, రైతు నిలబడి తన పని తాను చేసుకుంటూనే దేశానికి అన్నం పెడుతున్నాడు. రైతును ఏ విధంగా ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి అనే విషయం గురించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ నవతెలంగాణతో మాట్లాడారు.

కేంద్రంలో రెండోసారి అధికారులకు వచ్చిన బీజేపీ, దేశంలో వ్యవసాయరంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే చర్యలకు పూనుకుంది. వ్యవసాయ సంస్కరణల పేరుతో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చింది. ఈ చట్టాల వలన భారత రైతాంగం వ్యవసాయం నుండి వేరు చేయబడే ప్రమాదం ఉంది. ఈ విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) నేతృత్వంలో 506 సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు విరోచితంగా పోరాటాన్ని కొనసాగించింది. ఈ పోరాటంలో 730 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు.



కేంద్ర ప్రభుత్వం రైతుల పోరాటాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెడలు వంచి భారత రైతాంగానికి క్షమాపణ కోరాల్సిన పరిస్థితి వచ్చింది. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర కోసం రైతులు అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే పట్టించుకోవడం లేదు. పైగా ప్రభుత్వాలు హేళన చేస్తున్న పరిస్థితి ఉంది. ఇది సరైన పద్ధతి కాదు. దేశానికి అన్నం పెట్టే రైతును విస్మరిస్తే ఏ ప్రభుత్వానికైనా పుట్టగతులు ఉండవు.

రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందింది. రైతు రుణమాఫీ పేరుతో అనేక సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వస్తుంది. ప్రస్తుతం లక్ష రూపాయలు రద్దు అని ప్రకటించినప్పటికీ 50,000 లోపు రుణాలు కూడా రద్దు కాలేదు. కొత్త రుణాలు తీసుకునే పరిస్థితి లేదు. బయట ప్రైవేటు అప్పులకి పోయి రైతులు అప్పుచేసి రుణగ్రస్తులుగా మారుతున్న పరిస్థితి ఉంది. రైతు జీవించి ఉన్నంత కాలం రైతు బీమా వర్తింపచేయాలి. భూసమస్యలను పరిష్కారానికి ధరణి పథకాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకు వచ్చింది. దీంతో రైతాంగం మరింత సమస్యల వలయంలో చిక్కుకున్నారు. ధరణి సమస్యలని పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. పోడు పట్టాలు గాని పొజిషన్ సర్టిఫికెట్లు గాని ఇవ్వకుండా సాగుదారుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నది. అకాల వర్షాలకి, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికి నష్టపరిహారాన్ని అందించనటువంటి స్థితి ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా ధాన్యం, పత్తి, పామాయిల్, జమాయిలు, మిర్చి వంటి పంటలు ఎక్కువ సంఖ్యలో పండిస్తున్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులను బట్టి రైతాంగాన్ని ఎప్పటికప్పుడు అవగాహన చేసి పంటల దిగుబడికి సహకరించాల్సిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో పోడు, ధరణి, రైతుబంధు, బీమా, రుణమాఫీ, కొత్త రుణాలు, ధాన్యం కొనుగోలు అవకతవకలు వంటి సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో రైతాంగాన్ని సమీకరించి పోరాటాలు కొనసాగించవలసిన అవసరం ఉంది.

అన్నదాతల సేవలో వాసవి ఏజెన్సీస్

- **సంస్థ అధినేత బి.ఈర్య**

నవతెలంగాణ-జూలూరుపాడు



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రముఖ పేరొందిన వాసవి ఏజెన్సీస్ రైతుల సేవలో భాగంగా అనేక సేవలు అందిస్తోందని ఆ సంస్థ అధినేత బి. ఈర్య అభిప్రాయపడ్డారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో నూజివీడు సీడ్స్, బేయర్, బీఏఎస్ఎఫ్, డ్యూపాంట్, సల్ఫర్ మిల్స్, మోన్ శాంటో, తదితర అన్ని ప్రముఖ కంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. రైతులు తమ సంస్థపై ఉంచిన నమ్మకంతోనే అనేక ఏండ్లుగా ఉత్తమ సేవలు అందిస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు శ్రీ ఎంటర్ ప్రైజెస్ పనిచేస్తోందన్నారు. ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, విత్తనాలు అన్నింటా రైతులకు మేలైన సేవలు అందిస్తున్నామన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు

- **బిల్లులు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దు**
- **ఇల్లందు, టేకులపల్లి మండలాలలో రూ.37 కోట్ల రైతు బంధు**
- **వ్యవసాయ శాఖ ఏడి వాసవీ రాణి**

నవతెలంగాణ-ఇల్లందు

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా వర్షాలు కురవడంలేదు. అప్పుడప్పుడు మబ్బులు పడుతూ ఎండలు కాస్తున్నాయి. వర్షం ఎప్పుడు పదుడుతుందాని రైతులు ఆకాశంవైపు ఎదురు చూస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో రెడు, మూడు సార్లు గట్టి వర్షాలు కురిసాయి. వర్షాలు అంతగా కురవని ప్రాంతాలలో గింజలు వేసినా మొకలకలు ఎండిపోయే అవకాశం ఉన్నది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి వాసవీ రాణి, మండల వ్యసాయ శాఖ అధికారి సతీష్ రైతులకు పలు సూచనలు చేశారు. కాలం దాటుతున్నందున వర్షాధార భూముల్లో వరి వేసుకోవడం ఇబ్బందికరమే అన్నారు. నీటి వసతి ఉన్న భూముల్లో కొన్ని చోట్లు పొలం పనులు జరుగుతున్నాయన్నారు. పొలాల్లో కొందరు కొనుగోలు చేసిన లేక ఒక దగ్గర వేసిన నారు తీసుకొచ్చి నాట్లు పెడుతున్నారని దీని మూలంగా ఎకరానికి రూ.4.5వేలు ఖర్చు వస్తుందన్నారు. ఎర జల్లుకొంటె ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ యేడు మిర్చి పంట విస్తీర్ణం పెరగవచ్చన్నారు. జూలై 20వ వరకు 60-70 సెంటీమీర్ల వర్షపాతం పడితె పత్తి వేసుకోవచ్చన్నారు. జూలై ఆఖరువకుక మొక్కజొన్నకూడ వేసుకోవచ్చని తెలిపారు. కందికి ప్రోత్సాహకాలు ఉన్నాయని ఆగస్టు 15వరకు వేసుకోవచ్చన్నారు. ఇల్లందు మండలంలో 5,033, టేకులపల్లి మండలంలో 4,500 మందికి పోడు పట్టాలు మంజూరయాయన్నారు. ఆధార్, పాస్ బుక్ జిరాక్స్‌తోపాటుగా రెండు ఫోటోలు అందజేయాలన్నారు. ప్రధాన మంత్రి పిఎం కిసాన్ సన్మాన్ నిధి పొందడానికి రైతులు ఈ సేవలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద 12,033 మంది ఉండగా 11,537 మంది రైతులు రన్నింగ్‌లో ఉన్నారని మరో 496 మంది రైతులు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకోకపోతే 14వ విడత పథకం వర్తించదన్నారు. ఇల్లందు మండలంలో 10,232 మంది రైతులకు 29వేల 130 ఎకరాలకు రూ.14కోట్ల 56 లక్షలు, టేకులపల్లి మండలంలో 10,833 మంది రైతులకు 35,541 ఎకరాలకు గాను రూ.17 కోట్ల 77 లక్షలు రైతు బంధు కింద ఎకౌంట్‌లో జమయ్యాయని అన్నారు.



నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు

బిల్లులు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దు

పట్టణంలో 23, రూరల్‌లో 30 ఎరువుల షాపులు తనిఖీలు చేశామన్నారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు మంచి రకం విత్తనాలు ఎంపిక చేసుకుని డీలర్స్ వద్దనుండి బిల్లులు తీసుకుని కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లోకి వచ్చే దళారుల వద్ద, అపరిచితుల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు.

తెలంగాణకు మణిహారం ఆయిల్‌ఫెడ్ నూనె పరిశ్రమలు

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మొదటిది అశ్వారావుపేట కర్మాగారం
- సామర్థ్యం పెంపు దిశగా పామాయిల్ ఫ్యాక్టరీలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1990వ, దశకంలో ప్రారంభం అయిన పామాయిల్ సాగును ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సహిస్తోంది. పంట సాగుపై రైతుల అవగాహన కల్పిస్తూ రాయితీలు ఇస్తోంది. రాష్ట్రంలో విస్తరిస్తున్న పామాయిల్ సాగుకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ క్రస్సింగ్ సామర్థ్యాన్ని పెంచుకుంటూ దినదినాభివృద్ధి చెందుతున్నాయి.





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా, అశ్వారావు పేటలో రెవిన్యూలో 2006లో మొదటిగా ఆయిల్ఫెడ్ నిర్వహణలో గంటకు 5 టన్నులు గానుగ ఆడే సామర్థ్యంలో ఒక పరిశ్రమను నిర్మించారు. ఈ పరిశ్రమ 2007లో గానుగ ఆడటం ప్రారంభించారు. సాగు విస్తరించడం గెలలు అధిక దిగుబడి రావడంతో 10 టన్నుల సామర్థ్యంతో 2010లో పరిశ్రమను విస్తరించారు. అలాగే 1013 లోనూ 15 టన్నుల సామర్థ్యానికి పరిశ్రమ విస్తరించారు. 2015లో 30 టన్నుల సామర్థ్యం పెంచుతూ పునరుద్ధరించారు. ప్రస్తుతం సరాసరి ప్రతీ ఏడాది ఒక లక్షా మెట్రిక్ టన్నుల గెలలు నుండి ముడి నూనెను తయారు చేస్తున్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో అదనంగా 60 టన్నుల గెలలు గానుగ ఆడే సామర్థ్యంతో మరొక పరిశ్రమను నూతనంగా నిర్మించడానికి ఆయిల్ఫెడ్ బోర్డ్ సన్నాహాలు చేస్తుంది. ఇందుకోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పరిశ్రమ పనిచేయడానికి కావాల్సిన బాయిలర్, ఈటీపీలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం వీటి పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.





రాష్ట్ర వ్యాప్తంగా సాగు విస్తరించడం, అశ్వారావు పేటలో పరిశ్రమ తరుచూ మరమ్మతులకు గురికావడంతో 2017లో ప్రత్యేక తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం అప్పారావుపేట 30 టన్నుల సామర్థ్యంతో మరో పామాయిల్ ఫ్యాక్టరీని నిర్మించారు. దీన్నే 2020లో 45 టన్నుల గెలలు సామర్థ్యంతో విస్తరించారు. అలాగే 2022లో మరో 60 టన్నుల సామర్థ్యం పెంపుదల చేసారు. భవిష్యత్తులో మరో 90 టన్నుల సామర్థ్యం పెంపుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు గాను బాయిలర్ పనులను ప్రారంభించారు. ఈ పరిశ్రమలు పామాయిల్ గెలలును క్రస్సింగ్ చేయడమే గాక వందలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి నియమాలకు లోబడి అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానంతో నిర్మించడం జరుగుతుందని, ఈ కారణం చేత కాలుష్యం నియంత్రణలో బాగం పంచుకుంటాయి అని అశ్వారావు పేట, అప్పారావు పేట మేనేజర్‌లు బాలక్రిష్ణ, కళ్యాణ్ గౌడ్‌లు తెలిపారు.

రైతుల శ్రేయస్సే ముఖ్యం

- శ్రీ ఎస్ఎస్వి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్ అధినేత అడప సురేష్

నవతెలంగాణ-జూలూరుపాడు



రైతుల శ్రేయస్సే ముఖ్యం అని శ్రీ ఎస్ఎస్వి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్ అధినేత అడప సురేష్ అన్నారు. శుక్రవారం అయన "నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. రుణాలు, ప్రోత్సాహకాలు అందించడంలోనూ రైతుల శ్రేయస్సుకు విఘాతం కలిగించేలా ఒక్కరూ వ్యవహరించొద్దని అన్నారు. మేలురకమైన కావేరి బీటీ పత్తి విత్తనాలను మాత్రమే తాము విక్రయిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మంలో అనేక సంవత్సరాలుగా శ్రీ ఎస్ఎస్వి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్ నాణ్యమైన విత్తనాలు విక్రయిస్తూ రైతుల నమ్మకాన్ని చూరగొందన్నారు. గతేడాది పత్తి ధర ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది పత్తి సాగుపై రైతులు అధిక దృష్టి పెట్టారన్నారు. గతేడాది క్వింటాల్ పత్తి రూ.10వేల వరకు విక్రయించారని చెప్పారు. ఎరువులు, సస్యరక్షణ చర్యల విషయంలో రైతులు జాగ్రత్త వహిస్తే పత్తిలో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. గతేడాది ఉత్తమ దిగుబడి సాధించిన ఉమ్మడి జిల్లా దిగుబడులు బాగుంటాయని, అధిక దిగుబడి వస్తుందన్నారు.

రైతులూ ఈ ఏడాది కూడా అంతే పట్టుదలతో ప్రభుత్వాలు రైతులకు తోడ్పడాలన్నారు. తాము సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక విత్తనాలు ఇచ్చే వరకే కానీ రైతుకు ప్రోత్సాహాలు పొందాలని ఆకాంక్షించారు. ఇచ్చి అధిక దిగుబడులు సాధించేలా చూడాల్సిన రైతులకు మేలురకమైన విత్తనాలను ఇవ్వడమే బాధ్యత పాలకులపై ఉందన్నారు. రైతుల కష్టాన్ని లక్ష్యంగా పెట్టుకుని వ్యాపారం నిర్వహిస్తున్నామని ప్రభుత్వాలు గుర్తించినప్పుడే వారికి మేలు అని అన్నారు. సస్యరక్షణ చర్యలు బాగుంటే పంటలు జరుగుతుందన్నారు.

అనుదినం... జనస్వరం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 17 సోమవారం, జూలై 2023

యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంట దిగుబడి

- లక్ష్మిదేవిపల్లి వ్యవసాయ శాఖ అధికారి పి.రాకేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

రైతులు ఆరుగాలం కష్టించి పండించే పంటలకు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంట దిగుబడి బాగుంటుంది. అదేవిధంగా పంటలకు ఎరువులు, పురుగుమందుల వాడకంలో కూడా విచ్చలవిడిగా వాడకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వాడినట్లయితే మంచి దిగుబడి లభిస్తుంది. ఇప్పటికే వ్యవసాయ సీజన్ మొదలైంది. రైతులు రైతు క్షేత్రాల్లో బిజీగా ఉన్నారు. ఈ తరుణంలో వారు వేసే పంటలు ఎలా ఉండాలి, వాటి యాజమాన్య పద్ధతులు ఏ విధంగా చేయాలనే విషయాల గురించి లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ అధికారి పి.రాకేష్ నవతెలంగాణకు తెలిపారు.

మండలంలో రైతులకు ఖరీఫ్‌లో మీరిచ్చే సూచనలు ఏంటి...?

మండలంలో 90 శాతం దాకా రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. రైతులందరూ దుక్కులు దున్ని ప్రత్తి విత్తనాలు విత్తుతున్నారు. ఈ సమయంలో రైతులు పత్తి విత్తనాల కొనుగోలు పట్ల జాగ్రత్త వహించాలి. వరి విత్తనాలను కార్బండజిమ్ (బావిస్టిన్)-1 గ్రా, కేజీ లేదా మాంకోజెబ్ (డైథేన్ యమ్-45)-2.5 గ్రా/ కేజీ లేదా కాప్టాన్ లేదా థైరామ్ (3 గ్రాం, కేజీ)తో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. ఎరువులను కూడా సరైన మోతాదులో వినియోగించాలి.

ఏఏ పంటలను ఎన్ని ఎకరాలలో సాగు చేసే అవకాశం ఉంది..?

మన మండలంలో ఎక్కువగా సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉన్నది. ఈ సారి పత్తిని సూమారుగా 5500-6000 హెక్టార్లలోను, వరిని 1800 హెక్టార్లలోను, మిరపను 400 హెక్టార్లలోను, మొక్కజొన్నను 75-80 హెక్టార్లలోను, పప్పు ధాన్యాలను 90-95 హెక్టార్లలో పండించే అవకాశం ఉంది.



పంటల మార్పిడి పద్ధతులను ఏమైనా ప్రోత్సహిస్తున్నారా... ?

ఒకే పొలంలో ఎప్పుడు ఒకే రకమైన పంట వేయడం అంత శ్రేయస్కరం కాదు. అందుకే రైతులకు పంట మార్పిడి గురించి రైతుల సమావేశాలల్లో అవగాహన కల్పిస్తున్నాము. పంట మార్పిడి చేయడం వల్ల రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయి.

అనుమతి లేకుండా విత్తనాలు నిల్వ చేసే వారిపై చర్యలు...?

అధీకృత అనుమతి లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నిల్వ చేసి అమ్మడం చట్టరీత్యా నేరం. కానీ, ఏవరైనా సరే ఏటువంటి అనుమతులు లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాము.

రైతు భీమా గురించి..... ?

ఈసారి కొత్త పోడు భూముల రైతులకు, ఇప్పటి వరకు రైతు భీమా చేయించుకోని రైతులకు ప్రభుత్వం రైతు భీమా అవకాశం కల్పిస్తుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

సేంద్రియ ఎరువులను విరివిగా వాడాలి

సేంద్రియ ఎరువుల వాడకం వలన నేల భౌతిక, రసాయన స్వభావాలు మెరుగు పడి, సూక్ష్మపోషక లోపాలు నివారింపబడి అన్ని పోషకాల మధ్య నేలలో సమతుల్యత ఏర్పడి ఉత్పాదకతను పెంపొందిస్తాయి. ఇంతేకాక నేల గుల్లబారి, నీటిని నిలుపుకునే శక్తి పెరిగి వేర్లకు నీరు, గాలి బాగా అందుతాయి. నేలలోని సూక్ష్మజీవులు త్వరితంగా వృద్ధి చెంది భూసారాన్ని పెంచుతాయి. కనుక రైతులు సేంద్రియ ఎరువులైన పశువుల కంపోస్టు, పిండి ఎరువులు, వర్మి కంపోస్టు, కోళ్ళ పెంట, గొర్రెల పెంట, ప్రెస్ మడ్ కేక్ మరియు చెరువు మట్టి వంటివి విరివిగా వాడాలి.

సమర్ధవంతంగా పశువైద్యం

- వర్షాకాలం జబ్బుల వ్యాక్సినేషన్ పూర్తి
- రెండో విడత గొర్రెల పంపిణీ మొదలు
- జిల్లాలో సగం పశు వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీ
- ఉపయోగకరంగా సంచార పశువైద్యశాలలు
- ఖమ్మం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వేణుమనోహర్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



జిల్లా పశుసంవర్ధకశాఖ సమర్ధవంతంగా పనిచేస్తుందని, సగానికి పైగా పోస్టులు ఖాళీ ఉన్నా సంచార పశువైద్యశాలలతో ఆ లోటును భర్తీ చేస్తున్నామని ఖమ్మం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వేణుమనోహర్ అన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మొదటి విడత పూర్తిస్థాయిలో గొర్రెలు పంపిణీ చేశామని, రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులపై వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. పశువులన్నింటికీ ట్యాంగింగ్ ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు.

జిల్లాలో వివిధ రకాల పశువులు...

ఖమ్మం జిల్లాలో 1,47,117 తెల్లజాతి, 3,77,000 నల్లజాతి పశువులు, గొర్రెలు, మేకలు 8,50,000, పందులు 4 వేలు, 53వేల పెంపుడు కుక్కలు, ఒక నగరంలోనే 36వేలు పెంపుడు కుక్కలు ఉన్నట్లు తెలిపారు. కోటిన్నరకు పైగా కోతులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ఒక విడత పూర్తిస్థాయిలో గొర్రెలను పంపిణీ చేశామన్నారు. మొత్తం 15,680 మందికి తొలి విడత పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో 16,750 మందికి ఇవ్వాల్సి ఉండగా 72 మందికి ఇచ్చినట్లు చెప్పారు. గత నెల 9వ తేదీ నుంచి రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీరిలో 12వేల మంది డీడీలు తీసినట్లు చెప్పారు.

వర్షాకాలం జబ్బుల వ్యాక్సినేషన్ పూర్తి...

వర్షాకాలంలో గొర్రెలకు చిటక రోగం, నీలి నాలుక, పెద్ద పశువుల్లో గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు వ్యాధి వస్తాయన్నారు. వీటన్నింటికీ టీకాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికే వ్యాక్సినేషన్ ఒక దఫా పూర్తి చేసినట్లు తెలిపారు. పశుసంవర్ధకశాఖలో సగం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. సిబ్బంది కొరత ఉన్నా పశువులకు వైద్యం అందిస్తున్నామంటే సంచార పశువైద్యశాలల వల్లనేనని చెప్పారు. జిల్లాలోని ఎర్రుపాలెం, తల్లాడ, కల్లూరులో డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ మండలాలన్నీ కూడా పశువుల సంతతి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 7 నుంచి 14వ తేదీ వరకు పశుగ్రాసం వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది ఈ వారోత్సవాలను విజయవంతంగా ముగించామన్నారు.





పచ్చిరొట్ట... భూసారం దిట్ట

- సేంద్రీయ ఎరువు తరహా ఉపయోగం
- పంట దిగుబడి పెంపులో కీలకం
- ఎరువు ఖర్చులు ఎంతో ఆదా..

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భూసారం పెంపుదలలో పచ్చిరొట్ట ఎరువులు ఎంతో తోడ్పాటునిస్తున్నాయి. పశుసంపద తగ్గుతున్న క్రమంలో పచ్చిరొట్ట ఎరువుల పాత్ర క్రియాశీలకంగా మారింది. ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగంతో పాటు సాగు పెట్టుబడులూ పెరుగుతున్నాయి. ఫలితంగా భూసారం దెబ్బతింటోంది. ఎరువులు అధిక వినియోగంతో పురుగులు, తెగుళ్ల తాకిడి పెరిగి మరికొంత పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో భూమిలో పోషకాలు పెంచుకోవచ్చని, ఎరువుల వినియోగంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని ఖమ్మం జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయనిర్మల చెబుతున్నారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రయోజనాలపై డీఏఓ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

పోషకాలు పుష్కలం...

పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోంది. జనుము, జీలుగు, పిల్లిపెసర విత్తనాలను సహకార సంఘాలు, ఆగ్రో రైతు కేంద్రాల్లో విక్రయిస్తున్నారు. పచ్చిరొట్ట ఎరువుల్లో పోషక విలువలు సమ ద్ధిగా ఉంటాయి. పచ్చని మొక్కలు, ఆకులు కూడా పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగ పడతాయి. పొలంలో పంట లేని సమయంలో వానాకాలం పంటల సాగుకు ముందు పచ్చిరొట్ట పంటలను పెంచవచ్చు. భూమిలో పోషకాలను పెంచేందుకు ఈ మొక్కలను నేలలో కలియదున్నడం ద్వారా నేల గుల్లబారి సారవంతమవుతుంది.



సబ్సిడీపై విత్తనాలు...

పచ్చిరొట్ట విత్తనాలను 65 శాతం సబ్సిడీపై తెలంగాణ విత్తనాభివద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయిస్తున్నాయి. జీలుగు విత్తనాలు 65 శాతం రాయితీపై 30 కిలోల బ్యాగ్ 664.20, జనుము 40 కిలోల బ్యాగ్ రూ.1.165.60, పిల్లి పెసర 20 కిలోల బ్యాగ్ రూ.619.60కు విక్రయిస్తున్నారు. జీలుగులు ఎకరాకు 12-16 కిలోలు, జనుములు 10-12 కిలోలు, పిల్లి పెసర 6-8 కిలోల చొప్పున విత్తుకోవాలి.

ఎన్నో ఉపయోగాలు...

పచ్చిరొట్ట ద్వారా నేల భౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. నేలలో సేంద్రీయ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వద్ధి చెంది, జీవ రసాయన చర్యల వలన నేల సంపూర్ణ ఆరోగ్యం సంతరించుకుంటుంది. ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. నేలలో ఉండి పోయిన పోషకాల ను చురుగ్గా మార్చి మొక్కలకు అందేలా చేస్తాయి. పంటలో కలుపు పెరుగుదలను అరికడుతుంది.

పచ్చిరొట్ట పైర్ల దిగుబడి... నత్రజని వివరాలు

పచ్చిరొట్ట రకం	ఎకరాకు దిగుబడి	నత్రజని
జనుము	5 - 7 టన్నులు	40 కిలోలు
జీలుగు	5 - 7 టన్నులు	60 కిలోలు
పిల్లి పెసర.	3 టన్నులు	40 కిలోలు

వరి వెదజల్లడమే...!



నవతెలంగాణ-కొత్తగూడెం

రైతును రాజును చేసేందుకు వ్యవసాయ శాఖ పంటల సరళిలో కసరత్తు ప్రారంభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరి విస్తీర్ణం అనుకున్న లక్ష్యాన్ని కంటే అధికంగా సాగవుతోంది. ఈ నేపథ్యంలో సాగు విస్తీర్ణం తగ్గించాలని, తగ్గించిన విస్తీర్ణంలో వాణిజ్య పంట పత్తి, అపరాలు సాగును ప్రోత్సహించాలని కసరత్తు ప్రారంభించింది. వరి సాగు ఖర్చులు తగ్గించేందుకు వ్యవసాయ శాఖ రైతులను సమాయత్తం చేస్తుంది. ఇందుకుగాను వరి వెదజల్లే విధానంలో సాగు చేసేందుకు రైతులను సమాయత్తం చేసింది. ఇప్పటికే జిల్లాలో 10 ఎకరాల్లో వెదజల్లే విధానం ద్వారా రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. అన్నపురెడ్డి పల్లి, పినపాక మండలాల్లో ఈ ప్రక్రియ ద్వారా రైతులు వరి సాగు చేస్తున్నారు. దీని విస్తీర్ణం 50 వేల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరి వెదజల్లే ఈ విధానం ద్వారా రైతులకు ఎకరాకు సుమారు రూ.8 వేల వరకు పంట ఖర్చు తగ్గుతుందని, పంట 10 రోజుల ముందుగా కోతకు వస్తుందని, పలు తెగుళ్లను తట్టుకుంటుందని అధికారులు చెబుతున్నారు. వెదజల్లే విధానం వల్ల నారు పోసి, పెంచి, నాట్లు వేసే పద్ధతి లేకుండా ఉంటుందన్నారు. దీని ద్వారా కూలీల ఖర్చు, సమయాభావం తగ్గుతుందని, రైతులను చైతన్యం చేస్తున్నారు. ఇప్పటికే పలు రకాల వరి నాట్లు వేసే విధానాలు ఉన్నప్పటికీ వెదజల్లే విధానంలో రైతులకు ఆర్థికంగా లాభం, పంట దిగుబడి పెరుగుతుందని రైతులను చైతన్యం చేస్తున్నారు. ఆ దిశగా జిల్లాలో ఈ ఏడాది వానకాలంలో వరి వెదజల్లే విధానాన్ని పెంచేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తున్నారు.

కొత్త సాగు పద్ధతులకు శ్రీకారం

నవతెలంగాణ-కొత్తగూడెం

వ్యవసాయ రంగంలో రోజురోజుకు వస్తున్న మార్పులను రైతులు అంది పుచ్చుకోలేక పోతున్నారు. కొంతమంది రైతులు సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారు. చేతులు కాలుసుకుంటున్నారు. నేటి ఆధునిక పద్ధతులను అందిస్తూ... కొత్త కొత్త సాగు పద్ధతులకు శ్రీకారం చుడుతూ... మరొక అడుగు ముందుకేసి విత్తనాలను హైబ్రిడ్‌గా చేసి .. రైతులలో చైతన్యం కల్పించి హైబ్రిడ్ విత్తనాలను సాగు చేసి వ్యవసాయ రంగంలో నూతన శకానికి... రైతు ఆదాయానికి శ్రీకారం చుట్టారు... మన్నేపల్లి "రవి" ..."చదివింది బీటెక్... చేస్తున్న వ్యవసాయం హైటెక్" ఆయన వ్యవసాయంపై తొలినాళ్లలో అందరూ పెదవి విరిచారు. ఈయన ఏం చేస్తాడులే వ్యవసాయం అని అనుకున్నారు. కానీ, నేడు ఆయన చేస్తున్న సాగు పద్ధతిని.. వ్యవసాయ రంగంలో "రవి హైబ్రిడ్స్ విత్తనాలు" తీసుకువచ్చిన కొత్త పోకడలకే వ్యవసాయ రంగానికి దిక్సూచిగా మారాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ సమీపంలో ఉన్న 40 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయన సాగు చేస్తున్న పంటలపై శాస్త్రవేత్తల మక్కువతో పరిశోధనకు వస్తుంటారు. రైతుల సాగు పద్ధతిలో ప్రత్యామ్నాయ పంటల వైపు చూపు మళ్లించే విధంగా మన్నేపల్లి రవి చేస్తున్న కృషి కొత్త బాటలకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడి... తక్కువ నీటి వసతి ఉన్నచోట ఎలాంటి పంటలు సాగు చేయాలి అనేదానికి రవి హైబ్రిడ్స్ అధినేత మన్నేపల్లి రవి చేస్తున్న కొత్త కొత్త ప్రయోగాలు రైతులు ఆకర్షితులు అవుతున్నారు.

రైతులు పండించే పంటలకు అధిక దిగుబడి కోసం అనేక రకాల విత్తనాలను వాడుతుంటారు. మార్కెట్లో నకిలి విత్తనాలతో మోసపోయిన రైతులకు" రవి హైబ్రిడ్స్" వారు కొత్త ఆశలు రేకెత్తించారు. నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేశారు. వ్యవసాయ రంగంలో



నూతనంగా తీసుకువచ్చిన వంగడాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయి. స్వయంగా విత్తనాలు తయారు చేసి నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నారు. వందలాది రకాల విత్తనాలను తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా విత్తనాలపై రకరకాల పరిశోధన చేస్తూ రైతులకు ఆదర్శంగా పిలిచారు.

వందలాది మందికి ఉపాధి

ఇంతింతై వటుడింతై...అన్న చందంగా ఎదిగిన మన్నేపల్లి రవి వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆయన నడిపిస్తున్న రవి హైబ్రిడ్జ్ విత్తన సంస్థలో విత్తనాలు తయారు చేసే కార్మికులకు సలహాలు ఇచ్చేందుకు రోజుకు 500 మంది ఇక్కడ ఉపాధి పొందుతుంటారు. వీరితోపాటు 10 మంది సైంటిస్టులు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా మన్నేపల్లి రవి కుమారుడు హర్ష కూడా వ్యవసాయ రంగంలో తండ్రికి చేదోడుగా పనిచేస్తున్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జెనెటిక్ ప్లాంట్ బ్రీడింగ్‌లో కోర్స్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఇక్కడ పరిశోధనలో భాగస్వామ్యంగా ఉన్నారు. ఈ ఏడాది ఎంతో మంది వ్యవసాయ రంగ శాస్త్రంలో విద్యార్థులు ఈ క్షేత్రాన్ని సందర్శించి విత్తన పరిశోధన నూతన పద్ధతుల గురించి తెలుసుకున్నారు.

c m y k

మార్కెట్లో అమ్మితేనే రైతుకు లాభం

- అన్నదాతలను కన్నపిల్లల్లా చూసుకుంటాం..
- పాలకవర్గం, సిబ్బంది కృషితో ఆదాయం
- ఖమ్మం మార్కెట్‌లో సకల వసతుల కల్పన
- కేసీఆర్ విధానం...మంత్రి సహకారంతో ముందుకు
- అనతికాలంలోనే రైతుల మెప్పు పొందాను..
- ఏఎంసీ చైర్‌పర్సన్ డాక్టర్ దోరేపల్లి శ్వేత



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతున్నట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ దోరేపల్లి శ్వేత తెలిపారు. అన్నదాతలను కన్నపిల్లల్లా చూసుకునే సంస్కృతి ఇక్కడ ఉందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న విధానాలు...రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అందిస్తున్న సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు చెప్పారు. రూ.10కోట్ల వ్యయంతో మార్కెట్లో సకల వసతులు కల్పిస్తున్నామన్నారు. మార్కెట్లో అమ్మితేనే రైతు లాభాలు గడించవచ్చన్నారు. బయట వ్యాపారులకు అమ్మితే కాంటాలు, ధర విషయాల్లో రైతులు దగా పడే ప్రమాదం ఉందన్నారు. 'నవతెలంగాణ'తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. తాను బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే రైతుల ఆదరాభిమానాలు చూరగొనడం ఆనందంగా ఉందన్నారు. పాలకవర్గం, సిబ్బంది సహకారంతో మార్కెట్ ఫీజు సక్రమంగా వసూలు అవుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఖమ్మం గుర్తింపు పొందిందని తెలిపారు.

నాణ్యత ఆధారంగానే ధర...

పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తాను, పాలకవర్గం, సిబ్బంది లక్ష్యమన్నారు. గిట్టుబాటు ధర క్వాలిటీపై ఆధారపడి ఉంటుందన్నారు. రైతులు జెండా పాట సరుకుతో పోల్చుకుని ఆశించిన ధర రాలేదని నైరాశ్యానికి గురికావద్దన్నారు. వీలైనంత మేరకు రైతును ప్రోత్సహించే విధంగా ధర పెట్టించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతు సదస్సుల నిర్వహణకూ ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మిర్చికి దాదాపు రైతులకు క్వింటాకు రూ.20వేలకు పైగా ధర పెట్టించామన్నారు. రైతుల మేలు కోరి కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులను నియంత్రణలో ఉంచడంలో సఫలమైనట్లు చెప్పారు. చాంబర్ నుంచి కూడా పూర్తి సహకారం లభిస్తుందన్నారు. ట్రేడర్ల తోడ్పాటుతో ఈ ఏడాది మార్కెట్లో మజ్జిగ పంపిణీ చేశామని తెలిపారు. వ్యాపారుల జీఎస్టీ సమస్యను కూడా ఓ కొలిక్కి తీసుకొస్తున్నామని తెలిపారు. సమర్థవంతంగా తక్‌పట్టీలు నిర్వహిస్తున్నామన్నారు. మార్కెట్ ఆదాయానికి ఎక్కడా గండిపడకుండా చర్యలు చేపట్టామని, తద్వారా వార్షికాదాయం రూ.26 కోట్లు పొందుతున్నామని తెలిపారు.

మౌలిక వసతుల కల్పన...

మార్కెట్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు శ్వేత చెప్పారు. రూ.10 కోట్ల వ్యయంతో షెడ్స్, ఆఫీస్‌బిల్డింగ్ స్టార్ట్ చేశామన్నారు. ఉన్న బిల్డింగ్‌కు రైతులకు కేటాయించాలనుకుంటున్నట్లు తెలిపారు. తాగునీటి వసతులు మెరుగుపరిచినట్లు చెప్పారు. భద్రతా సౌలభ్యం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూత్రశాలలు నిర్మిస్తున్నామన్నారు. సీజన్, అన్‌సీజన్‌తో సంబంధం లేకుండా ఫైరింజన్ నిరంతరం మార్కెట్లో ఉండేలా చర్యలు చేపట్టామని తెలిపారు. మార్కెట్ ఆవరణలోకి జంతువులు రాకుండా ప్రహరీగోడ నిర్మిస్తున్నామన్నారు. హమాలీలకు వసతులు, రైతు విశ్రాంతి భవనం, హెల్త్ చెకప్స్ వంటివి సైతం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతులు మార్కెట్‌ను వినియోగించుకొని లాభ పడాల్సిందిగా కోరారు.

మార్కెట్ ఆదాయం రెట్టింపు

- రూ.13 కోట్ల నుంచి రూ.26 కోట్లకు చేరిక
- పెంపునకు పంటల ధర పెరుగుదల ఊతం
- సిబ్బంది, పాలకవర్గం సమిష్టి కృషి ఫలితం
- మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మం మార్కెట్ ఆదాయం గత మూడేళ్లగా గణనీయంగా పెరుగుతోందని ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం తెలిపారు. సిబ్బంది, పాలకవర్గం సమిష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. 2021 మార్చి 31 నాటికి మార్కెట్ ఫీజు, అద్దెలు, చెక్‌పోస్టుల నుంచి మొత్తం రూ.13 కోట్లు రాగా 2023 మార్చి 31 నాటికి రూ.26 కోట్లకు చేరిందన్నారు. ఆదాయపరంగానే కాకుండా పంటల క్రయవిక్రయాల్లో ఖమ్మం మార్కెట్ రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉన్నట్లుగా బహుమతి సాధించామన్నారు. పంటల ధరలు అధికంగా లభిస్తుండటంతో ఆదాయం రెట్టింపు అయిందన్నారు. మార్కెట్లో సిబ్బంది కొరత ఉన్నా కొద్దిపాటి సిబ్బందితోనూ రెట్టింపు ఆదాయం సమకూర్చామన్నారు. వ్యాపారుల వద్ద నుంచి 1 శాతం ఫీజు, పాత బకాయిలను ఎప్పటికప్పుడూ వసూలు చేస్తున్నట్లు చెప్పారు. లోకల్ వ్యాపారులు చెల్లించే ఫీజు కన్నా...ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు, కొనుగోలుదారులు చెల్లించే ఫీజులు అధికంగా రావడం కూడా ఆదాయం పెరుగుదలకు కారణమన్నారు. మూడేళ్ల క్రితం ఈ ఆదాయం రూ.13 లక్షలు ఉండగా ఈ ఏడాది ఇది రూ.50 లక్షలకు చేరుకుందన్నారు. ఈ పరిణామాలు తనకు సంతోషాన్నిస్తున్నట్లు చెప్పారు.

నాణ్యతలో రాజీలేదు..

- పకడ్బందీగా జీవోటీ విధానం
- విత్తన దందాపై నిఘా ఉండాలి...
- శ్రీ హనుమాన్ పెస్టిసైడ్స్, సీడ్స్ అధినేత సూరపనేని బాబూరావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

అది విత్తనమైనా...పురుగుమందైనా...నాణ్యత విషయంలో రాజీపడేదే లేదని శ్రీ హనుమాన్ పెస్టిసైడ్స్, సీడ్స్ అధినేత సూరపనేని బాబూరావు స్పష్టం చేశారు. తమ వద్ద అన్ని ప్రముఖ కంపెనీల పురుగుమందులు, విత్తనాలు లభిస్తున్నట్లు చెప్పారు. తాను వ్యాపారంలోకి ప్రవేశించి ఐదేళ్లయినా ఏరోజూ నాణ్యత విషయంలో కాంప్రమైజ్ అయింది లేదన్నారు. తన దుకాణానికి వచ్చిన రైతు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోవద్దనేదే తన ధ్యేయంగా చెప్పారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాశి, కావేరి, నూజివీడు వంటి ప్రముఖ కంపెనీల పత్తి విత్తనాలు, మిర్చిలో సెమినిస్ 2222, మైకో తేజా, స్పైసీ 678, రెడ్‌హార్ట్, మైకో యశస్వినీ వంటి ప్రఖ్యాత లిమిటెడ్ కంపెనీలను మాత్రమే తాము విక్రయిస్తున్నట్లు చెప్పారు. వరి ఫౌండేషన్ సీడ్ 10 కేజీల బ్యాగ్‌ను మాత్రమే విక్రయిస్తున్నామన్నారు. బేయర్, సింజన్టా, టాటా ర్యాలీస్, కోరమాండల్, బీఏఎస్ఎఫ్, డౌవ్, ఎఫ్ఎన్‌సీ ప్రఖ్యాత రకాల పెస్టిసైడ్స్ మాత్రమే విక్రయిస్తున్నామన్నారు. రైతులు బ్రాండెడ్ కంపెనీలు మాత్రమే కొనాలని సూచించారు. వేలం వెర్రిగా కొనొద్దన్నారు. అధీకృత వ్యాపారుల వద్దనే కొనాలని ప్రభుత్వ అధికారులు రైతుల్లో అవగాహన పెంపొందించాలని కోరారు.

జీవోటీ లేకుండా లావాదేవీలు..

ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోటీ టెర్మినేషన్ టెస్టు విషయంలో సరైన పరిశీలన లేకుండా పోయిందని బాబూరావు వాపోయారు. 60% పైగా ఉత్పత్తి సాధిస్తేనే జీవోటీ అప్రూవల్ ఇస్తారని, అటువంటి కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని సూచించారు. జీవోటీ లేని విత్తన కంపెనీలపై ప్రభుత్వం గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పత్తి విత్తన ప్యాకెట్లపై ఈ ఏడాది క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చారని, మిగతా విత్తనాల ప్యాకెట్లపైనా దీన్ని ఆచరణలో పెట్టాలని కోరారు. కొత్త లైసెన్స్ విధానంలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చినా షాపులు విచ్చలవిడిగా వెలుస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలంలో గ్రామాల్లోకి వెళ్లి కొందరు వ్యాపారులు చేస్తున్న సీడ్స్ దందాపై ప్రభుత్వం నిఘా పెట్టాలని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముందస్తు బుకింగ్ అనేది చట్ట విరుద్ధమని తెలిపారు. కొందరు వ్యాపారులు ఏజెంట్లను పెట్టుకుని డిసెంబర్ నెల నుంచి ఊళ్లలోకి వెళ్లి ప్యాకెట్‌కు రూ.50 చొప్పున బుక్ చేయిస్తున్నారని చెప్పారు. రూ.250కి ప్యాకెట్ చొప్పున కొని దాన్నే రూ.700కు పైగా విక్రయిస్తున్నారన్నారు. కొందరు లైసెన్స్‌డ్ డీలర్లు ఈ రకమైన దందాకు పాల్పడుతున్నా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుబట్టారు. విత్తన దందాపై నిఘా ఉండాలని కోరారు.

అన్నదాతకు అండగా శ్రీ శ్రీ సాయి బాలాజీ ట్రేడర్స్

- సంస్థ అధినేతలు బి.చందు లాల్, జాటోత్ నరేష్, దారావత్ కృష్ణ



నవతెలంగాణ-జూలూరుపాడు

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా దినదిన ప్రవర్ధమానమై ఎదుగుతున్న శ్రీ శ్రీ సాయి బాలాజీ ట్రేడర్స్ సంస్థ రైతుల నేస్తంగా విరాజిల్లుతోందని సంస్థ సంస్థ అధినేతలు బి.చందు లాల్, జాటోత్ నరేష్, దారావత్ కృష్ణ అన్నారు. వారు నవతెలంగాణతో మాట్లాడుతూ అనేక ఏండ్లుగా రైతులకు మెరుగైన సేవలందిస్తున్న శ్రీ శ్రీ సాయి బాలాజీ ట్రేడర్స్‌అన్ని విధాలుగా అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు రైతులకు అందిస్తున్నామన్నారు. ప్రస్తుత వానాకాలంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకే ఎరువులు, పురుగుమందులు వాడాలని కోరారు. నియంత్రిత సాగు పద్ధతిలో తెలంగాణ నిర్దేశించిన ప్రభుత్వం విధంగా డిమాండ్ ఉన్న పంటలనే సాగుచేయాలని కోరారు. నాణ్యమైన, అత్యుత్తమ దిగుబడులు సాధించేందుకు గాను కర్షకులు మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. రైతుల సంక్షేమం దేశ సౌభాగ్యానికి నిదర్శనమన్నారు. ఒక దేశాభివృద్ధిని రైతుల అభివృద్ధి లేకుండా లెక్కించలేమని వారు అభిప్రాయపడ్డారు. రైతులేనిదే, రాజ్యం లేదని వారు తెలిపారు.

నాణ్యతే ధ్యేయం

- లక్ష్మీవెంకటరమణ సీడ్స్ అధినేత ఏలూరి అశోక్



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి: నాణ్యతే ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు లక్ష్మీవెంకటరమణ సీడ్స్ అధినేత ఏలూరి అశోక్ తెలిపారు. రైతులు కోరిన విత్తనాలు ఇస్తున్నామని చెప్పారు. అందుకే చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా రైతులు తమ వద్దకు వస్తారని తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. తమ వద్ద అన్ని కంపెనీల నాణ్యమైన విత్తనాలతో పాటు పురుగుమందులు సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. విత్తనాలు అమ్మడంతోనే కాదు చివరి వరకు రైతుకు జవాబుదారీగా ఉండటం తమ ప్రత్యేకతగా చెప్పారు. విత్తనోత్పత్తులు వచ్చేంత వరకు బిల్లులు భద్రపరుచుకోవాలని సూచించారు. తామిచ్చిన విత్తనాలతో ఆశించిన దిగుబడులు సాధించిన రైతులు తిరిగి తమ దుకాణానికి వచ్చి హర్షం వెలిబుచ్చుతుండటం తమలో ఆనందం నింపుతుందన్నారు. అన్ని ప్రముఖ కంపెనీల విత్తనాలు తమ వద్ద లభిస్తున్నాయని తెలిపారు. హైబ్రిడ్ మిర్చి, పత్తి, వరి, మొక్కజన్న, సుబాబుల్, కూరగాయ విత్తనాలు తమ దుకాణంలో లభిస్తున్నట్లు చెప్పారు.

రైతుల బాగే లక్ష్యం

వెంకటరమణ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొ॥ నలజాల వీరభద్రం



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి: రైతుల శ్రేయస్సే లక్ష్యంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు వెంకటరమణ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొఫరేటర్ నలజాల వీరభద్రం తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు మాత్రమే విక్రయిస్తామని చెప్పారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మహికో, సెమినిస్, వ్యాగ్రోసీడ్స్, బయోసీడ్స్, యూఎస్ అగ్రీ సీడ్స్, బేయర్, లీడ్ బెటర్, రాశి నిర్మల్, మ్యాక్స్ సీడ్స్, అజిత్, నూజివీడు, యూపీఎల్ హైబెక్ సీడ్‌టెక్‌తో అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు తమ వద్ద లభిస్తాయన్నారు. విత్తనాలైనా..పురుగుమందులైనా నాణ్యమైన కంపెనీలు మాత్రమే విక్రయిస్తున్నామన్నారు. రైతులు ఆశించిన ప్రతి విత్తనాన్ని తెచ్చి ఇవ్వడం, వారు అడిగిన విత్తనాలే అమ్మడం తమ ప్రత్యేకతగా చెప్పుకొచ్చారు.

రైతు శ్రేయస్సు మిన్న

- భద్రాద్రి ఆగ్రోస్ ప్రై.లిమిటెడ్ ప్రొ॥ ఎన్.బాబూరావు



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి: రైతు శ్రేయస్సుకు తమవంతు తోడ్పాటునందిస్తున్నట్లు భద్రాద్రి ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రొఫరైటర్ ఎన్.బాబూరావు తెలిపారు. ముంబయి, హైదరాబాద్ ఏరియాస్ ఆగ్రో లిమిటెడ్ గా వ్యాపారలావాదేవీలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. నాణ్యమైన సీడ్స్‌కు పెట్టింది పేరుగా తమ సంస్థ నిలస్తుందన్నారు. లాభాల కన్నా రైతు శ్రేయస్సు మిన్నగా వ్యాపారం చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన దిగుబడులు సాధించి సంతృప్తిగా ఉన్నప్పుడే తమకు నిండైన సంతోషం అని తెలిపారు.

రైతుమిత్రులుగా ముందుకు

- రైతుమిత్ర ట్రేడింగ్ కంపెనీ అధినేత మద్దిని పురుషోత్తం



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి: నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తూ రైతుమిత్రులుగా ముందుకు సాగుతున్నట్లు రైతుమిత్ర ట్రేడింగ్ కంపెనీ అధినేత మద్దిని పురుషోత్తం తెలిపారు. తమ వద్ద అన్ని ప్రముఖ కంపెనీల విత్తనాలు లభిస్తాయన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రైతులు ఒకే రకం విత్తనాలు కాకుండా వేర్వేరు రకాలను నాటడం వల్ల ఒకటి దిగుబడి తగ్గినా మరొకటి ఆశించిన దిగబడిని ఇస్తుందన్నారు. కానీ కొందరు రైతులు మూసా పద్ధతిలో మొత్తం ఒకే రకం విత్తనాలు వేస్తూ ఒక్కోసారి నష్టపోతున్నట్లు తెలిపారు. తమ వద్ద లభించే పత్తి, మొక్కజన్న, మిర్చి ఏ విత్తనాలైనా తిరుగులేని దిగుబడినిస్తాయని చెప్పారు. రైతులు ఏ విత్తనాలు పడితే ఆ విత్తనాలు వేయొద్దని చెప్పారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు లైసెన్స్డ్ డీలర్ వద్దనే కొనుగోలు చేసి నాటాలన్నారు.

రైతుల క్షేమమే డీలర్ల లక్ష్యం

- కావ్య ఏజెన్సీస్ అధినేత జి.కేశవ్



నవతెలంగాణ-జూలూరుపాడు

రైతుల క్షేమమే డీలర్ల లక్ష్యం అని కావ్య ఏజెన్సీస్ అధినేత జి.కేశవ్ అన్నారు. శుక్రవారం ఆయన "నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. రుణాలు, ప్రోత్సాహకాలు అందించడంలోనూ రైతుల శ్రేయస్సుకు విఘాతం కలిగించేలా ఒక్కరూ వ్యవహరించొద్దని అన్నారు. మేలురకమైన కావేరి బీటీ పత్తి విత్తనాలను మాత్రమే తాము విక్రయిస్తామన్నారు. ఖమ్మంలో అనేక సంవత్సరాలుగా కావ్య ఏజెన్సీస్ నాణ్యమైన విత్తనాలు విక్రయిస్తూ రైతుల నమ్మకాన్ని చూరగొందన్నారు. గతేడాది పత్తి ధర ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది పత్తి సాగుపై రైతులు అధిక దృష్టి పెట్టారన్నారు. గతేడాది క్వింటాల్ పత్తి రూ.10వేల వరకు విక్రయించారని చెప్పారు. ఎరువులు, సస్యరక్షణ 'చర్యల విషయంలో రైతులు జాగ్రత్త వహిస్తే పత్తిలో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. గతేడాది ఉత్తమ దిగుబడి సాధించిన ఉమ్మడి జిల్లా దిగుబడులు బాగుంటాయని, అధిక దిగుబడి వస్తుందన్నారు. రైతులూ ఈ ఏడాది కూడా అంతే పట్టుదలతో ప్రభుత్వాలు రైతులకు తోడ్పడాలన్నారు. తాము సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక విత్తనాలు ఇచ్చే వరకే కానీ రైతుకు ప్రోత్సాహాలు పొందాలని ఆకాంక్షించారు. ఇచ్చి అధిక దిగుబడులు సాధించేలా చూడాల్సిన రైతులకు మేలురకమైన విత్తనాలను ఇవ్వడమే బాధ్యత అన్నారు. రైతుల కష్టాన్ని లక్ష్యంగా పెట్టుకుని వ్యాపారం నిర్వహిస్తున్నామని ప్రభుత్వాలు గుర్తించినప్పుడే వారికి మేలు అని తెలిపారు. సస్యరక్షణ చర్యలు బాగుంటే పంటలు జరుగుతుందన్నారు.

ఆయిల్‌పామ్‌కు అధిక ప్రోత్సాహం

- భారీ రాయితీలతో సాగువైపు మొగ్గు
- 80 నుంచి 100% వరకు సబ్సిడీ
- రైతుభూమి వద్దనే రిజిస్ట్రేషన్
- రెన్యూవల్ కాని మిర్చి నర్సరీలపై చర్యలు
- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి అనసూయ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించింది..ఈ నేపథ్యంలో భారీ రాయితీలు ఇచ్చి రైతులను సాగు దిశగా ప్రోత్సహిస్తోందని ఖమ్మం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి అనసూయ పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుదారులకు 80 నుంచి 100% వరకు రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. మొబైల్ యాప్‌తో అప్లై చేసుకుంటే రైతుల భూమివద్దనే జియోట్యాగింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ సైతం చేస్తామన్నారు. అలాగే లైసెన్స్ రెన్యూవల్ చేసుకొని మిర్చి నర్సరీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'నవతెలంగాణ'తో జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారి ప్రత్యేకంగా మాట్లాడారు...

ఆయిల్‌పామ్‌కు రాయితీలు...

నూనెగింజల కొరత దృష్ట్యా ఆయిల్‌పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి సారించింది. అనేక రాయితీలు కల్పిస్తుంది. ఆయిల్‌పామ్ తోటల నిర్వహణకు ఎకరానికి రూ.2,100 చొప్పున నాలుగేళ్లపాటు చెల్లిస్తుంది. ఇవికాక ఎకరానికి మరో రూ.2,100 చొప్పున అంతరపంటల సాగుకు రాయితీ కల్పించింది. ఇది కూడా నాలుగేళ్ల పాటు లభిస్తుంది. ఇక డ్రిప్ పరికరాలకు సైతం సబ్సిడీ ఇస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు 100%, ఐదు ఎకరాలలోపు బీసీ రైతులకు 90%, ఐదు ఎకరాలకు పైబడిన రైతులకు 80% చొప్పున సబ్సిడీలు ఇస్తుంది. మీసేవ ద్వారా ఈ డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలి.


మొక్కల కోసం...

జిల్లాలో 11,900 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. 1,953 ఎకరాలకు సరిపడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. దీనిలో గోద్రేజ్ కంపెనీ నుంచి 120 మంది రైతులకు 484 ఎకరాలకు, ఆయిల్‌ఫెడ్ తరపున 354 మంది రైతులకు 1469 ఎకరాలకు మొక్కల జారీకి అనుమతి లభించింది. ఒక్కో మొక్క విలువ రూ.193 కాగా దీనిలో రూ.173 ప్రభుత్వ వాటాగా చెల్లిస్తుంది. రైతు కేవలం రూ.20 చెల్లిస్తే సరిపోతుంది. ఎకరానికి 57 మొక్కలు వేసుకోవచ్చు. వీటిని త్రిభుజాకారం, చతురస్రాకారంలో వేయవచ్చు. తెలంగాణ ఆయిల్‌పామ్ మిషన్ కింద అత్యంత పారదర్శకంగా మొక్కల కేటాయింపులు చేస్తున్నాం. పామాయిల్ మొక్కల కోసం నేరుగా మొబైల్‌యాప్‌తో దరఖాస్తు చేసుకోవచ్చు. జియో ట్యాగింగ్ ద్వారా ఉద్యాన అధికారులు, కంపెనీ ప్రతినిధులు రైతుల వ్యవసాయ క్షేత్రంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారు. ఇది రైతుబంధుకు కూడా లింక్ అయ్యి ఉంటుంది.

పెంపు దిశగా మిర్చి సాగు...

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సకాలంలో పత్తి, వరి తదితర పంటలను రైతులు సాగు చేయలేకపోయారు. పైగా గతేడాది మిర్చి ధర కూడా ఆశాజనకంగా ఉంటంతో ఈ సంవత్సరం మిర్చి సాగు విస్తీర్ణం పెరగొచ్చని భావిస్తున్నాం. అంతకుముందు సంవత్సరం 1.03 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. తామరనల్లి కారణంగా రైతులు భారీగా నష్టపోవడంతో గతేడాది జిల్లాలో 60వేల ఎకరాల్లోనే ఈ పంట సాగైంది. ఈ ఏడాది 80వేల ఎకరాల వరకు సాగవుతుందని అంచనా వేస్తున్నాం. మిర్చి సాగులో గత కొంతకాలంగా నర్సరీల ఆవశ్యకత పెరుగుతుంది. నిబంధనల ప్రకారం ప్రతియేటా నర్సరీల లైసెన్స్‌ను రెన్యూవల్ చేసుకోవాలి. మొత్తం జిల్లాలో గతేడాది 194 నర్సరీలు ఉండగా ఈ ఏడాది కేవలం 58 మాత్రమే రెన్యూవల్ అయ్యాయి. మిగిలిన నర్సరీల నిర్వాహకులు రెన్యూవల్ చేసుకోకుండా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం.

జిల్లా ఉద్యానశాఖలో కొంతమేర సిబ్బంది కొరత ఉన్నా...విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తున్నాం. ఖమ్మం అర్బన్ హెచ్‌వోగా మీనాక్షి, పాలేరుకు అపర్ణ, మధిర, పెనుబల్లి, తల్లాడకు జి.నగేష్, వైరాతో పాటు సత్తుపల్లి, వేంసూరు హెచ్‌వోగా ఎ.వేణు పనిచేస్తున్నారు.


www.praja.khammam@gmail.com
అనుదినం...జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం 17, జూలై 2023

అధ్యయనంతోనే సమాజంలో దుష్పరిణామాలను రూపుమాపారు

నవ తెలంగాణ-పెనుబల్లి

సంఘ సంస్కర్తలు అనేక మత గ్రంథాలు అధ్యయనం చేయడం ద్వారానే సమాజంలో దుష్పరిణా మాలను రూపుమాప గలిగారని ఎకనామిక్ సెల్ జిల్లా బాధ్యులు రఫీ అన్నారు. ఆదివారం పెనుబల్లి సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా రామ్మోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి అనేకమంది సంఘ సంస్కర్తలు హిందూ మతం పేరుతో సమాజాన్ని పట్టిపీడిస్తున్న బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి చర్యలను రూపుమాపేందుకు మత గ్రంథాలను అధ్యయనం చేసి నాటి పాలకులతో పోరాడి చట్టాలను సాధించి సమాజంలో అస్పృశ్యతను నివారించగలిగారని పేర్కొన్నారు. దేశంలో మతం పేరుతో పాలకులు అంటగాగుతూ ప్రజలను విభజించి పాలిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశశాంతి సౌభ్రాతృత్వాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రజల సమస్యలకు పరిష్కారం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని బారుగూడెం గ్రామంలో ఆదివారం రాయల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని తెలిపారు.

పొలం కౌలు విషయంపై ఇరువర్గాల రైతుల మధ్య ఘర్షణ

ఒకరికి తీవ్ర గాయాలు - ఇరువర్గాలు ఫిర్యాదులు

నవతెలంగాణ - బోనకల్

పొలం కౌలు విషయంపై ఇరు వర్గాల రైతుల మధ్య ఆదివారం ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ తెలిపారు. ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన వట్టికుండ నాగేశ్వరరావు అనే రైతు అదే గ్రామానికి చెందిన వట్టికుండ అప్పారావుకి ఈఏడాది తన ఎకరం పొలం కౌలికి ఇచ్చాడు. దీంతో అప్పారావు ఆదివారం పొలంలో పనిచేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన వట్టి కుండ జగన్ మోహన్‌రావు ఆయన కుమారుడు కార్తీక్ పొలం వద్దకు వెళ్లారు. ఈ పొలం గతంలో నాకు కౌలుకు ఇచ్చాడని, నీవు పొలంలో పనిచేయటానికి వీలులేదని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో అప్పారావుపై జగన్ మోహన్ రావు, కార్తీక్ కర్రలతో దాడులకు పాల్పడ్డారు. దీంతో అప్పారావుకి తీవ్ర గాయాలయ్యాయి. ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నీట్‌లో సీటు సాధించిన గోవిందాపురం ఎల్ విద్యార్థిని

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన డాక్టర్ కొమ్ము జాల్ అభిజిత్ దేవ్, రాణి దంపతుల కుమార్తె కొమ్ము నేన్విత సేన్ జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఆల్ ఇండియాలో 44 ర్యాంకును సాధించింది. నేన్విత సేన్ కరీంనగర్‌లోని గురుకుల ప్రతిభా కాలేజ్‌లో ఇంటర్ విద్యను అభ్యసించింది. ప్రభుత్వం ఇటీవల జేఈఈ మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలలో అల్ ఇండియా స్థాయిలో 4040 ర్యాంక్‌ను సాధించింది. ఈ ర్యాంకు ద్వారా జోసా కౌన్సిలింగ్ లో ఎన్ఐటీ రాయిపూర్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బీటెక్ లో సీట్ సాధించింది. కొమ్ము నేన్విత సేన్ నీట్‌లో సీటు సాధించడం పట్ల నానమ్మ తాతయ్య మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, పెద్ద నర్సయ్య, కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ఎంపీపీ కంకణాల సౌభాగ్యం లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్ర రావు, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, గోవిందాపురం ఎల్ గ్రామ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య సిపిఎం నాయకులు కళ్యాణపు శ్రీనివాసరావు, ఏడునూతల లక్ష్మణరావు, కోటయ్య గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

పొంగులేటి నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రె స్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్ర చార కమిటీ కో చైర్మన్ గా నియమించటం పట్ల ఆదివా రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నాయకులు కే క్ కట్ చేసి స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం పరిచారు .మండల కేంద్ర మైన ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, అంకశాల శ్రీనివాసరావు, బండారు నరసింహారావు, శీలం నర్సిరెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, ముల్లంగి గాబ్రియల్, ఎర్రమల వెంకటరెడ్డి, బూసుపల్లి వెంకటరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

10 కేజీల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్, కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా 10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం-వన్ ఎక్సైజ్ సీఐ కె.రాజు తెలిపారు. ఒరిస్సాలోని మల్కాన్గిరి జిల్లా బెజగుడాకు చెందిన గణేశ్ కబాసి అనే వ్యక్తి హైదరాబాద్‌కు 10 కేజీల ఎండు గంజాయిని తరలించడానికి కొత్త బస్టాండు సమీపంలోకి వచ్చి అనుమానాస్పదంగా తిరుగుచుండగా అప్రమత్తమైన ఎక్సైజ్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద గల బ్యాగ్‌లో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం-వన్ ఎక్సైజ్ సీఐ కె. రాజు తెలిపారు. గంజాయి కేజీ కి 2500ల చొప్పున కొనుగోలు చేసి వివిధ మార్గాల ద్వారా ఖమ్మం చేరుకొని ఇక్కడనుండి బస్సు ద్వారా హైదరాబాద్ చేసుకోవాలని ప్రణాళిక వేసుకున్నాడు. ఇతను గత కొన్ని రోజులుగా గంజాయిని ఈ విధంగా తరలిస్తు అక్కడ కేజి 15వేల చొప్పున అమ్ముతున్నారని విచారణలో తేలిందని తెలిపారు. ఈ తనిఖీలో ఎస్సై షేక్ రబ్బానీ , సిబ్బంది రవి, శశి కాంత్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, లలిత, రమ, మారేశ్వరరావు పాల్గొన్నారు.


ముస్లిం తెగల సంఘం జిల్లా సమావేశం

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం ఖమ్మం జిల్లా ముఖ్య సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్ హాజరై సంఘం సభ్యులకు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఖాదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్తఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ జాంగిర్,కోశాధికారి ఇమామ్, వైస్ ప్రెసిడెంట్ నాగుల్ మీరా, జాయింట్ సెక్రెటరీ షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు జయప్రదం చేయండి...

నవతెలంగాణ-కూసుమంచి



మండలంలోని మల్లేపల్లి గ్రామంలోని బికేఆర్ ఫంక్షన్ హాల్లో సోమ, మంగళవారం జరిగే తెలంగాణ రైతు సంఘం శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని యడవెల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్, మండల రైతు సంఘం నాయకులు యడవెల్లి రమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం గురుమూర్తి, రైతు సంఘం మండల కార్యదర్శి గంగాధర్, రైతు సంఘం మండల నాయకులు వెన్ను ఉపేందర్, చీర్ల రాధాకృష్ణ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

నవ తెలంగాణ - బోనకల్

కష్టపడి చదువుకుంటున్న పేద విద్యార్థికి టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ మండల పరిధిలోని కలకోట గ్రామానికి చెందిన బలుగూరి బుచ్చిబాబు కుమారుడు బలుగూరి సుధీర్‌కు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కేంద్రీయ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హియరింగ్ ఇనిస్ట్యూట్ హైదరాబాదులో (ఎన్ఐహెచ్‌హెచ్)లో సుధీర్‌కు సీటు వచ్చింది. ఎంతో మంది పేద విద్యార్థులకు గత 40 సంవత్సరాలుగా చదువులకు సహకరిస్తూ తన మంచితనాన్ని చాటుతున్న పైడిపల్లి కిషోర్ కుమార్ రెండు సంవత్సరాలకు అయ్యే ఖర్చును భరించడానికి ముందుకు వచ్చి ఈ సంవత్సరం ఫీజును విద్యార్థి సుధీర్‌కు అందజేశారు.

బీసీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న లక్ష రూపాయల రుణాన్ని వెంటనే అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శీను డిమాండ్ చేశారు. ఆదివారం దమ్మాయిగూడెం గ్రామంలో పార్టీ జోనల్ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీను హాజరై మాట్లాడుతూ బిసి చేతివృత్తుదారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి లక్ష రూపాయల రుణాన్ని అందిస్తామని తెలిపింది అన్నారు. దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా రుణాన్ని మాత్రం అందించలేదని లబ్ధిదారులకు చెక్కుల అందిస్తామన్న కార్యక్రమాన్ని సైతం వాయిదా వేశారని మండిపడ్డారు. దరఖాస్తు చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే బీసీ రుణాలు శాంక్షన్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు, కోటయ్య, లింగయ్య పార్టీ జోనల్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు రెండు చోట్లకు

బదిలీ



- చర్చనీయాంశంగా నీటిపారుదలశాఖ డీఈఈ ట్రాన్స్‌ఫర్
- ఉదయం బోనకల్‌కు...సాయంత్రానికి వెంకటాపురం
- సంచలనంగా మారిన ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్డర్స్
- ఆకస్మిక బదిలీ వెనుక అంతుపట్టని మతలబు ఏమిటో..?

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా నీటిపారుదలశాఖలో తాజాగా చోటుచేసుకున్న ఓ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బదిలీ చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం ఇరిగేషన్ డివిజన్-1 (పాలేరు సర్కిల్) పరిధిలోని ఖమ్మం రూరల్ డీఈఈగా పనిచేస్తున్న గొర్తి వెంకటశాస్త్రిని ట్రాన్స్‌ఫర్ చేస్తూ నేరుగా సంబంధిత శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ (అడ్మిన్) అనిల్‌కుమార్ నుంచి ఈ నెల 4వ తేదీన ఉత్తర్వులు వెలువడటం సంచలనంగా మారింది. సాధారణంగా సంబంధిత శాఖలో అధికారుల బదిలీ ఆర్డర్స్ నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నుంచి రావాల్సి ఉండగా డీఈఈ వెంకటశాస్త్రి విషయంలో దీనికి భిన్నంగా ఈఐసీ నుంచి రావడంపై సంబంధిత శాఖలో చర్చ మొదలైంది. ఈఐసీకి సైతం బదిలీ చేసే అధికారం ఉన్నా ఆయన పై అధికారి నీటిపారుదలశాఖ సెక్రటరీ రజత్‌కుమార్‌కు తెలియపర్చాల్సి ఉంటుంది. వెంకటశాస్త్రి విషయంలో అలా జరిగిందో లేదో తెలియదు కానీ ఒకేరోజు రెండు చోట్లకు బదిలీ చేస్తూ ఆర్డర్స్ రావడం మరో చర్చకు దారితీసింది.

చర్చనీయాంశంగా బదిలీ ఆర్డర్స్..

ఇరిగేషన్ సబ్ డివిజన్ నంబర్-1, ఖమ్మం (పాలేరు) సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న డీఈఈ గొర్తి వెంకటశాస్త్రి (ఎంప్లాయి ఐడీ నం.1636005)ని ఇరిగేషన్ సర్కిల్-6 మధిర పరిధిలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ నంబర్-3 బోనకల్‌కు బదిలీ చేస్తూ ఈనెల 4వ తేదీన ఈఐసీ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన స్థానంలో పాలేరు సర్కిల్ పరిధిలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ నంబర్-4 నేలకొండపల్లిలో పనిచేస్తున్న ఎస్.మన్మథరావుకు పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ నియమించారు. తిరిగి అదే రోజు జూలై 4వ తేదీనే డీఈఈ వెంకటశాస్త్రిని ఇరిగేషన్ సబ్ డివిజన్ నంబర్ -2, వెంకటాపురం ఇరిగేషన్ డివిజన్ నంబర్-2 ఆకులవారి ఘనపురం సర్కిల్, ములుగుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడటం నీటిపారుదలశాఖలో సంచలనంగా మారింది. కారణం తెలియకుండా...కనీసం ఖమ్మం ఇరిగేషన్ సీఈ శంకర్‌నాయక్‌కి కూడా సమాచారం ఉందో లేదో తెలియని స్థితిలో డీఈఈని ఆకస్మికంగా బదిలీ చేయడం వెనుక ఆంతర్యమేమిటో అంతుచిక్కడం లేదని నీటిపారుదల శాఖ సిబ్బంది చర్చించు కుంటున్నారు. బదిలీ వెనుక మర్మమేమిటో తెలియని స్థితిలో సదరు డీఈఈ తీవ్ర ఆవేదనతో సెలవులో ఉన్నట్లు తెలుస్తోంది. అస్సలు ఒకేరోజు రెండు ఆర్డర్స్ ఇవ్వడం...అది కూడా ఈఐసీ నుంచి వెలువడటం అనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది.



ఖాళీలున్నా బదిలీ ఎందుకు?

నీటిపారుదల శాఖ డీఈఈలను రాష్ట్రంలో ఎక్కడికైనా బదిలీ చేసే అధికారం ఆ శాఖ కార్యదర్శికి ఉంది. కానీ రాష్ట్రంలో ఇరిగేషన్ అధికారుల బదిలీలు లేని సమయంలో ఖమ్మం రూరల్ డీఈఈని ఆకస్మికంగా బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. అది కూడా ఒకేరోజు రెండు చోట్లకు బదిలీ చేయడం... దూరప్రాంతానికి పంపుతూ రెండో ఆర్డర్ రావడం...జిల్లాలో డీఈఈ, డీఈఈ (టెక్నికల్) పోస్టులు ఒకటి, రెండు ఖాళీలు ఉన్నా వెంకటశాస్త్రిని ఉన్నపళంగా బదిలీ చేయడం...ఆయన స్థానంలో నియమించిన డీఈఈకి అదనపు బాధ్యతలు ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే నుంచి అభ్యంతరాలు, అవినీతి ఆరోపణలు, ప్రజల నుంచి భారీగా ఫిర్యాదులు రావడం వంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే సాధారణంగా నీటిపారుదలశాఖలో బదిలీలు చేస్తుంటారు. మరి శాస్త్రి విషయంలో ఏమి జరిగిందనేది తెలియాల్సి ఉంది.

పరిశోధనల వైపు మత్తు వైద్యులు దృష్టి సారించాలి

అనస్తీషియాలజిస్టు ముగింపు సదస్సులో వక్తలు

నవతెలంగాణ- ఖమ్మం



వైద్య రంగంలో నిత్యం ప్రతి విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న మత్తు వైద్యులు పరిశోధనల వైపు దృష్టి సారించి భవిష్యత్తులో వచ్చే పలు వ్యాధులకు వైద్యం అందించే విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని మమత ఆసుపత్రిలోని డెంటల్ కళాశాల ప్రాంగణంలో పువ్వాడ ఆడిటోరియంలో అనస్తీషియాలజిస్టు ఎనిమిదవ రాష్ట్ర స్థాయి ముగింపు కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. వైద్య రంగంలో మత్తు వైద్యుల పాత్ర మరువలేనిదన్నారు. వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్యాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో వచ్చే మరిన్ని వ్యాధులకు వైద్యం ఎలా అందించాలో ముందస్తు తమ ఆలోచనలకు అనుగుణంగా నూతన పరిశోధనల వైపు దృష్టి సారించి వాటిని అందిపుచ్చుకోవడంతో పాటు రోగులకు వైద్యాన్ని అందించి ప్రాణదాతలు కావాలన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలజిస్టు సదస్సు ఖమ్మంలోని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కేంద్రంగా చేసుకుని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ముగింపును పురస్కరించుకుని అతిథులను మెమోంటోలతో సత్కరించారు. ఐఎస్ఏ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బాగం కిషన్‌రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన 800 మంది వైద్యులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో అనేక అంశాలపై చర్చాగోష్ఠి, సెమినార్లు నిర్వహించి భవిష్యత్తులో మత్తు వైద్యులు ఇతర వైద్యుల వలే వైద్య సేవలు ఎలా అందించాలి అనే అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికను సైతం రూపొందించి వాటికి అనుగుణంగా మత్తు వైద్యులు పనిచేసే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఎస్ఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ సుక్మిందరిత్ సింగ్ ఆట్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్.రత్నాకర్, డాక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి సెక్రటరీ డాక్టర్ టి.సురేష్ చైర్మన్ రవి, ఎం.వెంకటేశ్వరరావు, మమత ఆసుపత్రి ప్రిన్సిపాల్ అనిల్కుమార్, ఐఎస్ఏ సభ్యులు చింతల కిషన్, పంకజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సేవలోనే నిజమైన సంతృప్తి

- గురుజ్యోతి అధ్యక్షులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి

నవతెలంగాణ-సత్తుపల్లి

నిరుపేదలకు సేవచేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని గురుజ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోని 25 మంది నిరుపేదలకు తన సొంత ఖర్చులతో సుబ్బారెడ్డి దుప్పట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇతరులకు సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుజ్యోతి వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్, సంఘ బాధ్యులు దారా ఏసురత్నం, ఏఎస్ ప్రకాశ్‌రావు, మధుసూదనరాజు, రమణమూర్తి, కంభంపాటి కాంతారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.



చట్టం ఎవరు చుట్టమూ కాదు : ఎమ్మెల్సీ తాత మధు

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండలంలోని పిండిప్రోలు గ్రామంలో తాత మనోజ్ అనే యువకుడు చేతిలో గాయపడ్డ దళిత వృద్ధుడు పగిడిపల్లి బాబును ఎంఎల్‌సీ తాతా మధు పరామర్శించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, తప్పు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని ఆయన అన్నారు. గ్రామంలో ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమన్నారు. పిండిప్రోలు గ్రామం అంటేనే చైతన్యవంతమైన ఊరని, ఈ ఊర్లో ఇలా జరగటం ఇదే మొదటిసారి అని అన్నారు. బాబును పరామర్శించిన వారిలో తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణు, వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పరికపెళ్లి చంద్రశేఖర్, నాయకులు పసలాది ముత్తయ్య, రేపాకుల రవి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటనపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో కొండాపురం గ్రామానికి చెందిన మల్లయ్య(50) కొన్ని రోజులుగా మద్యానికి బానిసైయ్యాడు.నిత్యం మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో ఘర్షణ పడుతుండేవాడు.కుటుంబ సభ్యులు మందలించినా మల్లయ్య ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు.మద్యం తాగి మనస్తాపం చెంది ఈనెల 15వ తేదీన తమ పత్తి చేనులో కలుపుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. సంఘటనపై మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐవెంకటకృష్ణ తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యే సండ్రకు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి మండలంలో పలు గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు పరిష్కారం కాలేదని, మీరైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను కోరారు. ఆదివారం శ్రీనివాస్ ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. తుంబూరులో సర్వే నెం 34లో క్వారీ ప్రాంతం మినహా సుమారుగా 25 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని సర్వే జరిపించి పేదల ఇండ్ల స్థలాలకు పంచాలన్నారు. అలాగే గంగారం, రామగోవిందాపురం, సదాశివునిపాలెం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్లులేని పేదలకు స్థలాలు కేటాయించాలన్నారు. మూడేండ్ల క్రితం ప్రారంభించిన గౌరిగూడెం డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. గంగారంలో కృష్ణుడి గుడినుంచి పాత ఎస్సీ కాలనీ వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని అనేక దళిత, గిరిజన గ్రామాల కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, వర్షాలు పడే సమయాల్లో మురుగు కాలువల్లో నీరు ఇండ్లలోకి వచ్చి ఆయా కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రకాశ్‌నగర్ కాలనీలో ఓ వ్యక్తి ఆయన ఇంటిముందు మట్టిపోయడం వల్ల బజారులోని నీరంతా ఇండ్లలోకి వస్తోందన్నారు. ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మీరు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ పథకం కింద జమానాలో కట్టిన ఇండ్లన్నీ శిథిలమై ఆవాస యోగ్యంగా లేవని, వాటిస్థానే గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. గంగారం సెంటర్‌లో పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టరును ఏర్పాటు చేయాలన్నారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే సండ్రకు శ్రీనివాస్ వినతిపత్రం అందించారు.



కేసీఆర్ నినాదం 3పంటలు...కాంగ్రెస్ విధానం 3గంటలు

- 10రోజుల పాటు గ్రామగ్రామాన ఎండగడదాం
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- 1000 ఫెక్సీల ముద్రించి ఆవిష్కరించిన సండ్ర

నవతెలంగాణ-సత్తుపల్లి

కేసీఆర్ నినాదం 3గంటలని, కాంగ్రెస్ విధానం 3గంటలంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను 10రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన ఎండగట్టాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 10రోజుల పాటు ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కుటిలత్వాన్ని తేల్చే నిరసన కార్యక్రమాల్లో 1000 ఫెక్సీలను ముద్రించి వాటిని ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సండ్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన 10రోజుల నిరసన కార్యక్రమాల పిలుపు మేరకు నియోజకవర్గమంతా కాంగ్రెస్ కుట్రను రైతులకు అర్థమయ్యేలా కార్యక్రమాలు చేపడదామన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచనలు ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు పడిన కష్టాలు కళ్లకు కట్టే విధంగా ఉన్న ఫొటోలతో ముద్రించిన 1000 ఫ్లెక్సీలను గ్రామగ్రామాన ప్రదర్శిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని రైతు వేదికల వద్ద 10రోజుల పాటు రైతులతో సభలు, సమావేశాలను నిర్వహిస్తామన్నారు. అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో ప్రధాన కూడళ్లలో హోర్డింగులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణలు చెప్పాలనే డిమాండ్‌తో తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల పార్టీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం


నగరంలోని శాంతినగర్ స్కూల్, ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల(1976-85) పూర్వ విద్యార్థుల సమావేశం కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధ్యక్షతన ఖానాపురం రోడ్‌లోని కొలిపాక ఫంక్షన్‌హాలులో ఆదివారం నిర్వహించారు. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ వారు, ఉద్యోగ బాధ్యతల్లో ఉన్న వారు, రిటైర్డ్ ఎంప్లాయిస్ తో పాటు .విదేశాల్లో నివాసం కలిగిన వారు సుమారు 400 ల మంది హాజరయ్యారు. 40 యేళ్ల అనంతరం వృద్ధాప్య దశలో జరిగిన ఈ కలయిక సందర్భంగా ఒకరినొకరు పలకరింపులు, చదువుకొనే రోజుల్లోనీ విషయాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు మెగా కలయిక కార్యక్రమం వీలును బట్టి ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ మొదటి వారంలో ఏఎస్ఆర్ కళాశాల అవరణలో నిర్వహించాలని నిర్ణయం చేశారు. పూర్వ విద్యార్థులలో పేద వారుగా ఉండి ఇబ్బందులు పడుతున్న కుటుంబాల వారికి సంఘం నుండి ఆర్థిక చేయూత కూడా ఇవ్వాలని నిర్ణయం చేశారు. ఇప్పటి వరకు 900ల మంది పూర్వ విద్యార్థులు తమ వివరాలు ఇచ్చారు అని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్‌కే తాఫీక్, ఎండీ ఖలిగ్, గిరి, బి. బిష్మి నాయక్, టీచర్ గౌస్, మల్లయ్య, అమంచి సురేష్, ఎస్‌కే గౌస్ పాషా, శనగపాటి మురళికృష్ణ, కొలిపాక గంగాధర్, కార్పొరేటర్ ఎస్‌కే మక్బూల్, కమర్తపు ప్రసాద్, పోలా శ్రీనివాసరావు, న్యాయవాది వంజాకుల లక్ష్మి నారాయణ, డాక్టర్ పులిపాటి ప్రసాద్, జిల్లా రాంమూర్తి, జర్నలిస్ట్ భూపాల్, వెంకటరెడ్డి, రెజొనెన్స్ డైరెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా మండెపూడి

నవతెలంగాణ-కారేపల్లి

తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా కారేపల్లి మండలం టీడీపీ సీనియర్ నాయకులు మండెపూడి శ్రీనివాసరావు నియమితులైనారు. దీనికి సంబంధించి రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నుండి ఉత్తర్వులు అందుకున్నారు. శ్రీనివాసరావును జిల్లా అధికారప్రతినిధిగా నియామకం పట్ల మండల టీడీపీలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం 17, జులై 2023
2



రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలోని తండా నుంచి ఉబ్బలగుట్ట మీదుగా ముదిగొండకు వెళ్లే రోడ్డుకు ఆదివారం గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రూ.5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. హైదరాబాద్ నగరంలోని సత్యవతి రాథోడ్ క్యాంప్ ఆఫీసులో తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య, సిపిఎం నాయకులు కలిసి తమ గ్రామంలోని తండా నుంచి ముదిగొండ వెళ్లే రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా సత్యవతి రాథోడ్ వెంటనే స్పందించి రోడ్డుకు అయ్యే ఖర్చు 5 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. త్వరలోనే ఈ రోడ్డు శంకుస్థాపనకు తాను వస్తానని మంత్రి సత్యవతి తెలిపారు.



కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు, జాలారు సంగయ్య, షేక్ రంజాన్, బోడపట్ల రాజేందర్, దరిపల్లి కోటయ్య, వెంకన్న, వెంకట్రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పద్మశ్రీ వనజీవి రామయ్య కుమారుడు మృతి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య కుమారుడు సైదులు (48) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని ఖమ్మం నగరపాలకసంస్థ మేయర్ నీరజ, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పాలేరు మాజీ సర్పంచ్ మాధవిరెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి, సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి తమ సానుభూతి తెలిపారు. వనజీవి రామయ్యకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.సైదులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

దోపిడీ లేని నవసమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

-నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ

నవతెలంగాణ-కొణిజర్ల

దోపిడీ లేని నవససమాజం నిర్మించడమే కమ్యూనిస్టు పార్టీల లక్ష్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ అన్నారు. మండల పరిధిలోని తీగల బంజర గ్రామంలో రెండవ రోజు జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యతిథి హాజరై ఆమె మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన జరగాలంటే కులనిర్మూలన జరగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిజెపి పరిపాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం



చేశారు. పార్లమెంట్ లో మహిళల రక్షణ కోరకు కట్టుదిట్టమైన చట్టాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివాసించే మధ్యతరగతి, పేదప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్యాస్, టమోటా, పచ్చిమిర్చి ఇతర కూరగాయల ధరలు పెట్రోల్, డీజిల్ ధరలను మించిపోవడంతో పౌష్టికాహారం తినలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా గ్యాస్ సబ్సిడీ డబ్బులు ఖాతాల్లో జమ కావడం లేదని, గ్యాస్ సబ్సిడీ డబ్బులు కూడా బిజెపి ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలపై నిరంతరం ఉద్యమాలు ఆందోళనలు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ఐక్యంగా కలిసి పనిచేయాలన్నారు. భవిష్యత్ ఎర్రజెండాలదేనని ఎవరూ నిరుత్సాహ పడవద్దని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల నాయకులు ప్రజలను ఉద్యమాలలో బాగస్వాములను చేయలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు చింతపల్లి ప్రసాద్, యరమల మాధవరెడ్డి, మంగా చెన్నారావు, ధానయ్య గోపయ్య, కనపర్తి గిరి, మహమ్మద్, పగిడిపల్లి కాటయ్య, ఆలీ, హరిచంద్, చింతనిప్పు చలపతిరావు, సరోజని పాల్గొన్నారు.

నిజాయితీ గల కమ్యూనిస్టు గునగంటి అప్పయ్య

నవతెలంగాణ-కొణిజర్ల

నిజాయితీ గల కమ్యూనిస్టు గునగంటి అప్పయ్య అని పలు పార్టీల నాయకులు అన్నారు. మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన అప్పయ్య ఇటివల అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు ఆదివారం ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమం సందర్భంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గునగంటి అప్పయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని అయిలయ్యలు మాట్లాడుతూ తనికెళ్ల సొసైటీ చైర్మన్‌గా గ్రామ ఉప సర్పంచ్‌గా ఉన్న సమయంలో రైతులకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండేవారన్నారు. అదే విధంగా గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంలో గునగంటి అప్పయ్య చేసిన పోరాటాలు ఉద్యమాలు మరువలేనివన్నారు. గునగంటి అప్పయ్య ఆశయ సాధన కోసం నేటితరం నాయకులు కార్యకర్తలు పాటుపడాలన్నారు. ఈ



కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ షాభిర్ పాషా, సీపీఐ, సీపీఎం నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, దొండపాటి రమేష్, యర్రా బాబు, పోటు కళావతి, ఏపూరి లతాదేవి, అన్నవరపు సత్యనారాయణ, కొక్కేరేటి పుల్లయ్య, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, తాళ్లపల్లి క్రిష్ణ, కొప్పుల క్రిష్ణయ్య, మోత్కూరి వెంకటేశ్వరావు, దారాగాని రాములు, యూటిఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, అన్నారాపు వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు విజయ, ఇందిరా జ్యోతి, అప్పయ్య, కుమారుడు గునగంటి లక్ష్మీ నారాయణ (సొసైటీ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ) కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పొట్లపల్లి శేషగిరి, బాణోత్ విజయబాయి కోసూరి శ్రీనివాస్‌రావు తాళ్లపల్లి సాయి తదితరులు పాల్గొని అప్పయ్య కు నివాళులర్పించారు.

ప్రజా సేవలో బోడేపూడి కళానిలయం

-సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు చీకటి భారవి.

- బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం

8వ వార్షికోత్సవం

నవతెలంగాణ-వైరాటౌన్

గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెల మూడోవ ఆదివారం క్రమం తప్పకుండా వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజా సేవలో బోడేపూడి కళానిలయం సంస్థ ఆదర్శ కృషి చేస్తుందని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన వైద్య శిబిరం ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బొంతు రాంబాబు, డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ కరోనా లాంటి విపత్తులు సంభవించినప్పుడు కూడా వైద్య శిబిరం వాలంటీర్లు విరామం లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. వేలాది మంది ప్రజలకు ఎనిమిది సంవత్సరాలుగా షుగర్, బీపీ, గ్యాస్,



కొలెస్ట్రాల్ తదితర వ్యాధులకు ప్రతి నేల వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు, ఉచిత డాక్టర్ సలహాలు అందించడంతో పాటు వివిధ సందర్భాలలో ఉచిత కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు పైన డాక్టర్లు సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. వైరా వైద్య శిబిరం స్ఫూర్తితో ఖమ్మం జిల్లాలో ఐదు కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలు అందించడానికి బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మల్లెంపాటి ప్రసాద రావు, గుడిమెట్ల మోహన్‌రావు, మాదినేని రజినీ, కంభంపాటి సత్య నారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, శీలం నారాయణ రెడ్డి, రెగళ్ళ తిరుమలరావు, యనమద్ది రామకృష్ణ, మాదినేని ఉదయ్, యరమల కోటిరెడ్డి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ - బోనకల్

బంచరాయి భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సంతకాల సేకరణ చేశారు. అనేక ఏళ్ల నుంచి గిరిజనులు, దళితులు సాగు చేసుకుంటున్న బంచరాయి భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలను ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ పేదలు తిరుగుతూనే ఉన్నారని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు తెలిపారు. బంచరాయి భూములకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు వర్తింపచేయాలని కోరారు. పాలకులు పేద ప్రజలు జానడు భూమి అడిగితే ఇవ్వటం లేదని అదే పెట్టుబడిదారులకు వందలాది ఎకరాలను మాత్రం కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వ భూములను, పంచరాయి భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన, దళితులకు మాత్రం ఈ ప్రభుత్వం హక్కు కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు



లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మాన్య నాయక్, బాణోతు సరిరాములు, పాల్గొన్నారు.


అపరిచితవ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండండి

మహిళను మోసగించిన నిందితుల అరెస్టు

కల్లూరు ఏసీపీ రామాంజనేయులు

నవతెలంగాణ- కల్లూరు

బంగారానికి మెరుగు పెడతామని చెప్పి మహిళను మోసగించిన ఇద్దరు వ్యక్తుల్ని ఫిర్యాదు అందిన 24 గంటల్లోపే పట్టుకున్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఏసిపి రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల 10వ, తేదినా ఉదయం 11 గంటలకు పట్టణంలో గల శాంతినగర్ కాలనీకి చెందిన ఖమ్మంపాటి రమాదేవి ఇంటికి బీకో కుమార్, చోటు కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమెతో బంగారు ఆభరణాలకు మెరుగు పెడతామని, వారు అనడంతో ఆమె మెడలో ఉన్న బంగారపు పుస్తెలు తాడును వారి చేతికి ఇచ్చింది. బంగారుపుస్తెల తాడుకు మెరుగు పెట్టినట్లు వారు నటించి, ఒక గిన్నెలో లిక్విడ్ వేసి ఆ వేసిన లిక్విడ్ వేడి చేసి అందులో ఆ పుస్తెల తాడును కొంతవరకు కరిగించి దానికి పసుపు పూసి గంట వరకు ఆ లిక్విడ్‌లో వేసిన బంగారు పుస్తెల తాడును తీయకూడదని, వారు ఆమెతో చెప్పగా, ఒకవేళ మీరు ఆ తాడు తీస్తే వెంటనే ఇన్ఫెక్షన్ వస్తుందని, ఆ బంగారు తాడును ఒక పేపర్లో పెట్టి ఆమెకు తిరిగి ఇచ్చారని బాధితురాలు తెలిపినట్లు ఏసీపీ తెలిపారు. ఆమె తర్వాత ఆ బంగారు తాడును చూసుకొనగా, ఆమె బంగారు పుస్తెలు అసలు బరువు 40 గ్రాములు ఉండవలసింది తీరా దాని బరువు వచ్చేసి 14 గ్రాములకు తరిగిపోయిందని ఆమె వాపోయారు. ఈ విషయంపై వెను వెంటనే కల్లూరు పోలీస్ స్టేషన్లో అమె ఫిర్యాదు చేయగా ఎస్సై పూదరి రఘు తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మండల పరిధిలోని లింగాల గ్రామ సమీపంలో ఆ వ్యక్తుల వారి పేర్లు బికో కుమార్ చోటు కుమార్‌గా తెలిసిందని, వారిది బీహార్ రాష్ట్రంగా వారు తెలిపారు. ఆ లిక్విడ్‌లో బంగారం కరిగించి తిరిగి బీహార్‌కు వెళ్లి ఆ ద్రావణాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ, అట్టి వచ్చిన సొమ్మును జల్సాలుగా ఉపయోగించి జీవనం కొనసాగిస్తూ ఉంటారని ఏసీపీ తెలిపారు. బీకో కుమార్‌పై గతంలో కైకలూరు రూరల్ పోలీస్‌స్టేషన్లో 2020 సంవత్సరంలో ఒక కేసు నమోదు అయినట్లుగా, ఇతర కేసులు కూడా ఉన్నట్లు విచారంలో వెల్లడైందని ఏసీపీ తెలిపారు. చోటు కుమార్‌పై 2019వ సంవత్సరంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రెండు



కేసులు నమోదైనట్లు అందులో భాగంగా ఇతనిపై ఇతర కేసులు నమోదైనట్లు ఏసీపీ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఇరువురిని అదుపులోకి తీసుకొని యు బై ఎస్ 420, ఆర్ బై డబ్ల్యు ఐ.పి.సి సెక్షన్ ప్రకారం కేసు వీరి ఇరువురిపై నమోదు చేయటం జరిగిందని ఏసిపి తెలిపారు. విలేకరుల సమావేశంలో సిఐ హనూక్, ఎస్సై పూదరి రఘు, ఏఎస్ఐ పుల్లారావు, కానిస్టేబుల్స్ సుందరం, నరసింహారావు, అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వం

ఎమ్మెల్యే రాములనాయక్, ఎంఎల్‌సీ తాతా మధు

నవతెలంగాణ-వైరా

రైతు బంధు, రైతు భీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు వంటి పథకాలతో తెలంగాణలో కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కా రైతుల పార్టీగా దేశ వ్యాపిత ఖ్యాతి పొందిందని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, ఎమ్మెల్సీ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్‌రావు ఉద్ఘాటించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సీ మధు మాట్లాడుతూ రైతు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, వైరా ఎంపీపీ వేల్పుల పావని, జడ్‌పిటిసి నంబూరి కనకదుర్గ, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, ఏనుకూరు మండల నాయకులు సెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మేడా ధర్మారావు, దిశా జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, నాయకులు మచ్చా బుజ్జి, పసుపులేటి మోహన్‌రావు, కొణిజర్ల జడ్‌పిటిసి పోట్ల కవిత, జూలూరుపాడు ఎంపీపీ, జడ్‌పిటిసి, కారేపల్లి మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, చిరంజీవి మునిసిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



డిపో ఉద్యోగుల ఆర్థిక సహకారం స్ఫూర్తిదాయకం

ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు

నవతెలంగాణ- ఖమ్మం

అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి దేవమణి పిల్లల కోసం ఖమ్మం డిపో ఉద్యోగులు ఆదర్శవంతమైన, స్ఫూర్తిదాయకమైన ఆర్థిక సహకారం చేశారని, అందుకు కారకులైన వారందరినీ ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు అభినందించారు. ఆదివారం ఖమ్మంలోని ఖమ్మం బస్‌డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం డిపో ఉద్యోగులందరి సహకారంతో జమ చేసిన రూ.లక్షను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దేవమణి కుమార్తె పేరు మీద ఫిక్సుడ్ చేసి అందుకు సంబంధించిన డిపాజిట్ బాండ్‌ను దేవమణి కుమారుడు ప్రణవ తేజ్, కుమార్తె అశ్వితలకు ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ఉద్యోగుల అందరి సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, డ్యూటీ చార్ట్ కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, కండక్టర్ డ్యూటీ బుకింగ్ ఎడిసి జేవిలు, డ్రైవర్స్ డ్యూటీ బుకింగ్ ఎడిసి మూర్తి, ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఉషా, ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డు సభ్యుడు దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఆర్టీసి కార్మిక నాయకులు పాల్గొన్నారు.



20న ఎస్‌పిడి ఆఫీస్ ముట్టడి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గాభవాని

నవ తెలంగాణ - బోనకల్

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేయాలని ఈ నెల 20వ తేదీన జరిగే చలో ఎస్‌పిడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గా భవాని ఉపాధ్యాయలకు పిలుపునిచ్చారు. బోనకల్ మండల కేంద్రములో కేజీబీవీ ఉపాధ్యాయుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కనీస వేతనం కేజీబీవి ఉపాధ్యాయులకు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పిఆర్‌సి కమిటీ సూచించిన విధంగా సంవత్సరానికి రూ.1000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని, కేర్ టేకర్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. పని భారాన్ని తగ్గించాలని, కాంటాక్ట్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను సంవత్సరాల తరబడి రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదన్నారు. అందువలనే తాము పోరాట బాట పట్టామని స్పష్టం చేశారు. పోరాడితే తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రభుత్వ రంగంలో విద్యారంగం ఎంతో ప్రాముఖ్యతమైందని అటువంటి రంగాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా నాయకులు సద్ద బాబు, మండల అధ్యక్షులు భూపతి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గూగులోతు రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు రాణి, కెజిబివి యస్‌ఓ బుడిపాటి కమలవాహిని, శైలజ, వసుంధర, కవిత, రత్నమాల, లావణ్య, మండల కమిటీ సభ్యులు ఎంసిఆర్ చంద్ర ప్రసాద్, కంభం రమేష్, పసుపులేటి నరసింహారావు, పి.గోపాల్‌రావు, చిన్న రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు ప్రభుత్వమే శిక్షణ ఇవ్వాలి

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

నవతెలంగాణ - బోనకల్

జీవో 428ని సవరించి ఆర్ఎంపీలకు ప్రభుత్వమే శిక్షణ ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రుద్రగాని ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రైతు వేదిక నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై జిల్లాస్థాయిలో ఆర్ఎంపీలకు ఆదివారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు ఆ సంఘం మండల అధ్యక్షుడు యంగల గౌతం అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ఎంపీ డబ్ల్యూ టీఎస్ రాష్ట్ర కన్వీనర్ రుద్రగాని ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని కొండలరావు, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఐఎంఏ, ఎచ్ఆర్డిఏ సంస్థలు ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వద్దని ప్రభుత్వానికి సూచించడం పట్ల తీవ్రంగా ఖండించారు. అర్హులైన ఆర్ఎంపీలకు దళిత బంధు, బిసిబంధు లాంటి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, 50 సంవత్సరాలు దాటిన ఆర్ఎంపీ వైద్యులకు నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో జె డి మూర్తి, షేక్ హస్సన్, ఎస్ వి రామారావు, జిల్లా ప్రచార కార్యదర్శి గండారపు రామారావు, కొంగర గోపి పాల్గొన్నారు.

18న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- బోనకల్

బోనకల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ తెలిపారు. ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘ అధ్యక్షులు తదితరులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. మండల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఖమ్మం

పాత పెన్షన్ సాధన రథయాత్రకు తమ సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని పిఆర్‌టి జిల్లా అధ్యక్షుడు మోతుకూరి మధు తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, టిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్ర కంటి శశిధర్, నాయకులు పి.రామగోపి, ఉపేందర్, కాళీదాస్, షరీఫ్, రమణ, నాగేశ్వరరావు, సుభాన్ పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకులు బాలకోటి మృతి

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డాణపు బాల కోటి (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.



మృతదేహాన్ని ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతదేహంపై టిడిపి జెండాను కప్పారు. ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లంకొండ అప్పయ్య స్మారక స్థూపం వద్ద కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మామిళ్ళ నర్సింహారావు, మాజీ సర్పంచ్ కల్యాణపు వెంకటేశ్వరరావు, మామిళ్ళ కోటేశ్వరరావు, మామిళ్ళ వెంకట్నారాయణ, వివిధ పార్టీ నాయకులు కల్యాణపు నాగేశ్వరరావు, సర్పంచ్ ఉమ్మినేని బాబు, తమ్మారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ లక్ష్య సాధనగా ఉద్యమించాలి

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని మూడవ డివిజన్ బల్లెపల్లి పరిధిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర పిలుపు మేరకు పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన సమావేశంలో నిర్వహించారు. మున్నూరు కాపులకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపులు సీఎం కేసీఆర్‌కు సమస్య చేరేలా వినతి పత్రాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కోరేం ఉప్పలయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పెరిగిన కూరగాయల ధరలపై ఐద్వా నిరసన

నవతెలంగాణ-ముదిగొండ

పెరిగిన కూరగాయల ధరలను నిరసిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో ముదిగొండ సెంటర్లో కూరగాయలతో ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందకుండా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు, కూరగాయలు ధరలు విచ్చలవిడిగా పెరిగాయన్నారు. కూరగాయల ధరలను నియంత్రించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శి మందరపు పద్మ, పయ్యావుల ప్రభావతి, మండల కమిటీ సభ్యులు కోలేటి అరుణ, రేణుక, రోజా, లక్ష్మి, లలిత, సైదమ్మ, రాధ, నాగమణి, వెంకటరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం...జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.praja.khammam@gmail.com
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 17, జులై 2023

ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

నవతెలంగాణ-పాల్వంచ

17వ తేదీ సోమవారం బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు కాబట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డీఆర్‌ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లేనందున ప్రజలు కలెక్టరేట్‌కు రావొద్దని ఆయన సూచించారు.



జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : పాయం

- గ్రామ పంచాయతీ కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-బూర్గంపాడు

తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నియోజక వర్గం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. రూ.9వేల జీతంతో జీవితం సాగిస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టసభల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజా ప్రతినిధుల జీతభత్యాలు పెంచుకుంటున్న ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే పంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. గత 11 రోజులుగా సమ్మె చేస్తుంటే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేకు మిమ్మల్ని పట్టించుకునే సమయం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. అదే విధంగా నియోజకవర్గ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ, దనసరి సూర్య, కాటిబోయిన నాగేశ్వర రావు, కణితి కృష్ణ, బర్ల నాగమణి, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, ఐఎన్టీయుసి నాయ కులు మారం వెంకటేశ్వరరెడ్డి, వెంకటనారాయణ, శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పాతిరెడ్డి వెంకటేశ్వ రెడ్డి, ఉపసర్పంచులు లక్ష్మీనారయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల దీక్షకు ఐఎఫ్‌టీయూ ఆర్థిక సహకారం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలనీ, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, పాఠశాలలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సమ్మె శిబిరంను ఐఎఫ్‌టీయూ భద్రాచలం డివిజన్ నాయకులు కొండా చరణ్, దాసరి సాయన్న సందర్శించి, డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్లు చేస్తున్న 11వ రోజు సమ్మెకు మద్దతుగా ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొని సమ్మె కొనసాగింపుకు ఆర్థిక సహకారం అందించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా చరణ్, సాయిలు మాట్లాడుతూ....పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమన్ బేసిక్‌ను రూ.19,000లు వేతనంగా చెల్లించాలని, ఆ లోపు జీవో నెం.600 ప్రకారం స్వీపర్లకు రూ.15,600లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500లు నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు.

8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మికచట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కన్వీనర్ కణితి భాను ప్రకాష్, ఇఫ్ట్ చర్ల మండల నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇత్తడి కుందులు అందజేత

నవతెలంగాణ-దుమ్ముగూడెం



నడికుడి మహంకాళి చాముండేశ్వరి దేవాలయానికి భద్రాచలం వాస్తవ్యులు స్థపతి వెంకటరమణ మూర్తి కుమార్తె దంపతులు అంకాల గోవిందరావు శారద దంపతులు ఆదివారం అమ్మవారి దేవాలయానికి ఇత్తడి కుందులు అందజేశారు ఈ కార్యక్రమంలో రమణ మూర్తి దంపతులు, వారి కుమార్తె అల్లుడు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరిందల యశ్వంత్ శర్మ, హేమంత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బోనమెత్తి నృత్యం చేసిన తాటి


నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

అషాడ మాసంలో అడబిడ్డలతో కలిసి అన్నపురెడ్డిపల్లి గ్రామంలో గల అంకమ్మ తల్లి ఆలయం దగ్గరకు కొలటాలతో సాంప్రదాయ నృత్యాలతో అశ్వారావుపేట నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు బోనమెత్తుకొని బోనాల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన మండలంలో బోనాల పండుగ ఎంతో ఉత్సహంగా ఆడబిడ్డలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అంకమ్మ తల్లి ఆలయ కమిటీ వారు ఎంతో కష్టపడి ఆలయ అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు. అనంతరం చిన్నారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. క్రీడలు వలన మానసికంగా శారీరకంగా ఎంతో ఉత్సహంగా ఉంటారన్నారు. అదేవిధంగా క్రీడల్లో నైపుణ్యత సాధించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని యువకులకు చూసించారు. ఈ కార్యక్రమంలో వనమా గాంధీ, చెరుకూరి రవి, చల్లా రమేష్, పెద్దారాపు నాగరాజు, రాంబాబు, భీముడు, అసరుద్దిన్, మహిళలు పాల్గొన్నారు.

మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా
- ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-పాల్వంచ



రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు పొందడానికి ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతీ నియోజక వర్గానికి వంద చొప్పున 5 నియోజక వర్గాల్లో ఐదు వందల కుట్టు మిషన్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు చేయడానికి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలని, ఒక వేళ తెల్ల రేషన్ కార్డు లేని వారు గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షల ఆదాయ ధృవీకరణపత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంల ద్వారా పొంది యుండి, 21 నుండి 55 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన మహిళలు తమ ఆధార్ కార్డ్, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, తెల్ల రేషన్ కార్డు, కనీసం అయిదో తరగతి పాసైన సర్టిఫికెట్ ఉండి అదే విధంగా టైలరింగ్ నందు శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాలకై కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం నందు సంప్రదించాలని సూచించారు. ఒంటరి, వితంతు, విడాకులు పొందిన నిరుపేద మహిళలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తారని తెలిపారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

సింగరేణి సంస్థలో ఎలక్ట్రీషియన్ పోస్ట్‌ల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఎలక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరీ-1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 79 ఖాళీలకు గాను అర్హులయిన 159 అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేశారు. 144 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ మేయిన్ గేట్ వద్ద నోటీస్ బోర్డులో పొందపరడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరీశీలనలో జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య, జీఎం విజిలెన్స్ (ఈఅండ్ఎం) కె.ప్రసాద రావు, చీఫ్ సెక్యూరిటీ సిహెచ్. శశిధర రాజు, డిజిఎం పర్సనల్ ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాల రావు, డివైపిఎం.నాగేశ్వర రావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ

- మొక్కుబడిగా విద్యార్థులకు పాఠాలు
- విద్యార్థుల భవిష్యత్తు పాలిట శాపాలు
- పది సార్వత్రిక పరీక్షలలో మాస్ కాపీయింగ్ ఆనవాయితీ
- జిల్లా విద్యా శాఖాధికారి దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి/గుండాల



ప్రభుత్వ పాఠశాలలో చదువులు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు అని 'బడిబాట' కార్యక్రమంలో చెబుతున్నటువంటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల పిల్లలు ఏ పాఠశాలలో చదివిస్తున్నారని ఉమ్మడి ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లోని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువులు విద్యార్థుల పాలిట శాపాలుగా మారుతాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఉన్నత విద్యాధికారుల పర్యవేక్షణ లోపంతో రెండు మండలాల్లో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతుందని పలువురి నోట అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గత 20, 30 సంవత్సరాల క్రితం అర కొర వసతులతో విద్యావ్యవస్థలో క్రమశిక్షణ విలువలతో కూడినటువంటి విద్యా వ్యవస్థ ఉండేది, నేడు ప్రభుత్వం మన ఊరు-మనబడి కార్యక్రమంతో పాఠశాలలను హంగు ఆర్భాటాలతో కార్పొరేట్ స్థాయిలో తీర్చి దిద్దుతున్నటువంటి నేపథ్యంలో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా మారి, ఎన్ని ఆర్భాటాలు చేసినా నాణ్యమైన విద్యను అందించడంలో ఇప్పుడు ఉన్నటువంటి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు విఫలమవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

జ్ఞానాన్ని ప్రసాదించండి మహాప్రభూ అన్నా కూడా పెడచెవిన పెట్టే పరిస్థితులు నేటి విద్యా వ్యవస్థలో నెలకొని ఉన్నాయి. పిల్లలకు విద్యను అందించడంలో ఉంచాల్సిన శ్రద్ధ కంటే వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధికై ప్రైవేట్ కార్యాల్లో ఎక్కువ శ్రద్ధ చూపడంలో కొందరు ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారని బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. దేశంలో పార్టీలు ఎన్ని ఉన్నాయో ఉపాధ్యాయ సంఘాలు అంతకంటే ఎక్కువే ఉన్నాయని, వాటి వల్ల పరోక్షంగా పిల్లల చదువులపై పెను ప్రభావం చూపుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు కలత చెందుతున్నారు. ఒకవక్క ప్రభుత్వ ఉద్యోగం రాక నిరుద్యోగులు అనేక మంది ఉన్నత చదువులు చదివి సైతం కూలీనాలీ చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగం కోసం పరీక్షల రాయడానికి పరితపిస్తుంటే! మరోపక్క ఉద్యోగాలు సంపాదించిన ఉపాధ్యాయులు గౌరవప్రదమైన వృత్తిలో ఉండి కూడా విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించడంలో నిర్లక్ష్యం, కాలయాపన చేస్తూ, సంఘాల మీటింగ్ల పేరిట సెలవు పెట్టి, కొన్ని పాఠశాలల్లో టీచర్లు అనుమతి, సెలవు చీటీ సైతం లేకుండా వెళ్లిన రోజులు కాలగర్భంలో కలిసిపోయాయి(ఉన్నాయి). ఈ వైనంతో కొందరు టీచర్లు ఉపాధ్యాయ ఉద్యమాలు చేస్తూ రాజకీయ నాయకులకే ఆదర్శంగా నిలుస్తున్నారనే మండల వాసుల వాదనలో అతిశయోక్తి లేదు. ఎలాగో పది సార్వత్రిక పరీక్షలలు చూచి రాతలు జరుగుతాయనే నమ్మకంతో కొందరు ఉపాధ్యాయులు మొక్కుబడిగా విద్యార్థులకు పాఠాలు చెప్పడం జరుగుతోంది. టీచర్లు బాగానే చెప్పారు? విద్యార్థులు బాగానే చదివారు? కాకపోతే పాస్ మార్కులకు దగ్గరగా ఉన్న పిల్లలను పాస్ చేసేందుకు చూసి రాపిస్తున్నామని సదరు ప్రధానోపాధ్యాయులు చెప్పి, పదవ తరగతి సార్వత్రిక పరీక్షలు రాగానే మాస్ కాపీయింగ్ తెరలేపి ప్రతీ ఏడాది విద్యార్థుల దగ్గర అక్రమంగా తలకు సుమారు రూ.1000కి పైగానే వసూళ్లకు పాల్పడి మాస్ కాపీలను విజయవంతం (రెండు సార్లు కరోనా కాలం తప్ప) చేస్తున్నారు.

ఈ తతంగం మండలంలో పదో తరగతి పరీక్షల సెంటర్ ఏర్పడిన ఏడాది నుంచి గత ఎస్.ఎస్.సీ వరకు ఆనవాయితీగా స్థానిక తల్లిదండ్రుల పిల్లలు పాస్ అవ్వాలనే బలహీనత, పది పరీక్షల సెంటర్ మండలం నుంచి పోవద్దనే సదుద్దేశంతో నాయకుల అండ వెరసి ఉపాధ్యాయులు ఎస్.ఎస్.సీ మాస్ కాపీయింగ్ జయప్రదం చేస్తున్నారు. పరీక్షల సమయంలో స్పెషల్ స్కాడ్ వచ్చిన రోజున చిట్టీలకు ఆస్కారం లేకుంటే చివరికి బిట్ పేపర్ ఐనా సదరు మెరిట్ విద్యార్థులు, ఇన్విజిలేటర్‌తో చెప్పించడం కొనసాగుతోంది. బిట్ పేపర్ సైతం చెప్పడం వీలులేనప్పుడు సప్లిమెంటరీ ఉందని విద్యార్థులకు భరోసా ఇవ్వడం తప్పా, పిల్లలకు 9 నెలలు మంచిగా పాఠాలు చెప్పి, పరీక్షలు చూడకుండా రాసి పాసయ్యేలా చేయాల్సిన బాధ్యతను గుర్తించే గురువులు రెండు మండలాల్లో వేళ్లమీద లెక్కేసుకునే పరిస్థితికి విద్యా వ్యవస్థ దిగజారింది. ఇలా చేయడం సరికాదని అడిగిన వారికి విద్యార్థుల భవిష్యత్తును ముందు ఉంచుతున్నారే తప్ప, ఇందులో సైతం వారి స్వప్రయోజనాలు, పేరు ప్రతిష్టల కోసం తాపత్రయం అనేది నిగూఢ రహస్యం మాత్రం ఒప్పుకోరు. పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తే ఉన్నత అధికారుల ప్రశంసలు, ప్రభుత్వ నజరానాలు అనివార్యం. విద్యార్థులకు పదోతరగతి చూసి రాపించడంతో 9 నెలలు ఏం పాఠాలు చెప్పారని మండల, జిల్లా అధికారుల, తల్లిదండ్రుల ప్రశ్నలకు తావు లేకుండా పోతుంది. చూసి రాపించినా మీ పిల్లలు పాస్ కాలేదని తల్లిదండ్రులకు చెప్పిన ఉపాధ్యాయుల వైనాలు ఉన్నాయి. చేసే తప్పుడు పనిని ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి ఉపాధ్యాయులకు వచ్చిందంటే మండలంలో ఎస్.ఎస్.సీ పరీక్షల నిర్వహణ ఎలా సాగుదుందో అధికారులు, ప్రభుత్వం ఊహించాల్సిందే. ఇదిలా ఉంటే ఈ మాస్ కాపీయింగ్ ఆనవాయితీ వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల ప్రతిభ మరుగున పడటం, ర్యాంకులు సాధించే క్రమంలో లెక్కలు తారుమారు అవడానికి ఆస్కారం ఉంది. దాంతో మెరిట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించక పోగా వారి భవితవ్యాన్ని మార్చే పదో తరగతి విద్యను, ఉచితంగా ఉన్నత విద్యకు ప్రభుత్వం కల్పించే అరుదైన అవకాశాన్ని ఉపాధ్యాయులే పోగొడుతున్నారనేది నగ్న సత్యమని పలువురు స్థానిక విద్యా వంతులు ఖండిస్తున్నారు. దీనిపై ఉమ్మడి మండలంలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ మాస్ కాపీయింగ్‌కు ఎక్కడా లేని ప్రభుత్వ ఆదేశాలు మరి ఆ సాంప్రదాయం ఆళ్ళపల్లి, గుండాలలో సాగడంపై దృష్టి సారించాలని స్థానిక పలువురు మెరిట్ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ అక్రమ వసూళ్ల చేసి, మాస్ కాపీయింగ్‌కు తోడ్పడుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపించి, గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థను చక్కదిద్దాలని ఉమ్మడి ఆళ్ళపల్లి గుండాల మండలాల్లో ఆయా పాఠశాలల్లో మెరిట్ ర్యాంక్ సాధించే విద్యార్థుల తల్లిదండ్రులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

ఇదే విషయమై వివరణకు ఆళ్ళపల్లి, గుండాల మండలాల ఇంచార్జీ విద్యాశాఖాధికారి పి.కృష్ణయ్యను ఆళ్ళపల్లి నవతెలంగాణ ప్రతినిధి చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.



24 ఏరియాలో నీళ్ళ గోస...

- పట్టించుకోని సింగరేణి అధికారులు

నవతెలంగాణ-ఇల్లందు



వర్షాకాలంలోనూ కార్మిక కుటుంబాలకు నీళ్ళ గోస తప్పడంలేదు. గత వారం రోజుల నుంచి కార్మిక వాడల్లో నీళ్ల రాగా ఇబ్బందులు పడుతున్నారు. నీళ్ళు లేనిదే ఏ పని చేయలేము. తాగడానికి, స్నానం, బట్టలు ఉతకడానికి, ఇతరత్రా అనేక పనులకు నీటి అవసరం ఉంది. చుట్టాలు వస్తే మరీ ఇబ్బంది. తాగడానికి నీళ్ల లేక మినరల్ డబ్బాలు కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. ఏరియా వాసులందరూ సంబంధించిన అధికారులతో మాట్లాడితే గత వారం రోజుల నుంచి నీళ్ల రాకపోయినా కనీసం కార్మిక వాడల్లో వాటర్ ట్యాంకులతో సప్లై చేయడం లేదన్నారు. అధికారులకు మాత్రం నీళ్ల సరఫరా చేస్తున్నారు. ఎందుకంటే వాళ్ల అధికారులు కదా కార్మిక వాడలతో వాళ్లకేం పని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కార్మిక వాడల్లో నీళ్ల అందేలా చేస్తారని కోరుకుంటు కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.

శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వనమా

నవతెలంగాణ-కొత్తగూడెం





కొత్తగూడెం మున్సిపాల్‌పరిధి, బూడిది గడ్డలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ప్రతి ఆషాఢమాసం అమ్మవారికి బోనాలు ఎత్తి, పూజలు చేసి, తీర్థ, ప్రసాదాలను అందజేస్తారు. ఆదివారం ఉదయం చండి హెూమం నిర్వహించారు. బూడిద గడ్డలోని శ్రీశ్రీశ్రీ అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ అమ్మవారి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని అని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, కాళీ ఉపాసకులు నరేంద్రభవానీ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, కౌన్సిలర్లు అంబుల వేణు, విజయ్, సత్యనారాయణ చారి, కో-ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దీవెనలతో సుభిక్షంగా ఉండాలి : టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ పోచమ్మ తల్లి దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కోరారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ పోచమ్మ తల్లి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు కాంగ్రెస్‌ను అధికారంలోకి ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, చిమట నాగేశ్వరరావు, విజయ్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి

నవతెలంగాణ భద్రాచలం రూరల్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం సమ్మెను విరమింప చేయకపోతే ఈనెల 18వ తారీఖున శాసన సభ్యుల ఇండ్లను ముట్టడిస్తామని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి హెచ్చరించారు. ఆదివారం నాడు భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన 11వ రోజు సమ్మె శిబిరాన్ని బ్రహ్మాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బ్రహ్మాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాల పేరుతో వందల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఉత్సవాలు జరిపించారని అదే తెలంగాణ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు జీతాలు పెంచడానికి మాత్రం ప్రభుత్వ పెద్దలకు చేతులు రావటం లేదని విమర్శించారు. గత పది రోజుల నుండి పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ప్రభావంతో పట్టణంలో పారిశుద్ధ్యం పెరిగిపోయి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చి సమ్మెను విరివింప చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఈనెల 18వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి శాసనసభ్యుల ఇండ్లను గ్రామపంచాయతీ కార్మికులు వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, సంతోష్ కుమార్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి, కృష్ణార్జునురావు, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయానికి విరాళం

- రూ.11,116 అందజేసిన ప్రొఫెసర్ దంపతులు

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబా వారికి ఆలయ కమిటీ వారు నిర్మించ తలపెట్టిన స్వర్ణ సింహాసనానికి పాల్వంచ డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న భద్రాచలం పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పారెల్లి శ్రీనివాస్ దంపతులు రూ.11,116 విరాళంగా అందించారు. ఆలయ కమిటీ సభ్యులు కుంచాల రమేష్ బాబు, శ్రీనివాస్ దంపతులను శాలువాతో సన్మానించి బాబా వారి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాబా వారికి బంగారు పూతతో కూడిన స్వర్ణ సింహాసనాన్ని చేయించాలని ఆలయ కమిటీ నిర్ణయించడం గొప్ప మహాకార్యమని అభివర్ణించారు. అంతటి మహాకార్యంలో తన కుటుంబం కూడా భాగస్వాములు అవుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. సాయిబాబా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సతీమణి సునీత, కుమారుడు, కుమార్తె తేజ స్వరూప్, భవ్య శ్రీ, గౌతమ్ సాయి పాల్గొన్నారు.

పోరాట ఫలితమే వేతనం పెంపు

- సీఐటీయూ నాయకురాలు నాగ దుర్గ

నవతెలంగాణ-అశ్వారావుపేట




మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.2 వేల వేతనం సీఐటీయూ పోరాట ఫలితమేనని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు నాగ దుర్గ అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ మండల కమిటీ సమావేశం నన్ని అధ్యక్షతన ఆదివారం స్థానిక ప్రజాసంఘాలు కార్యాలయం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాఠశాలలో పేద విద్యార్థులకు వంట చేసి పెట్టే వంట కార్మికులు చాలీచాలని వేతనాలతో వంట నిర్వహణ చేపట్టడం జరిగిందని అన్నారు. వీరికి కనీస వేతనం చెల్లించాలని మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్లు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సిఐటియు ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తమ సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు వినతులు ఎన్ని చేసినప్పటికీ ప్రభుత్వం చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ఉందని, వంట కార్మికులు అందరిని ఐక్య పరిచి దశలవారీగా ఆందోళన సమ్మెలు నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించిందని అన్నారు. 16 నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు, రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, యామిని, కనకమ్మ, భాగ్యలత, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెల్త్ సూపర్వైజర్ మృతి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి (గుండాల)



అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సూపర్వైజర్ మృతి చెందిన సంఘటన గుండాల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గుండాల గ్రామానికి చెందిన జావాజి సుధాకర్ (50) హెల్త్ సూపర్వైజర్‌గా ఇల్లందు డివిజన్ పరిధిలో పలు ఆసుపత్రుల్లో సూపర్వైజర్‌గా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. ఏడాదిన్నర క్రితం పెద్దపల్లి జిల్లా ఓదెల ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆయన అనారోగ్యానికి గురి కావడంతో సెలవు పెట్టుకుని ఇంటికి వచ్చారు. అనంతరం ఆయన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వెళ్లి, వస్తూ ఇంటి వద్ద ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. దాంతో కుటుంబ సభ్యులు, విషయం తెలుసుకున్న సమీప బంధువులు కన్నీళ్ల పర్యంతం అయ్యారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు కలరు. మండలంలో స్నేహశీలిగా సుపరిచితులైన సుధాకర్ మృతదేహాన్ని చూసేందుకు తండోపతండాలుగా తరలివచ్చారు.

అనుదినం_జనస్వరం
www.praja.khammam@gmail.com

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 17 జులై 2023



జెన్కో స్పోర్ట్స్ కౌన్సిల్‌కు నిధులు పెంచండి

- టీఎస్ జెన్కో సిఎండి ప్రభాకర్ రావును కోరిన స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ-పాల్వంచ

తెలంగాణ రాష్ట్ర జెన్కో స్పోర్ట్స్ కౌన్సిల్‌కు 2023-2024 సంవత్సరాలకి జరుగు క్రీడలకు ప్రాధాన్యతను ఇచ్చి అధిక నిధులు కేటాయించాలని టీఎస్ జెన్కో స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ మేరకు విద్యుత్ సౌదాలో టీఎస్ జెన్కో చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవరపల్లి ప్రభాకర్ రావు కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో వ్యాయామశాలకు క్యాసిన పరికరంలో కేటాయించాలని కోరారు. దీంతో స్పందించిన సీఎండి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2023-2024 సంవత్సరంలో జరుగు క్యాలెండర్ గురించి వివిధ హైడ్రల్ స్టేషన్ నుంచి ధర్మస్థల నుంచి వచ్చిన స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్స్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేచర్ ఎస్.అశోక్ కుమార్, డిప్యూటీ సెక్రటరీ స్పోర్ట్స్ ఎస్ లోహిత్ ఆనంద్, కేటీపీఎస్ 5, 6, 7 బిటిపిఎస్ గేమ్స్ సెక్రెటరీ వై.వెంకటేశ్వర్లు, పి.వీరస్వామి, వైటిఎంకే రాజు, ఎస్ఎల్‌కే ప్రసాద్, కే.నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్

నవతెలంగాణ-బూర్గంపాడు

మైనార్టీ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండల పరిధిలోని పలు ఏరియాలో ఉన్న మసీదులను ఆయన సందర్శించారు. అనంతరం మసీదులలో స్థానిక ముస్లిం మైనార్టీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివి ధంగా మైనార్టీల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసఫ్, సాబీర్ పాషా, ఖాదర్ గురు మహమ్మద్, సుభాని భాయ్, ఖాదర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-దుమ్ముగూడెం

సీఐ దోమల రమేష్ ఆదేశాల మేరకు భైరాగులపాడు వద్ద శనివారం రాత్రి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎస్సై పి.కేశవరావు పట్టుకున్నారు. అక్రమానికి పాల్పడిన ప్రగళ్లపల్లికు చెందిన నల్లగొర్ల నాగరాజుతో సహా బియ్యం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీటి విలువ రూ.24 వేలుగా ఉంటుందని సివిల్ సప్లై ఆర్ఐ శ్రీరామ్ నిర్ధారించారు. అతనిపై 6ఏ కేస్ నమోదు చేశారు.



కుటుంబ సభ్యులకు ఉచిత బీమా చెక్కును అందజేసిన జీఎం

నవతెలంగాణ-ఇల్లందు

ఇటీవల ఎస్అండ్‌పీసీలో పనిచేస్తున్న ఉద్యోగి కొప్పుల నగేష్ ప్రమాదవశాత్తు మరణించడం వలన వారి కుటుంబ సభ్యులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించే బీమా చెక్కును ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఈ సందర్భంగా ఇండియా ద్వారా కార్పొరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమాను బ్యాంకు వారు ఇచ్చే విధంగా ఒప్పందం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు ఖాతాను కార్పొరేట్ సాలరీ ఎకౌంటుగా మార్చుకోవాలని, బ్యాంకు అందిస్తున్న ప్రయోజనాలు పొందాలని తెలిపారు. తదుపరి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్, ప్రధాన్ ఎస్‌బిఐ అందిస్తున్న జనరల్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్లు, ఇన్సూరెన్స్, కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్, మ్యూచువల్ ఫండ్స్, ఇతర పథకాలు, ప్రయోజనాలపై ఉద్యోగులకు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్‌వోటు జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్ రావు, డిజియం(ఫైనాన్స్) వెంకట రామచంద్ర, అధికారులు అంజి రెడ్డి, నాగేశ్వరరావు, ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథం ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి

- 11వ రోజు జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఇల్లందు

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె ఆదివారానికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎండీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్దకు సీపీఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, కాంగ్రెస్ నాయకులు గోచికొండ సత్యనారాయణ, ప్రజా లేబర్ పార్టీ అధ్యక్షులు న్యాయవాది బట్టు శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరివింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించేంతవరకు కార్మికులు ఐక్యంగా సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు, జిల్లా జేఏసీ కో-కన్వీనర్ జటంగి వెంకన్న నాయకులు రామిశెట్టి నరసింహారావు, జి.వి సత్యనారాయణ, ఝాన్సీ, నాగరాజు, ఎలక రాధాకృష్ణ, ఆర్కే, కారంగుల కిరణ్, లక్ష్మణ్, ఎగ్గి విజయ్ కుమార్, సుమలత, పొందెం శ్రీను, తాండ్ర కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా



నవతెలంగాణ-కొత్తగూడెం

కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. మున్సిపల్ పరిధిలోని బూదిదగడ్డ ఏరియాలో శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాష మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరూ సంతోషంగా చేసుకునే పండుగను ప్రజలందరూ కలిసి కట్టుగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణచారి, స్థానికులు పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ల శ్రమతో చెలగాటం ఆడొద్దు

రెండవ రోజుకి చేరిన అద్దె బస్సు కార్మికుల సమ్మె

- జీతాలు పెంచే వరకూ సమ్మె : సీఐటీయూ



నవతెలంగాణ-కొత్తగూడెం

బస్సు డ్రైవర్‌ల శ్రమతో చెలగాటం సరికాదని, జీతాలు పెంచే వరకు అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ హెచ్చరించారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో అద్దె బస్సుల కార్మికుల సమ్మె రెండవ రోజు చేరుకుంది. కార్మికుల హక్కుల కోసం, జీతాల పెంపు కోసం, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ అద్దె బస్సుల కార్మికుల సమ్మె కొనసాగుతుందనీ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఉదయం మూడు గంటల నుండి బస్సులు డిపోలకే పరిమితమయ్యే విధంగా కార్మికులు శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బస్ స్టాండ్ ముందు ఎర్రటి ఎండలో ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా దశల వారీగా పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. డిపో మేనేజర్‌కి, జిల్లా లేబర్ ఆఫీసర్‌కి, బస్సుల యజమానులకి వినతి పత్రాలు సమర్పించామని గుర్తు చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. జూలై ఒకటో తారీకున సమ్మె నోటీసు ఇచ్చిన నేటి వరకు స్పందన లేకపోవడంతో సమ్మెకు దిగామని తెలిపారు. సమ్మె బాట పట్టిన విషయాన్ని తెల్సుకున్న బస్సు యజమానులు చర్చలకు వచ్చారని తెలిపారు. జీతాల పెంపు కోసం చర్చలు సాయంత్రం వరకు కొనసాగిన కూడా యజమానులు చర్చలను సఫలీకృతం కాకుండా చేశారని విమర్శించారు. చర్చలు సఫలం కాలేదు కనుక అద్దె బస్సుల డ్రైవర్లు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హైర్ బస్ డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కతి నరసింహ రావు, సైదులు, గిరి, శ్రవణ్, ఆదినారాయణ, రాజు, పాషా, వంశీ, గోపీ, శ్రీకాంత్, గంగాధర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ నాయకుల మద్దతు

ఈ సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందనీ, జీతాలు చెల్లించాలని, న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం పోరాటం చేస్తున్న అద్దె బస్సు కార్మికుల సమ్మె విజయవంతం కావాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు ఆకాంక్షించారు. డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి కాళంగి హరి కృష్ణ మద్దతు తెలిపారు.



11వ రోజు జీపీ కార్మికుల సమ్మె

- 31 గ్రామపంచాయతీ సర్పంచులకు వినతి పత్రాలు

నవతెలంగాణ-దమ్మపేట

గత 11 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు వాళ్ళ హక్కుల కోసం సమ్మె చేస్తున్న వారికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, అన్నీ వర్గ కార్మికులు బాసటగా నిలవాలని, మా న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, మండలంలో ఉన్న 31 మంది సర్పంచులకు ఆదివారం వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 31 గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అలరించిన బ్రిలియంట్ స్వాగత సంబరాలు



నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలంలోని సారపాకలో గల బ్రిలియంట్ జూనియర్ కాలేజ్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతఉత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడారు. విద్యార్థులకు మంచి గురువు దొరికినప్పుడు వారు అనుకున్న లక్ష్యం చేరుకోవడం చాలా తేలిక అవుతుందని ఆయన అన్నారు. బీఎస్ఆర్ లాంటి గురువు లభించడం ఎంతో అదృష్టమని, అంతే అదృష్టం మీకు కూడా లభించి నందుకు నేను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ మార్క్ సాధించిన సి.హెచ్.మానస (462), డి.సుశ్రిత రెడ్డి 460, బై.పి.సి. విభాగంలో ఎం.కుసుమప్రియ, ఈ.సాహితిలను సన్మానించారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ఆర్ మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉన్న విద్యార్థికి ఉన్నతమైన విద్యాసంస్థ తోడైతే అత్యున్నతమైన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. బ్రిలియంట్ కుటుంబానికి వచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదువుకొని గత సంవత్సరం రికార్డును తిరగరాయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జరిగిన విద్యార్థుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్‌రాజ్ అన్నారు. ఆదివారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడుల తీరు అధ్వానంగా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వ బడులలో సరైన వసతులు లేక విద్యార్థినీ, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పాఠశాలలు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న పుస్తకాలు, నోట్ బుక్స్ పిల్లలకి కల్పించాల్సినటువంటి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఆగడాలు మితిమీరి పోయాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అడ్డగోలు దోపిడీతో ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు కూడా ఈ ఫీజులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ బడులలో సరైన వసతులు కల్పిస్తే ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు ఎందుకు పంపిస్తారని మౌలిక వసతులు కల్పించకపోవడం వలన ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా సాయి, భార్గవ్ సాయి రాజేష్, చిన్న, వినయ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : పాయం

- బూర్గంపాడులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-బూర్గంపాడు

రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ పేరుతో మోసగిస్తుందని, దేశంలోనే మొట్ట మొదటి సారిగా రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అనే బూటకపు మాటలపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బూర్గంపాడులోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇచ్చేది నిజమైతే పొలాల్లోని స్టార్టర్లను అధికారులు ఎందుకు తీసుకవెళ్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరాఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ, దనసరి సూర్య, కాటిబోయిన నాగేశ్వరరావు, కణితి కృష్ణ, బర్ల నాగమణి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, ఐఎన్టీయుసి నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, వెంకటనా రాయణ, శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పాతి రెడ్డి వెంకటేశ్వరెడ్డి, ఉప సర్పంచులు లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, నాయకులు చిన్నపరెడ్డి, నాగిరెడ్డి, నాగమణి, మందా నాగరాజు, మహ్మ దాన్, రోశిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రభాకర్, చారి, వీరారెడ్డి, సుధాకర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పెట్రోల్ అమ్ముతున్న బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- బంకును సీజ్ చేయాలని
- డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం రైటర్స్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో నాసిరకం పెట్రోల్ అమ్ముతూ కనీస సౌకర్యాలు కల్పించకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యకుండా, కార్మికులను, కస్టమర్లను మోసం చేస్తున్న హెచ్‌పి పెట్రోల్ బంకు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, బంకును సీజ్ చేయాలని డిమాండ్ చేస్తు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంక్ ఎదురుగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నాసిరకం పెట్రోల్ అమ్ముతూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బంక్‌లో సీసీ కెమెరాలు లేవని, రీడింగ్ పేరుతో కార్మికులను, కస్టమర్‌లను మోసం చేస్తు కార్మికుల పొట్టకొడుతున్నారని మండి పడ్డారు. కార్మికులకు కనీస వేతనము అమలు కావడం లేదన్నారు. వినియోగదారుల సౌకర్యం కోసం మౌలిక సదుపాయాలు లేవన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే బంక్ నిర్వహణపై విచారణ చేసి లోపాలను సరి చెయాలని, బంకును సీజ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ, వీరభద్రం, నవీన్, పవన్, రామ్‌చరన్, రామకృష్ణ, వినియోదారులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా బూసి పాండు

- నియామక పత్రం అందజేసిన ఎస్సీ సెల్ బాధ్యులు పాలకుర్తి

నవతెలంగాణ-అశ్వారావుపేట

కాంగ్రెస్ అనుబంధ విభాగాల బాధ్యులను నియమించింది. ఈ క్రమంలో వారి నియామకాల పత్రాలను ఆదివారం సంబంధిత బాధ్యులు అందజేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా బూసి పాండు రంగా, కో-కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్‌లుగా చల్లా రమాదేవి, మొద్దు మరియమ్మ, ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కొలికపోగు వెంకటలక్ష్మి, మందపాటి నాగలక్ష్మి, మందపాటి వజ్రమ్మలకు ఎస్సీ సెల్ ములకలపల్లి మండల అధ్యక్షులు పాలకుర్తి రవి చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు చెన్నకేశవరావు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మధిర శాసనసభ్యులు బట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య సహకారంతో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ పర్యవేక్షణలో ఎంపికలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బానోత్ దంజు నాయక్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కే పాషా, ఎంపీటీసీలు వేముల భారతి ప్రతాప్, సత్యవరపు తిరుమల బాలగంగాధర్, స్థానిక నాయకులు ప్రమోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబరాన్నంటిన బోనాల సంబరాలు

నవతెలంగాణ-జూలూరుపాడు

ఆషాఢ మాసం చివరి ఆదివారం రాజారావుపేట గ్రామస్తులు ఊరు ఊరు కదిలి పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతోటి బోనాలు తయారు చేసి మొక్కులు తీర్చమ్మ అంటూ పెద్దమ్మ (కోట మైసమ్మ)తల్లిని వేడుకున్నారు. ఆట పాటలతోటి డీజే చెప్పులతోటి రాజారావుపేట గ్రామం నుంచి పాపకొల్లు శ్రీ కోట మైసమ్మ తల్లి వద్దకు కదిలి వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజారావుపేట గ్రామ యువత, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

మానవహారంగాతో... జీపీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-అశ్వారావుపేట

గ్రామ పంచాయతీ జేఏసీ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలువు మేరకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 11 వ రోజుకు చేరింది. ఈ క్రమంలో ఆదివారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాలకులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం లాడు కుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల స్పందించి చర్చలకు పిలవాలని ఆయన కోరారు. జరుగుతున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నరసింహారావు, గౌరవాధ్యక్షులు మట్లకుంట కామేశ్వరరావు, మూల అప్పన్న, మండల ట్రెజరర్ వేల్పుల ముత్తారావు, కమిటీ సభ్యులు మురళి, ఆరేపల్లి నాగేంద్రరావు, కట్ట శీను, రాజపుత్ర రంజిత్ సింగ్(నందు), బాణాల వరలక్ష్మి, అల్లాడి ధనమ్మ, అలివేలు, బద్దే లక్ష్మి పద్మ జ్యోతి, రాణి, శ్యామ్, రమాదేవి, స్వప్న, రాధాకృష్ణ, ఇంద్ర, రాణి, నాగమణి, మరియమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.